తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

శనివారం 10.02.2024 | సంపుటి : 10 సంచిక : 211 | పేజీలు : 12 వెల: రూ.4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

జలాల పంపిణీలో అన్యాయానికి కేసీఆరే కారణం

స్వార్థ రాజకీయాల కోసం కేసీఆర్ రైతుల్ని బలిచేశాడు • కృష్ణా జలాల్లో వాటా వదులుకున్నాడు

ఏపీకి అనుకూలంగా కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక రైతులకు మరణశాసనం • జగన్‌తో లాలూచీ రాజకీయాలు

- త్వరలో గ్రూప్-1 నోటిఫికేషన్ • అభ్యర్థుల వయోపరిమితి 46 ఏళ్లకు పెంచుతాం
- 15వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తాం • వాహనాల రిజిస్ట్రేషన్ పేరు టీజీగా మార్పు
- తెలంగాణ తల్లి విగ్రహంలోనూ మార్పులు • బీఆర్ఎస్, బీజేపీ స్నేహం అందరికీ తెలుసు
- కేటీఆర్‌ను సీఎం చేయడానికి కేసీఆర్ యత్నాలు • ఎమ్మెల్యేలు నిజాలు తెలుసుకుంటే మంచిది
- అసెంబ్లీ వేదికగా సిఎం రేంవత్ రెడ్డి వెల్లడి • నేడు అసెంబ్లీలో బడ్జెట్ సమర్పించనున్న భట్టి

హైదరాబాద్,ఫిబ్రవరి9(జనంసాక్షి): కృష్ణా జలాల్లో వాటాను వదులుకున్న ఘనత కెసిఆర్ దని, ఎపికి అనుకూలంగా కెసిఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, కృష్ణాపరివాహక రైతులకు మరణశాసనం రాశారని, ఇప్పుడేమో డ్రామాలు ఆడుతున్నారని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. జగన్‌తో లాలూచీ రాజకీయాలు నడిపిందెవరని ప్రశ్నించారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామని ప్రకటన చేసింది నిజం కాదా అని అన్నారు. మన హక్కులను తాకట్టు పెట్టిన ఘనులు వారు కాదా అని నిలదీశారు. అసెంబ్లీ సాక్షిగా కృష్ణాజలాపై చేసిన అన్యాయాలు మొదలు అందెశ్రీ, గూడ అంజయ్య, గద్దర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, అమరవీరులకు జరిగిన అవమానాలపై సిఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్‌ను ఏకి పారేశారు. ప్రజాస్వామ్యంలో రాచరికం ఉండకూడదని భావిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాద తీర్మానంపై మాట్లాడారు. కృష్ణా నదీ జలాలు, ఆ నదిపై ఉన్న ప్రాజెక్టులు క్రిష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)కి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించిందన్న వాదనను రేవంత్ రెడ్డి ఖండించారు. 2014 నుంచి 23 వరకూ కేఆర్ఎంబీ సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు కేసీఆర్ వెళ్లారని.. తాము ఇంత వరకూ ఏ సమావేశాలకు వెళ్లలేదని అన్నారు. ప్రాజెక్టులను కేంద్రం ఆధీనంలోకి తీసుకుంటున్న మోదీకి వ్యతిరేకంగా ఢిల్లీకి వెళ్లి ఆమరణ నిరాహార దీక్ష చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు సంపూర్ణ మద్దతు ఇస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. అలా కాకుండా నల్లగొండలో ధర్నా చేస్తామనడం దారుణమని అన్నారు. అలాగే తాము చేస్తున్న

మిగతా 2లో..

మాజీ ప్రధానులకు భారతరత్న

పీవీ,చరణ్‌సింగ్,స్వామినాథన్‌లకు దేశ అత్యున్నత పురస్కారం

- ఇప్పటికే కర్పూరీ ఠాకూర్, అద్వానీలకు ప్రకటన
- ఈ యేడాది ఏకంగా ఐదుగురికి భారతరత్న
- పీవీకి భారతరత్న రావడం గర్వకారణం
- స్వాగతించిన సీఎం రేవంత్, డిప్యూటి భట్టి, కేసీఆర్
- దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖుల ప్రశంసలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశాన్ని ఆర్థిక అస్థిరత నుంచి సుస్థిరతకు మళ్లించి..ప్రపంచం ముందు గర్వంగా తలెత్తుకుని నిలిచేలా చేసిన భారత మాజీ ప్రధాని, తెలుగు తేజం పీవీ నరసింహరావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించింది. మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌లకు సైతం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఇటీవలే.. ఎల్ కే అద్వాణీ, కర్పూరీ ఠాకూర్‌కు కూడా కేంద్రం భారతరత్న పురస్కారం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో రికార్డు స్థాయిలో ఈ ఏడాది మొత్తం ఐదుగురికి భారతరత్న అవార్డులు ప్రకటించినట్టయ్యింది. సాధారణంగా ఏడాదికి 3 భారతరత్న అవార్డులు ఇస్తారు. కానీ ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం

మిగతా 2లో..

కాన్షీరామ్‌కూ భారతరత్న ప్రకటించాలి

బీఎస్పీ అధినేత్రి మాయావతి డిమాండ్ 2లో

మాపై లేనిపోని ఆరోపణలు సరికాదు

- వ్యంగ్యం ఎక్కువ..వ్యవహారం తక్కువ • అభివృద్ధికి తప్పకుండా సహకరిస్తాం
- ప్రభుత్వ ఆరోపణలపై అసెంబ్లీలో మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇక ప్రతిపక్షంపై ఇష్టమొచ్చిన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వ్యంగ్యం ఎక్కువైంది.. వ్యవహారం తక్కువైందంటూ రేవంత్‌కు హరీశ్‌రావు చురకలంటించారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. చాలా చిన్న వయసులో

మిగతా 2లో..

కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించేదిలేదు

- హరీశ్ వ్యాఖ్యలను తప్పపట్టిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ఆమోదం

హైదరాబాద్(జనంసాక్షి): మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రాజెక్టులను అప్పగించలేదని స్పష్టం చేశారు. హరీష్ రావు పాపాల భైరవుడని సిఎం ఈ సందర్భంగా ఘాటు విమర్శలు చేశారు. ఏ రంగం తీసుకున్న హరీష్‌రావు పాత్ర ఉందన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకుల పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ సహకారంతోనే ఏపీ సీఎం జగన్ తుపాకులతో వచ్చి నాగార్జున సాగర్‌ను ఆక్రమించుకున్నారని అన్నారు. మిగతా 2లో..

ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా జోక్యం చేసుకోవద్దు

అలాఐతేనే సమస్యకు శాంతియుత పరిష్కారం : పుతిన్

డాన్‌బాస్(జనంసాక్షి): ఉక్రెయిన్‌పై రష్యా జరిగించిన యుద్ధం ఇంకా ప్రపంచం కళ్ల ముందు మెదిలాడుతూనే ఉంది. కొన్ని నెలల పాటు ఉక్రెయిన్‌పై జరిగించిన మారణహోమానికి శిథిలాలు సజీవ సాక్ష్యాలుగా మిగిలాయి. ఇప్పటికీ అక్కడ ఏం జరుగుతుందోనన్న భయాందోళన ఉక్రెయిన్లను వెంటాడుతూనే ఉంటుంది. అయితే తాజాగా అమెరికాకు చెందిన ఓ మీడియా సంస్థతో రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ యుద్ధానికి

మిగతా 10లో..

నీట్ నోటిఫికేషన్

పరీక్షకు మొదలైన దరఖాస్తులు

దిల్లీ(జనంసాక్షి): దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) యూజీ పరీక్షకు నోటిఫికేషన్ వచ్చేసింది. ఈ పరీక్షను మే 5న నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం అధికారికంగా నోటిఫికే షన్ విడుదల చేసింది. ఫిబ్రవరి 9 నుంచి మార్చి 9 రాత్రి 9 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇంగ్లిష్, హిందీ, తెలుగుతో పాటు మొత్తం 13 భాషల్లో పెన్ను, పేపర్ విధానంలో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. జనరల్ కేటగిరీ అభ్యర్థులకు దరఖాస్తు రుసుం రూ.1700 కాగా, జనరల్ ఈడబ్ల్యూఎస్/ ఓ బీసీ-ఎన్‌సీఎల్ అభ్యర్థులకు రూ.1600, ఎస్సీ, ఎస్టీ/దివ్యాంగులు/థర్డ్ జండర్ అభ్యర్థులు రూ.1000 చొప్పున

మిగతా 2లో..

'ఇండియా'కు మరో ఎదురుదెబ్బ

కూటమికి ఆర్ఎల్డీ బయటికి.. బీజేపీతో దోస్తీ

న్యూఢిల్లీ(జనంసాక్షి): ప్రతిపక్ష ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ తగిలింది. 2024 లోక్ సభ ఎన్నికల ముందు బీజేపీని అధికారం నుంచి దించేందుకు కాంగ్రెస్, ఆప్, టీఎంసీ, ఆర్జేడీ పలు పార్టీలతో ఇండియా కూటమి ఏర్పడింది. అయితే, ప్రస్తుతం ఆ పార్టీ నుంచి ఒక్కొక్కరుగా బయటకు వెళ్తున్నారు. ఇప్పటికే, ఇండియా కూటమి రూపశిల్పిగా పేరున్న సీఎం నితీష్ కుమార్, ఆర్జేడీతో పొత్తును కాదని, ఇండియా

మిగతా 10లో..

ఉత్తరాఖండ్ చెలరేగిన హింస

హల్దానీలో మదర్సా కూల్చివేతతో ఉద్రిక్త పరిస్థితులు 2లో

ఐదుగురు మృతి, 250 మందికి పైగా గాయాలు

శివబాలకృష్ణ అక్రమాల్లో సంచలన విషయాలు

ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ హస్తం

నార్సింగ్ భూమికి సంబంధించి రూ.10 కోట్ల లంచం

2లో

గ్రూప్ 4 ఫలితాలు విడుదల

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో గ్రూప్-4 ఉద్యోగ నియామక పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. అభ్యర్థుల ర్యాంకుల వివరాలను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుక్రవారం రాత్రి వెల్లడించింది. అభ్యర్థులు తమ అధికారిక వెబ్‌సైట్ సూచించింది. ధ్రువపత్రాల వెరిఫికేషన్‌కు ఎంపికైన వారి వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపింది. తెలంగాణలో గ్రూప్-4 సర్వీసుల్లో 8,180 పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్ష (పేపర్-1, పేపర్-2) గతేడాది జులై 1న నిర్వహించిన విషయం

మిగతా 2లో..

భూకబ్జాదారులపై కొరడా

- రేకుర్తిలో నకిలీ ధ్రువపత్రాలు చూపి రూ.కోటి 37 లక్షలు వసూలు
- ఇద్దరు కార్పొరేటర్ల భర్తలు, మరొకరు రిమాండ్
- దూకుడు పెంచిన కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి

'జనంసాక్షి' కథనం నేపథ్యంలో మరో దౌర్జన్యం వెలుగులోకి వార్త 2లో

కరీంనగర్ శివారు ప్రాంతం రేకుర్తిలోని భూమికి చెందిన నకిలీ ధ్రువపత్రాలను నిజమైనవిగా చూపించి కోటి ముప్పై ఏడు లక్షల రూపాయలు వసూలు చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో బాధితులను మోసగించినందుకు 17వ డివిజన్ కార్పొరేటర్ భర్త కొల ప్రశాంత్, 18వ డివిజన్ కార్పొరేటర్ భర్త సుధగోని కృష్ణగౌడ్, ఏలేటి భరత్ రెడ్డిలను అరెస్టు చేయగా.. వారికి 14 రోజుల రిమాండ్ విధించారు. 'జనంసాక్షి' కథనం నేపథ్యంలో పోలీసులు దూకుడు పెంచగా మరో భూ దౌర్జన్యం వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారింది.

- కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 09 (జనంసాక్షి)

జలాల పంపిణీలో అన్యాయానికి కేసీఆరే కారణం

కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించేదిలేదు

బీఆర్ఎస్ సహకారంతో నాగర్జున సాగర్ పైకి ఏకే 47 గన్స్ తో వచ్చారని ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డి శ్రీశైలం నుంచి రోజుకు 12 టీఎంసీ నీళ్లు తోడుకపోవాలని చూస్తుంటే కేసీఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఇలా జరిగితే శ్రీశైలంలో బురద కూడా ఉండదని అన్నారు. నిండు కుండలా ఉన్న నీళ్లకు జగన్ మోహన్ రెడ్డి బొక్క పెట్టాలని చూస్తున్నారని చెప్పారు. ఏపీ మంత్రి రోజా పెట్టిన రాగి సంకటి తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అన్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొట్టాడి ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును నల్లగొండ జిల్లాకు తెస్తే ఆ ప్రాజెక్టును గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. 2014 వరకు 30 కిలోమీటర్ల మేర తొవ్విన టన్నల్ ను పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఒకటిన్నర కిలోమీటర్ తొవ్వారని అన్నారు. కల్వకుర్తి, కోయిల్ సాగర్ భీమాసాగర్ పూర్తి చేయలేదని చెప్పారు. కృష్ణా నీటిలో 811 టీఎంసీల్లో 512 టీఎంసీలను ఏపీ వాడుకోవచ్చిన అధికారికంగా అప్పటి సీఎం కేసీఆర్ సంతకం పెట్టారని చెప్పారు. తెలంగాణ హక్కుల పై మరణ శాసనం రాశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాలపై మరణశాసనం రాసిందే బీఆర్ఎస్ పాలకులని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 811 టీఎంసీల కృష్ణా జలాల్లో 299 సరిపోతాయని సంతకం పెట్టిందే బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఇదే విషయాన్ని నామా నాగేశ్వర రావు చెప్పారు..నిజంగా ప్రాజెక్టులపై చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో ధర్నా చేయాలన్నారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించిందే బీఆర్ఎస్ సర్కార్ అని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతి బయటపడటంతో కెఇఆర్ఎంబికి అప్పగించా రంటూ తమ ప్రభుత్వంపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తు న్నారని రేవంత్ రెడ్డి అన్నారు. ఏపీ మంత్రి రోజా ఇంట్లో రాయలసీమను రతనాల సీమ చేస్తామని బీఆర్ఎస్ నేతలు హామీ ఇచ్చారు.. ఇప్పుడు రాయల సీమ జిల్లాలకు నీళ్ళు ఎట్లా పోతున్నాయో వారే సమాధానం చెప్పాలన్నారు.

లేనిపోని ఆరోపణలు సరికాదు

సీఎం కావడం తన అదృష్టమని రేవంత్ అన్నారు. కాబట్టి వ్యంగ్యం తగ్గించుకోని, వ్యవహారం మీద దృష్టి సారించాలని సీఎంకు సూచిస్తున్నాను. మీ మాటల్లో వ్యంగ్యం ఎక్కువైంది. వ్యవహారం తక్కువైంది. చక్కగా మాట్లాడితే తప్పకుండా సహకరిస్తాం అని హరీశ్‌రావు చెప్పారు.ఈ రోజు గొప్పదినం. పీవీకి భారతరత్న అవార్డు ఇవ్వడం మనందరికీ గర్వకారణం. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసి పంపిస్తే.. ఈ రోజు కేంద్రం వారికి భారతరత్న ఇచ్చినందుకు ఈ సభలో ఏగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి కృతజ్ఞతలు చెప్పాలి. మన పీవీ గౌరవాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం పీవీని పట్టించుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం పీవీ ఘాట్‌ను ఏర్పాటు చేసింది. అసెంబ్లీలో పీవీ చిత్రపటం ఏర్పాటు చేశాం. పీవీ కుమార్తె సురభి వాణిదేవీకి ఎమ్మెల్సీ ఇచ్చాం. పీవీ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాం. భారతరత్న ఇవ్వాలని నినందించం.. అది నిజం కావడం మనందరికీ గర్వకారణం. ఈ నేపథ్యంలో కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు. శాసనసభలో పదేపదే బీఆర్ఎస్ నాయకత్వాన్ని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ ఏదైనా మాట్లాడితే.. అగ్గిపె÷-టటె ముచ్చట తీసుకువస్తారు. అది సరికాదని హరీశ్‌రావు అన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. ఏదన్నా మా ట్లాడితే.. అగ్గిపెట్టె ముచ్చట తీసుకువస్తారు. నాడు అమరవీరులకు కాంగ్రెస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించలేదు. అమరవీరుల కుటుంబాలను పరామర్శించలేదు. కాంగ్రెసోళ్లు అమరవీరుల పాడే మోసినోళ్లు కాదు. తుపాకులతో ఉద్యమకారులను బెదిరించినచరిత్రమీదన్నారు

పోరాటాలకు కలసి రావాలన్నారు. కృష్ణా నదీ జలాల విషయంలో చేసిందంతా చేసి ఇప్పుడు ఆ నెపాన్ని తమపైకి నెడుతున్నారని మండిపడ్డారు. జగన్‌కు దావత్ ఇచ్చి డైనింగ్ టేబుల్ మీద పునాదిరాయి వేశారని అన్నారు. రోజా ఇంట్లో విందు చేసి రాయలసీమ అభివృద్ధికి పాటుపడతానని సిఎం కెసిఆర్ అనలేదా అని అన్నారు. ఈ హామీతోనే ఎపి సిఎం జగన్ కృష్ణా ప్రాజెక్టుకు పొక్క పెట్టారని అన్నారు. దీంతో ఇప్పుడు తెలంగాణ ప్రయోజనాలను కెసిఆర్ పూర్తిగా పణంగా పెట్టారని మండిపడ్డారు. ఇకపోతే తెలంగాణ ఉద్యమ సమయంలో వాహనాలు, బోర్డులపై అందరూ టీజీ అని రాసుకున్నారు. కొందరు యువకులు తమ గుండెలపై టీజీ అని పచ్చబొట్టు వేయించు కున్నారు. కేంద్రం తమ నోటిఫికేషన్‌లో టీజీ అని పేర్కొంది. అందరి ఆకాంక్షలకు విరుద్ధంగా గత ప్రభుత్వం తమ పార్టీ పేరు గుర్తొచ్చేలా టీఎస్ అని పెట్టింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మేం రాష్ట్ర అక్షరాలను టీజీగా మార్చాలని నిర్ణయించామని

అన్నారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో రాచరిక ఆనవాళు ఉన్నాయి. తెలంగాణ తల్లి అంటే.. మనకు అమ్మ, అక్క, చెల్లి గుర్తు రావాలి. మన ఆడబిడ్డలు కిరీటాలు పెట్టుకుని ఉండలేదు. తెలంగాణ తల్లి అంటే గడీలో ఉండే మహిళ కాదు.. శ్రమజీవికి ప్రతీకగా ఉండాలి. అందెశ్రీ అనే కవి తెలంగాణకు గొప్ప గీతాన్ని అందించారు. జయజయహే గీతం తెలంగాణ ఉద్యమంలో అందరికీ స్ఫూర్తినిచ్చింది. రాష్ట్రం వచ్చాక జయజయహే రాష్ట్ర గీతం అవుతుందని అందరూ ఆశించారు. కానీ, ఆ పాటను నిషేధించినంత పని చేశారు. అందుకే అందెశ్రీ గీతాన్ని రాష్ట్రగీతంగా చేస్తున్నామని అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాగుండని విపక్షం కోరుకుంటోంది. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగిపడదు. ప్రధాన విపక్షనేత సీటు ఖాళీగా ఉండటం సభకు శోభనీయం కాదు. ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారు. పరిస్థితిని చక్కదిద్దుతూ ఈ ప్రభుత్వం ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చింది. మంచి పనులను అభినందించే సద్బుద్ధి విపక్ష నేతలకు లేదని సీఎం విమర్శించారు. కొట్లాడి తెచ్చుకన్న తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు సూచనలు ఇచ్చి ఉంటే బాగుండేదని సీఎం అన్నారు. సభకు రాకపోవడం అసెంబ్లీ మర్యాదను అవమానించినట్లే అన్నారు. ప్రతి పక్ష నేతలు ఇప్పటికైనా సరైన పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో రాచరిక పోకడలు పోవాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే రాష్ట్ర అధికారిక చిహ్నం మారుస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిని తీసుకొచ్చింది. మా సర్కార్ సంక్షేమ పథకాలు అమలు చేసి సరిగ్గా రెండు నెలలు.. ప్రతిపక్ష నేతలు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అంటే కేవలం భౌగోళిక ప్రాంతమే కాదు.. ఒక ఎమెషన్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఎంతో అమరుల త్యాగాలతో తెలంగాణ వచ్చిందన్నారు. పోరాటంలో అడుగడుగునా ఉద్వేగపూరితమైన సంఘటనలే కనిపిస్తాయన్నారు. అనేక మంది ఉద్యమకారులు, విద్యార్థులు సొంత రాష్ట్రం తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 60 యేళ్ల సుదీర్ఘ పోరాటంలో కన్న కలలు నిజం చేసుకోవాలన్న ఆశతో తమ జీవితంలో వెలుగు వస్తుంది ప్రజలు ఆకాంక్షించారన్నారు. అయితే తొమ్మిదిన్నరేళ్లలో అవి నెరవేరలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో జూనియర్ ఆర్టిస్ట్ ఉన్నారని, ఈ మధ్య ఆయన ఆటోలు ఎక్కడి డ్రామాలు మొదలుపెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. పరోక్షంగా మాజీ మంత్రి కేటీఆర్ ను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు పథకం ఉండగా.. ఆటో వారిని బీఆర్ఎస్ నేతలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఫ్రీ బస్సు పథకం వల్ల నష్టపోతున్నా మని ఎవరైనా ఆటోను తగలబెట్టుకుంటారా అని రేవంత్ రెడ్డి నిలదీశారు. రైతులకు రైతు బంధు పడలేదంటూ ఆరోపణలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2018-19 యాసంగి రైతుబంధు వేయడానికి 5 నెలల సమయం తీసుకున్నారని గుర్తుచేశారు. 2019-20లో రైతు బంధు వేయడానికి 9 నెలలు పట్టిందని పేర్కొన్నారు. 2020-21లో రైతు బంధు వేయడానికి 4 నెలలు పట్టిందని, 2021-22లో 4 నెలలు తీసుకున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చి 2 నెలలు కాకుండానే రైతుబంధు ఇవ్వలేదని రెచ్చగొడుతున్నారు సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 100 రోజుల్లో రైతు బంధు వేస్తామని చెప్పినం.. అయినాసరే రైతుబంధు వేయలేదని రైతులను రెచ్చగొడుతున్నారు సీఎం తెలిపారు.జయజయహే గీతం తెలంగాణ ఉద్యమ సమయంలో అందరికీ స్ఫూర్తి ఇచ్చింది. ప్రత్యేక రాష్ట్రం

ఏర్పాటయ్యాక ఆ పాట రాష్ట్ర గీతం అవుతుందని అంతా భావించినా.. ఆ పాటను నిషేధించినంత పని చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ పాటను రాష్ట్ర గీతంగా గుర్తించాం. తెలంగాణ తల్లి అంటే మనకు అమ్మ, అక్క, చెల్లి గుర్తు రావాలి. తెలంగాణ ఆడబిడ్డలు కిరీటాలు పెట్టుకుని ఉండలేదు. తెలంగాణ తల్లి శ్రమజీవికి ప్రతీకగా ఉండాలి.' అంటూ సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో గ్రూప్ 1 అభ్యర్థులకు అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ గుడ్ న్యూస్ చెప్పారు. వయో పరిమితిని 46 ఏళ్లకు పెంచి త్వరలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. కొన్ని నిబంధనల వల్ల ప్రక్షాళన ఆలస్యమైందని.. నలుగురి ఉద్యోగాలు పోయిన దుఃఖంలో విపక్ష నేతలు 2 లక్షల ఉద్యోగాల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జిరాక్స్ సెంటర్లలో ప్రశ్నపత్రాలు విక్రయించి ఉద్యోగాలు భర్తీ చేసే వాళ్లం కాదని, ప్రభుత్వ

శాఖల్లో బంధువులను పెట్టుకుని ఉద్యోగాలు అమ్ముకునే వాళ్లం కాదని అన్నారు.

త్వరలో గ్రూప్-1 నోటిఫికేషన్

ఒకటో తేదీనే ఉద్యోగులు జీతాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో తమ పథకాలు అమలు చేసి 60 రోజులు పూర్తైందని పేర్కొన్నారు. రైతు బంధు ఇవ్వడంలేదని రైతులను రెచ్చగొడుతున్నారని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల దేవాలయాల ఆదాయం పెరిగిందని వెల్లడించారు. సింగరేణి కార్మికుల బాబోగులు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. త్వరలో గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. వయోపరిమితిని 46 ఏళ్లు పెంచుతున్న తెలిపారు. 15 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తామని అసంబ్లీలో ప్రకటించారు. తెలంగాణ తల్లి అంటే ధీశాలి.. పోరాట శక్తిగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తల్లిని చూస్తే అమ్మ, అక్క, చెల్లి గుర్తుకు రావాలన్నారు.తెలంగాణ ఆడబిడ్డలు కిరీటాలు పెట్టుకుని ఉండలేదన్నారు. తెలంగాణ తల్లి శ్రమజీవికి ప్రతీకగా ఉండాలని స్పష్టంచేశారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో రాజరిక ఆనవాళ్లు ఉన్నాయని.. ప్రజాస్వామ్య పాలనలో రాజరికం ఉండకూడదని భావిస్తున్నామని సీఎం స్పష్టం చేశారు.అసెంబ్లీలో మాట్లాడుతున్న సీఎం.. తెలంగాణ ఉద్యమ సమయంలో అందరూ టీజీ అని రాసుకునేవాళ్లమని గుర్తుచేశారు. కేంద్రం కూడా నోటిఫికేషన్ లో టీజీ అని పేర్కొందన్నారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా గత ప్రభుత్వం వాళ్ల పార్టీ పేరు స్ఫురించేలా టీఎస్ అని పెట్టిందని ఆరోపించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాము టీజీగా మార్చామన్నారు. జయజయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్రీయ గీతంగా ప్రకటించామన్నారు. ఆనాటి పాలకులు కుట్ర పూరితంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని నిషేధించినంత పనిచేశారన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషించాలని బీఆర్ఎస్ ప్రజలు మరో అవకాశం ఇచ్చారని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకుని కుర్చీ ఖాళీగా ఉండటం మంచిదికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా తీస్తే బాగుండని బీఆర్ఎస్ కోరుకుంటోందని మండిపడ్డారు. విపక్ష సభ్యులు నిర్మాణాత్మక సూచనలు చేయాలని కానీ ఆవిధంగా జరగడంలేదన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ స్నేహం అందరికీ తెలుసు

బీఆర్ఎస్, బీజేపీ స్నేహంతో ఉన్నాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ సొంత పార్టీ నేతలకు కూడా

కాన్షీరామ్‌కూ భారతరత్న ప్రకటించాలి

బీఎస్పీ అధినేత్రి మాయావతి డిమాండ్

ఉత్తరప్రదేశ్(జనంసాక్షి): ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించాలని బీఎస్పీ అధినేత మాయావతి డిమాండ్ చేశారు. ఇటీవల బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు కేంద్రం భారతరత్న ప్రకటించింది. అనంతరం బీజేపీ అగ్రనేత, కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి కూడా ప్రకటించింది. ఇక తాజాగా శుక్రవారం మరో ముగ్గురికి కూడా కేంద్రం భారతరత్న ప్రకటించింది. మాజీ ప్రధానులు పీవీ.నరసింహారావు, చరణ్ సింగ్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ను అత్యున్నత పౌర పురస్కారంతో కేంద్రం గౌరవించింది. ఈ నేపథ్యంలో దళిత నేత అయిన కాన్షీరామ్‌కు కూడా భారతరత్న ప్రకటించాలని మాయావతి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్'లో ట్వీట్ చేస్తూ కేంద్రాన్ని కోరారు. నిర్లక్ష్యానికి గురైన దళితుల ప్రయోజనాల కోసం కాన్షీరామ్ చేసిన పోరాటం తక్కువేమీ కాదని.. ఆయనను కూడా భారతరత్నతో సత్కరించాలని మాయావతి విజ్ఞప్తి చేశారు. ఎల్‌కే అద్వానీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చరణ్ సింగ్, ఎంఎస్ స్వామినాథన్‌లకు భారతరత్న ప్రదానం చేసే సమయంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దళిత నేతలను నిర్లక్ష్యం చేసిందనిమాయావతి ఆరోపించారు. కేంద్రం ప్రకటించిన భారతరత్నాలను స్వాగతిస్తున్నట్లు ఆమె తెలిపారు. కానీ దళితులను తృణీకరించడం సరైంది కాదని హితవు పలికారు. దళితులపై కూడా కేంద్రం దృష్టి పెట్టాలని ఆమె కోరారు.

నీట్ నోటిఫికేషన్

చెల్లించాల్సి ఉంటుంది. అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్, పరీక్ష కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని తర్వాత వెల్లడించనున్నారు. నీట్ పరీక్ష మే 5న (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.20 గంటల మధ్య జరగనుంది. ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏటా ఔం ఈ పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

గ్రూప్ - 4 ఫలితాలు విడుదల

తెలిసిందే. ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 9,51,321 మంది దరఖాస్తు చేసుకోగా.. దాదాపు 80శాతం మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు.

శివబాలకృష్ణ అక్రమాల్లో సంచలన విషయాలు

- ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ హస్తం

- నార్సింగ్ భూమికి సంబంధించి రూ.10 కోట్ల లంచం

హైదరాబాద్(జనంసాక్షి): అక్రమాస్తుల కేసులో అరెస్టయిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ కన్ఫెషన్ రిపోర్ట్‌లో సంచలన అంశాలు బయటపడ్డాయి. కన్ఫెషన్ రిపోర్ట్‌లో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ పేరును శివ బాలకృష్ణ ప్రస్తావించారు. కన్ఫెషన్ రిపోర్ట్‌లో బయటపడ్డ వివరాల ప్రకారం.. శివ బాలకృష్ణ ద్వారా తమకు కావాల్సిన బిల్డింగ్‌లకు అరవింద్ కుమార్ అనుమతులు జారీ చేయించు కున్నారు. నార్సింగిలోని ఒక కంపెనీకి చెందిన వివాదాస్పద భూమికి సంబంధించి శివ బాలకృష్ణ క్లియరెన్స్ ఇచ్చారు. అరవింద్ కుమార్ ఆదేశాలతోనే 12 ఎకరాల భూమికి ఆయన క్లియరెన్స్ ఇచ్చారు. నార్సింగ్‌లోని ఎస్ఎస్‌వీ ప్రాజెక్ట్‌కు అనుమతి ఇవ్వడానికి ఐఏఎస్ అరవింద్ కుమార్ రూ.10 కోట్లు డిమాండ్ చేశారు. అరవింద్ కుమార్ డిమాండ్ చేసిన రూ.10 కోట్లలో షేక్ సైదా కోటి రూపాయలు చెల్లించారు. గత డిసెంబర్‌లో బాలకృష్ణ ద్వారా అరవింద్ కుమార్‌కు ఆ కోటి రూపాయలు చేరాయి. జూబ్లీహిల్స్‌లోని అరవింద్ కుమార్ నివాసానికి వెళ్లి మరి బాలకృష్ణ కోటి రూపాయలు ఇచ్చారు. అలాగే మహేశ్వరంలోని మరో బిల్డింగ్ అనుమతి కోసం కూడా అరవింద్ కుమార్ కోటి రూపాయలు డిమాండ్ చేశారు. మహేశ్వరం మండలంలోని మంకల్ వద్ద వర్టెక్స్ భూములకు సంబంధించిన వ్యవహారంలో యజమానులకు అరవింద్ కుమార్, బాలకృష్ణ ఫేవర్ చేశారు. ఫలితంగా వర్టెక్స్ హోమ్స్‌లో బహుమానంగా అరవింద్ కుమార్ పేరిట ఒక ఎ÷-లాట్‌ను రిజిష్టర్ చేశారు. కాగా అక్రమాస్తుల కేసులో హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణను ఏసీబీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. శివబాలకృష్ణ అక్రమార్జనతో ఇరు రాష్ట్రాల్లో 214 ఎకరాల వ్యవసాయ భూములు, 29 ఓపెన్ ప్లాట్లు, ఏడు ఎ÷-లాట్లు, ఓ ఖరీదైన విల్లాను సంపాదించినట్లు తెలిపాయి. వీటి విలువ రూ.500 కోట్లుగా ఉంటుందని నిగ్గుతేల్చాయి. బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం ఈ ఆస్తుల విలువ రూ.వెయ్యి కోట్లకు పైనే ఉంటుందని అంచనా. శివబాలకృష్ణ ఈ ఆస్తులను తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల పేరిట కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు.ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబి అధికారులు అరెస్ట్ చేయగా....కళ్లు చెదిరే రీతిలో ఆస్తులు భయపడ్డాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే ఆయన ఆస్తుల విలువ రూ.13 కోట్లు కాగా...బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ సుమారు రూ.250 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ కేసులో ఈడీ రంగంలోకి దిగింది. అతనిపై నమోదైన ఎఫ్ఐఆర్‌తో పాటు, స్వాధీనం చేసుకున్న ఆస్తుల పత్రాలు ఇవ్వాలని ఏసీబీని కోరారు. ఏసీబీ 8 రోజుల పాటు కస్టడీకి తీసుకొని విచారించగా.. అతడి దందాలు మరిన్ని బహిర్గతమయ్యాయి. ఈ క్రమంలోనే ఈడీ రంగంలోకి దిగింది. ఈడీతోపాటు ఐటీ అధికారులు రంగంలోకి దిగనున్నారు. పెద్దమొత్తంలో నగదు చేతులుమారడంతో మనీలాండరింగ్ కోణంలో శివబాలకృష్ణను విచారించే అవకాశం ఉంది. అటు బినామీ ఆస్తులపై ఐటీ అధికారులు విచారణ చేపట్టారు.

భూకబ్జాదారులపై కొరడా

రేకుర్తిలో నకిలీ ధ్రువపత్రాలు చూపి రూ.కోటి 37 లక్షలు వసూలు

ఇద్దరు కార్పొరేటర్ల భర్తలు, మరొకరు రిమాండ్

దూకుడు పెంచిన కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి

'జనంసాక్షి' కథనం నేపథ్యంలో మరో దౌర్జన్యం వెలుగులోకి..!

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 09 (జనంసాక్షి) : కరీంనగర్ శివారు ప్రాంతం రేకుర్తిలోని భూమికి చెందిన నకిలీ ధ్రువపత్రాలను నిజమైనవిగా చూపించి కోటి ముప్పై ఏడు లక్షల రూపాయలు వసూలు చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో బాధితులను మోసగించినందుకు 17వ డివిజన్ కార్పొరేటర్ భర్త కొల ప్రశాంత్, 18వ డివిజన్ కార్పొరేటర్ భర్త సుధగోని కృష్ణగౌడ్, ఏలేటి భరత్ రెడ్డిలను అరెస్టు చేయగా.. వారికి 14 రోజుల రిమాండ్ విధించారు. 'జనంసాక్షి' కథనం నేపథ్యంలో పోలీసులు దూకుడు పెంచగా మరో భూ దౌర్జన్యం వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారింది.

వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శివసాయి నగర్‌కు చెందిన గునుకుల రాజిరెడ్డి (59) 2014లో కమాన్‌పూర్‌కు చెందిన పంజాల శ్రీనివాస్ ద్వారా సుదగొని కృష్ణ గౌడ్‌తో పరిచయం ఏర్పడింది. సుధగోని కృష్ణగౌడ్, గునుగుల రాజిరెడ్డితో రేకుర్తి శివారులోని సర్వేనెంబర్ 119లో 25 గుంటల భూమి 100 ఫీట్ల రోడ్డుకు ఆనుకునే ఉంటుందని, భవిష్యత్తులో వ్యాపార పరంగా ఉపయోగపడే అవకాశం ఉందని అది ప్రస్తుతం అమ్మకానికి కలదని తెలిపారు. రాజిరెడ్డి కొనుగోలుకు ఒప్పుకోగా, సుధగోని కృష్ణ గౌడ్, జక్కుల మల్లేశం ఇరువురు కలిసి ఉమ్మడిగా గుంటకు ఆరు లక్షల చొప్పున అగ్రిమెంట్ చేసుకుని 31 లక్షలను ముందుగా భయానగా ముట్టచెప్పారు. హద్దు నిర్మాణాలు చేపట్టేందుకు వెళ్లగా.. ఇతరులు ఆ భూమి తమదని తనతో గొడవకు దిగారని బాధితుడు రాజిరెడ్డి తెలిపారు. విషయాన్ని కృష్ణగౌడ్‌కు తెలపగా ఆ భూమికి బదులుగా తనకు తెలిసిన వేరొక భూమి సర్వేనెంబర్ 79/బిలో 20 గుంటల భూమి అమ్మకానికి

కలదని, కానీ అది గుంటకు 9 లక్షల చొప్పున ఇప్పిస్తానని తెలిపాడు. ఈ విషయమై 2016 సంవత్సరం జూలై 1న సేల్ అగ్రిమెంట్ డీడ్ కూడా చేసుకున్నామన్నారు. తర్వాత సర్వేనెంబర్ 79/బిలో అమ్మకానికి గల 20 గుంటల భూమి కొనుగోలుకై వివిధ వాయిదాల్లో 76 లక్షలు సుధగోని కృష్ణ గౌడ్‌కి చెల్లించామని తదుపరి భూమి రిజిస్ట్రేషన్ చేయించవలసిందని కోరారు. ఈ మొత్తం ప్రక్రియలో సుధగోని కృష్ణ గౌడ్‌ని పలుమార్లు తన వద్ద తీసుకున్న డబ్బులకు భూమి రిజిస్ట్రేషన్ చేయించవలసిందిగా కోరగా దాటవేశారన్నారు. గత్యంతరం లేక అడ్వాన్స్‌గా 20 లక్షలు తనకు 2021 జూలై ఆరో తేదీన కోల ప్రశాంత్ కు అప్పగించానని, మిగిలిన మొత్తం 30 లక్షల సమస్య పరిష్కరించిన తరువాత ఇచ్చేవిధంగా ఒప్పందం కుదుర్చుకున్నామని రాజిరెడ్డి తెలిపారు. అనంతరమూ వేధింపులకు గురిచేయడంతో ఆలస్యంగా గ్రహించిన బాధితుడు గునుకుల రాజిరెడ్డి.. తాను మోసపోయిన విషయాన్ని కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. నకిలీ ధ్రువపత్రాలు నిజమైనవిగా చూపించి ఒక కోటి ముప్పై ఏడు లక్షల రూపాయలు వసూలు చేసి మోసగించడమేగాక బెదిరింపులకు గురిచేసాడని విచారణలో తేలింది. పై అక్రమ చర్యలకు పాల్పడినందుకుగాను సుధగోని కృష్ణ గౌడ్, భరత్ రెడ్డి, కోల ప్రశాంత్‌లపై 420, 465, 467, 468, 471, 386, 506,120 - బిఆర్/డబ్లు 34 ఐపిసి ల ప్రకారం పలు సెక్షన్ల కింద కేసు నమోదవు చేసి ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ కోర్టు నందు హాజరుపరచగా.. మెజిస్ట్రేట్ 14 రోజుల కస్టడీని విధించి రిమాండ్‌కు తరలించారని పోలీసు అధికారులు తెలిపారు.

మాజీ ప్రధానులకు భారతరత్న

ఐదుగురికి ప్రకటించడం విశేషం. ఈరంతా ఉద్దండులే కావడం విశేషం. చౌదరి చరణ్ సింగ్ జూలై 28, 1979 నుంచి జనవరి 14, 1980 మధ్యకాలంలో, పీవీ నరసింహారావు జూన్ 21, 1991 నుంచి మే 16, 1996 వరకు దేశ ప్రధానమంత్రులుగా సేవలు అందించారు. ఇక హరితవిప్లవ పితామహుడైన ఎంఎస్ స్వామినాథన్ దేశానికి ఎనలేని సేవలు అందించారు. ఈ మేరకు ప్రధాని మోదీ 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా వెల్లడించారు. దేశానికి వీరు అందించిన సేవలను కొనియాడారు. తాజా ప్రకటనతో ఈ ఏడాది మొత్తం ఐదుగురిని ఈ పురస్కారం వరించింది. అంతకుముందు భాజపా అగ్రనేత ఎల్‌కే అద్వాణీ, బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్‌కు 'భారతరత్న' ప్రకటించిన సంగతి తెలిసిందే. రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు ఈ దేశానికి అందించిన సేవలు అపారం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో ఆయన నా

టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కువైట్ బ్రాంచ్ కో-కన్వీనర్‌గా కళ్యాణి చొప్పల

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్ఆర్ఐ సెల్ కువైట్ బ్రాంచ్ కో-కన్వీనర్‌గా సికింద్రాబాద్ ఈసీఎల్ కు చెందిన కళ్యాణి చొప్పలను టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ చైర్మన్ డాక్టర్ బీఎం వినోద్ కుమార్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో కళ్యాణి చొప్పల్ల చేసిన సేవలకు గుర్తింపుగా ఈ నియామకం చేశారని తెలిపారు.

కళ్యాణి చొప్పల్ల కుటుంబం 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కుటుంబమని కళ్యాణి చొప్పల భర్త శోభన్ బాబు చొప్పల కువైట్ దేశంలో కెమికల్ ఇంజనీర్‌గా 30 ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు సంతానం విదేశాలలో ఇద్దరు కుమారులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. కోవిడ్ 19 సమయంలో కళ్యాణి చెప్పల సేవలు ఘననీయంగా చేశారు. కళ్యాణి చొప్పల జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ద్వారా పేదలకు విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తూ పేద కుటుంబాలకు అండదండగా నిలుస్తున్నారు. కళ్యాణి చెప్పల గల్ఫ్ కంట్రీస్ (జిసిసి) దేశంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ చైర్మన్ బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో, విదేశాలలో పటిష్టత కోసం తన వంతు కృషి చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేశారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా భావి భారత ప్రధాని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు వారి సేవలను వినియోగించేందుకు ఈ పదవిని ఇచ్చామని తెలియజేశారు.

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నారై సెల్ కువైట్ కో- కన్వీనర్‌గా పదవి రావడానికి కృషిచేసిన కాంగ్రెస్ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీకి, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీకి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, రాష్ట్ర మంత్రివర్గానికి, టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ చైర్మన్ డాక్టర్ బీఎం వినోద్ కుమార్‌కు, కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మైనార్టీ సెల్ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రెటరీ రాష్ట్ర ఇన్చార్జ్ విజయ్ కుమార్‌కు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ విద్య స్రవంతికి, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కస్తూరి నిర్మలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయుటకు కృషి చేస్తానని కళ్యాణి చొప్పల్ల తెలిపారు.

మత్స్యకిసాన్ పథకాన్ని వినియోగించుకోవాలి

- ఫిషరీస్ సొసైటీ అధ్యక్షులు పిట్టల రవీందర్

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : భారత దేశంలోని మత్స్యరంగంతోపాటు ఆక్వా కల్చర్ రంగాలను సమగ్రంగా అభివృద్ధి పరిచేందుకు 'మత్స్యకిసాన్ సమృద్ధి సహయోజన' పథకాన్ని జోడించే ప్రతిపాదనలకు గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం పట్ల తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. 2020-21 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 20,050 కోట్ల రూపాయల భారీ నిధులతో అమలులోకి తెచ్చిన "ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన" పథకానికి అనుబంధంగా ఈ పథకాన్ని 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు అమలు చేస్తారు. ఈ పథకం అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం మరో 6000 కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. దేశవ్యాప్తంగా మత్స్యరంగాన్ని సమగ్రంగా అభివృద్ధి పరచడంతో పాటు మత్స్యకారుల సంక్షేమం కోసం అమలులోకి తెచ్చిన ఈ పథకాన్ని తెలంగాణలోని మత్స్య సహకార సంఘాలు, మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని పిట్టల రవీందర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం మధ్య మంత్రిత్వ శాఖ ద్వారా అమలు జరుపుతున్న ఈ మధ్య కిసాన్ అభివృద్ధి సహాయోజన పథకం కోసం అంచనా వేసిన 6000 కోట్ల రూపాయల విధులలో సగభాగం ప్రపంచ బ్యాంకు సమకూరుస్తున్నదని మిగిలిన సగభావం అంతర్గత వనరుల ద్వారా సమీకరించాలని నిర్ణయించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గడచిన నాలుగు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా అమలు జరుపుకున్న "ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన" పథకం ద్వారా అందుబాటులోకి వచ్చిన అవకాశాలను తెలంగాణ మత్స్యరంగం అభివృద్ధికి గాని రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమానికి గాని వినియోగించుకోవడంలో తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరించాలని ఈ పథకాలపై మత్స్యకారులకు మత్స్య సహకార సంఘాలకు అవగాహన కల్పించడంలోనూ పూర్తిస్థాయిలో ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని ఆయన విమర్శించారు. కొత్త ప్రభుత్వం మరింత శ్రద్ధ తీసుకొని కేంద్ర ప్రభుత్వం తాజాగా అందుబాటులోకి తెచ్చిన "మత్స్యకిసాన్ సమృద్ధి సహయోజన" పథకాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.

రాజీవ్ నగర్ ప్రాథమిక పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు బహూకరణ

నేరేడుచర్ల, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : నేరేడుచర్ల పట్టణ పరిధిలోని రాజీవ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి 2 సీలింగ్ ఫ్యాన్లు బహుకరించారు. వాసంతి, హరి ప్రసాద్ ల కుమారుడు కందిబండ కిరణ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని ఈ సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వాసంతి మాట్లాడుతూ చిన్నారులు విద్యనభ్యసించే పాఠశాలలో వేసవి తాపానికి, ఉక్క పోతకు గురవుతున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత తన దృష్టికి తీసుకురాగా అందజేశానన్నారు. ఇలాగే ప్రతి ఒక్కరూ పెళ్లిరోజు, పుట్టినరోజు వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గెల్లి మహాలక్ష్మి, రాచకొండ శ్రీనివాసరావు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్తా లక్ష్మణ్ , ఆర్యవైశ్య సంఘం కోశాధికారి గరిణె రాధిక, వాసవి వనితా క్లబ్ మాజీ కోశాధికారి యీగా భాగ్యలక్ష్మి , సభ్యులు గరిణె సతీష్ ఉపాధ్యాయురాలు కందిబండ అనసూయ, అంగన్వాడి టీచర్ పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త బంద్‌ను సపోర్ట్ చేయండి

- ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ, పీవైఎల్ ఐక్య సంఘాలు
- సమ్మెకు వామపక్ష యువజన సంఘాల సంపూర్ణ మద్దతు

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ, పీవైఎల్ ఐక్య సంఘాలు కోరాయి. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌లు మాట్లాడారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా యువజనులు సైద్ధాంతిక రాజకీయ ఆర్థిక పోరాటాలు నిర్వహించాలని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిందని, ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం తో నిరుద్యోగ రేటు పెరిగి, తిరోగాభివృద్ధి వైపు దేశం అడుగులు వేసిందని దీనికి ప్రధాన కారణం మోడీ నిరంకుశ విధానాలే నని వారు ధ్వజమెత్తారు. మోడీ విధానాలన్ని కార్పొరేట్ అనుకూల విధానాలే తప్ప దేశ ప్రగతికి, ఉపాధి కల్పన కాంక్షించే విధానాలు కావని వారు ఆరోపించారు. 16న జరిగే సమ్మెలో యువజనులు పెద్ద ఎత్తున పాల్గొంటారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పరిపాలనా అధికారాలను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజల హక్కులను కాలరాస్తోందని, ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తుందని మండిపడ్డారు. కార్మికుల సంక్షేమం కోసం పోరాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం నిరంకుశంగా రద్దు చేసి, కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా విభజించి కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చివేసింది ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నల్ల కోడ్లతో దేశంలోని కార్మికులంతా హక్కులు, సామాజిక భద్రతను కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రధాని మోడీ రైతులకు ఇచ్చిన ఏఒక్క హామీని నెరవేర్చకుండా మోసం చేసాడని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ కళ్ళు తెరిపించేందుకు కార్మికులు, రైతులు కలసి ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ నిర్వహిస్తున్నామని, సామాన్య ప్రజలు, విద్యార్థి, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులు, రైతులు పెద్దఎత్తున పాల్గొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక/గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్ ,డీ వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్,డీ వై ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జావీద్, నేతలు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌రెడ్డి, విజయప్రసాద్‌లకు ముజీబ్ సన్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్.ఎస్. ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన హార్టికల్చర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ కె.అశోక్ రెడ్డి, గవర్నమెంట్ గార్డెన్స్ డిప్యూటీ డైరెక్టర్ (టెక్నికల్) బి.విజయ ప్రసాద్‌ను సాదరంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ డిపార్ట్మెంట్ సేవలు ప్రశంసనీయమన్నారు. అశోక్ రెడ్డి అధ్యక్షతన హార్టికల్చర్ డిపార్ట్మెంట్ రానున్న రోజుల్లో మెరుగైన సేవలు అందిస్తున్న ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్ మరియు సంయుక్త కార్యదర్శి బొల్లిగిద్ద శంకర్, కేంద్ర సంఘ నాయకులు పర్వతాలు హార్టికల్చర్ యూనిట్ సభ్యులు యూసుఫ్ బిన్ అలీ దయాని, మొహమ్మద్ మోయిన్, అహమ్మద్ ఖాన్, సందీప్ పాల్గొన్నారు.

ఇంటర్నల్ మార్క్స్ టీం లీడర్లకు ఓరియంటేషన్ క్లాస్సెస్

వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 09 (జనం సాక్షి) : జిల్లాలో మార్చి-2024 లో నిర్వహించబోయే 10వ, తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ కు సంబంధించిన టీం లీడర్లకు శుక్రవారం తాళ్ల పద్మావతి పాఠశాల ఉర్సు హంటర్ రోడ్ వరంగల్‌లో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ ఏ విధంగా నిర్వహించాలో తెలియపరిచారు. ఇందుకుగాను జిల్లాలో 50 వెరిఫికేషన్ టీములు నియమించడం జరిగింది ఒక్కొక్క టీం నందు ఒక హెడ్మాస్టర్ ఒక లాంగ్వేజ్ టీచర్ ఒక నాన్ లాంగ్వేజ్ టీచర్ ఉంటారు. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఇబీ సెక్రటరీ కృష్ణమూర్తి,డాక్టర్ కే శ్రీనివాస్ జిల్లా సైన్స్ అధికారి, మండల విద్యాశాఖ అధికారులు ఎన్ విజయకుమార్, సిహెచ్ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు గంప అశోక్, రిసోర్స్ పర్సన్ బండారి రమేష్ టీం లీడర్స్ అయినటువంటి ప్రధానోపాధ్యాయులు అందరు పాల్గొన్నారు.

ఓరుగల్లు కోటను సందర్శించిన జర్మనీ దేశస్తులు

వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 09 (జనంసాక్షి) : నగరంలోని కాకతీయ సామ్రాజ్యమైనటువంటి ఓరుగల్లు కోటను జర్మనీ దేశస్థులు జోహానా, జోన్, హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ రమేష్ వారి సతీమణి లక్ష్మీబాల గురువారం సందర్శించారు. తెలంగాణ పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ కళాఖండాల చరిత్రతో పాటు నాలుగు కళా తోరణాల మధ్యలో ఉన్న స్వయంభు దేవాలయ విశిష్టతను వారికి తెలియజేశారు. ఏకశిలకొండా, కుష్ మహల్, రాతికోట, మట్టికోట, నీటికోట, శ్రీ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో ఉన్న చతుర్ముఖ లింగాన్ని చూపించి వాటి చరిత్ర వివరించారు.

జయముఖిలో ప్రారంభమైన గ్యాలన్స్ క్రికెట్ ట్రోఫీ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : మండలంలోని జయముఖి ఫార్మసీ కళాశాలలో గ్యాలెన్స్ (ఫార్మసీ ప్రెస్టేజియస్ లీగ్ 2) క్రికెట్ టోర్నీ ఘనంగా ప్రారంభించారు. ఈ టోర్నీ లో ఇరవై ఫార్మసీ కళాశాల జట్లు ముఖాముఖి తలపడనున్నాయి. ఈ సంధర్భం గా టోర్నీ నిర్వాహకులు,జయముఖి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాసుదేవ మూర్తి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంత ఆవశ్యకరమో వివరించారు. జయముఖి జె.ఎన్.టీ.యు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మానసిక శారీరక ఆరోగ్యం లో క్రీడల ప్రాముఖ్యత గురించి వివరించారు. హన్మకొండ వాగ్దేవి ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి మొబైల్ ఫోన్ దుష్పరిణామాలు క్రీడల ఆవశ్యకతపై విద్యార్థులకు హితోపదేశం చేశారు. ఈ కార్యక్రమం లో జయముఖి కాలేజ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి శంకర్ రెడ్డి, వాగ్దేవి ఫార్మసీ (జె.ఎన్.టి.యు) బొల్లికుంట కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ యాదవ్, బాలాజీ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యాంసుందర్, శివాని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ బాబు,గ్యాలెన్స్ టోర్నీ చీఫ్ కో- ఆర్డినేటర్ డాక్టర్ బస్వరాజ్ మచ్చ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో పాలకుర్తి సత్తా చూపించాలి

- అభివృద్ధిలో పాలకుర్తి రాష్ట్రానికే ఆదర్శం కావాలి
- కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- అవినీతికి పాల్పడితే సహించేది లేదు
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి, ఫిబ్రవరి 09 (జనంసాక్షి) : రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో కార్యకర్తలందరూ సమన్వయంతో అహర్నిశలు కృషిచేసి పాలకుర్తి సత్తా చూపించాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలందరి కష్టం ఫలితమే పాలకుర్తిలో యశస్విని రెడ్డి విజయం సాధించిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి మండలం 7 వేల మెజార్టీ ఇచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో 20వేల మెజారిటకి తీసుకువెళ్లాలని సూచించారు పాలకుర్తి నియోజకవర్గం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిందని, పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ విజయం ప్రజా విజయమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల తరహాలో పార్లమెంటు ఎన్నికల కోసం కార్యకర్తలు శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. పాలకుర్తి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, అభివృద్ధిలో రాష్ట్రానికే పాలకుర్తి నియోజకవర్గం ఆదర్శంగా ఉండే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల తరహాలో పార్లమెంటు ఎన్నికల్లో కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారుల నుండి ఎవరైనా వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. కార్యకర్తలందరికీ గుర్తింపు ఉంటుందని, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక మెజార్టీ తీసుకురావడమే లక్ష్యంగా కార్యకర్తలందరూ పట్టుదలతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి హనుమాండ్ల తిరుపతి రెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్, యాకసోమయ్య, ఆలయ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, పిసిసి మాజీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, లావుడియా భాస్కర్ నాయక్, బైకానీ ఐలేష్, హరీష్, బండిపెల్లి మనమ్మ, సీనియర్ నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, అడ్డూరి రవీందర్ రావు, ఏలూరి యాకన్న, కసిరబోయిన కృష్ణమూర్తి, బొందుగుల కొండయ్య, నీరటి చంద్రయ్య, చిలువేరు బాలరాజ్, మాచర్ల పుల్లయ్య, పోగు శ్రీనివాస్, కామారపు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు

పాలకుర్తి ఫిబ్రవరి 09 (జనంసాక్షి) : పాలకుర్తి పట్టణాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేస్తానని జెడ్పి ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు అన్నారు. పాలకుర్తి పట్టణ కేంద్రంలోని బుధవారం జరిగిన గ్రామ సభలో హమి మేరకు అంగడి (సంత)లో జెడ్పి నిధులతో 5 లక్షల 90 వేల రూపాయలతో మంజూరైన మరుగు దొడ్లకు,బాత్రూంలకు శుక్రవారం జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్ రావు ఎంపీపీ నల్ల నాగిరెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి పట్టణాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, బి ఆర్ ఎస్ మండల నాయకులు పాము శ్రీనివాస్. కడుదుల కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల. మండల కోఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్. నాయకులు కాటబత్తిని రమేష్. కమ్మగాని నాగన్న. గ్రామ స్పెషల్ అధికారి జయంతి. గ్రామ కార్యదర్శి వెంకటాచారి. గ్రామ మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నీళ్ల లొల్లికి ముగింపు లేదా?

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సయోధ్య లేక నీళ్ల వివాదం తేల్చక రావణ కాష్ఠంలా ఎప్పుడు రగులుతూనే ఉంది.ప్రభుత్వాలు మారినప్పుడల్లా అదను దొరికితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కయ్యానికి కాలుదువ్వుతోంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జరిగిన అన్యాయంలో నీళ్ల లొల్లి ప్రధానమైంది.మలిదశ తెలంగాణ ఉద్యమానికి మూలాలు నీళ్లతోనే ముడిపడి ఉండేది.నాడు గోరటి వెంకన్న పాటలోని కనిపించని కుట్రలు తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా జరుగుతునే ఉన్నాయి.ప్రపంచ రాజకీయాలు రాబోయే రోజుల్లో నీటివనరుల పై జరిగే ఘర్షణలే శాసిస్తాయని నీటి నిపుణులు గతంలో ప్రస్తావించిన విషయం ఇప్పుడు జరుగుతున్న పరిణామాలను చూస్తే అర్థం అవుతున్నది.



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకొని దశాబ్దం గడచినా కేంద్ర ప్రభుత్వం జల పంపకాలను తేల్చలేదు.కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు కు ప్రాజెక్టులు అప్పగించినట్లు వార్తలు గుప్పుమనడంతో కొత్తగా ఏర్పాటు చేసిన రేవంత్ ప్రభుత్వం ఇరకాటంలో పడ్డది.కాళేశ్వరం ప్రాజెక్టు తెచ్చిన అపఖ్యాతిని పక్కదారి పట్టించడంకోసం కృష్ణా రివర్ మేనేజిమెంట్ బోర్డు పై మాట్లాడుతున్నారని ఎదురుదాడి చేసింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా రెండు నెలలు కాకుండనే సందులో సడేమియా అన్నట్లుగా కేంద్రం పెత్తనం స్టార్ట్ చేసింది. తెరవెనుక ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకరిమీద ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం మొదలైంది. కేసీఆర్ మాత్రం నల్లగొండ సభ ద్వారా కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు అవలంబిస్తున్న తీరు, జరిగే నష్టంపై ప్రజలకు వివరించి సెంటిమెంట్ రగిలించే ప్రయత్నం జరుగుతుంది. కేఆర్ఎంబీ కి అప్పగించే విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం గమనార్హం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలోని 9వ భాగంలో ఇరు రాష్ట్రాల మధ్య జలవనరుల నిర్వహణ,అభివృద్ధికి సంబంధించిన అంశాలను పొందుపరిచారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 246, 7వ షెడ్యూల్ లో పొందుపర్చిన జాబితాలోని 17వ అంశం ప్రకారం కృష్ణ నది జలాలపై పూర్తి హక్కులు రాష్ట్రాలకే ఉంటాయి. జలవివాదాల చట్టం సెక్షన్-3 కింద ఉమ్మడి ఏపీకి కేటాయించిన కృష్ణా జలాలను పరివాహక ప్రాంత నిష్పత్తి 68:32 ప్రకారం పున:పంపిణీ చేయడానికి కొత్త ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేయాలని కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మరుక్షణం నుంచి డిమాండ్ చేస్తూ వచ్చారు.కృష్ణా జలాల్లో వాటా తేలేదాకా 50:50 నిష్పత్తిలో పంపకాలు జరుగాలని కేఆర్ఎంబి నుంచి వాకౌట్ చేసారు.నీళ్ల పంపకాలు తెల్చకుండా కేంద్రం గతంలో ఎంత ఒత్తిడి చేసినా మా వాటా తేల్చే వరకు కేఆర్ఎంబి కి అప్పగించకుండా మెడమీద కత్తి పెట్టితే రాష్ట్ర ప్రయోజనాల కోసం తప్పని పరిస్థితిలో ఒక సంవత్సరానికి ఇవ్వాల్సి వచ్చిందని కేసీఆర్ ప్రభుత్వం చెప్పుతున్నది.కాంగ్రెస్ మాత్రం 2015లో తెలంగాణ ప్రయోజనాలను బిన్నంగా తాకట్టుపెట్టి 34:66 నిష్పత్తిలో కృష్ణా జలాల వినియోగానికి తెలంగాణ ఎంఓయూ చేసుకున్నది నిజం కాదా? అంటూ ప్రశ్నిస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలన కంటే, కేసీఆర్ హయాంలోనే నీళ్ల లూటీ ఎక్కువ జరిగిందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల వివాదాలను పరిష్కరించకుండా కేఆర్ఎంబీ పై పెత్తనం కోసం ప్రయత్నం చేస్తుంది. అదే జరిగితే తెలంగాణ శాశ్వత ప్రయోజనాలు దెబ్బతినడం ఖాయం.

నీళ్ల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ఉన్నమాట కొట్టొచ్చినట్టు కన్పిస్తుంది. నీటి వినియోగం మాట ప్రబలమైన రాజకీయ డిమాండ్ రావడం విచిత్రమేమి కాదు. ఏపీ,సీఎం జగన్,నాటి సీఎం కేసీఆర్ ఇక బేషన్లు లేవు,బేషజాలు లేవు,పాత పంచాయితీలు మర్చిపోయి ఉభయ రాష్ట్రాల ప్రజలకు మంచి జరిగేలా ముందుకు సాగుతామంటూ సంయుక్త ప్రకటన స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడింది. పాలమూరు - రంగారెడ్డి,డిండి,ఎస్సెల్బీసీ ప్రాజెక్టులకు అనుమతి లేదని 2021లోనే గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చినా ఎందుకు నోరెత్తలేదు? అధికారంలో ఉన్నప్పుడు మౌనంగా ఉండి, ఇప్పుడేమో పోరాటం చేస్తామని ఎన్నికల స్టంట్ గా కాంగ్రెస్ ఆరోపిస్తుంది. ఇంకా నల్లగొండలో సభ ఎలా నిర్వహిస్తారో చూస్తామంటూ నీళ్ల మంత్రి ఉత్తమ్ ఒంటి కాలుమీద లేస్తున్నారు. కేసీఆర్ కంచికి వెళ్లిన సందర్భంలో రోజా ఇంట్లో భోజనము ఆరగించి, రాయలసీమను రత్నాల సీమగా మార్చేందుకు గోదావరి జలాల తరలింపుకు సహకరిస్తామని నాడు స్పందించడం, జగన్ తో కల్సి భోజనాలు చేయడం, స్వీట్లు తినిపించుకోవడం పాపం అయ్యింది. కట్ చేస్తే .. రెండు సంవత్సరాల క్రింద ఏపీ సీఎం జగన్ కృష్ణ జలాల వాటాను కేసీఆర్ ప్రభుత్వానికి తాకట్టుపెట్టినారని తెలుగుదేశం ఆరోపించింది.ప్రభుత్వాలు మారినప్పుడల్లా నీటి మీద రభసా అర్థం కావడం లేదు.జోగి జోగి రాసుకుంటే బూడిద రాలినట్టు కయ్యానికి కాలు దువ్వడం వెనుక రెండు పార్టీల స్వార్థం కన్పిస్తున్నది. దశాబ్దంగా ఇరు రాష్ట్రాల జగడం తేల్చకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం కేంద్రానికి సబబు కాదని విశ్లేషకులు భావిస్తున్నారు.

డాక్టర్ సంగని మల్లేశ్వర్
విభాగాధిపతి, జర్నలిజం శాఖ,
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్,
9866255355

'ఖర్గే'పై పీఎం సెటైర్లు ఎందుకు?

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అంటే నిప్పు! మచ్చ లేని 82 ఏండ్ల వయస్సున్న ఆయన కు 53 ఏండ్ల రాజకీయ చరిత్ర ఉంది. పలు మార్లు,కర్ణాటకలో రాష్ట్ర మంత్రి గా ఉన్నారు.కేంద్ర రైల్వే, కార్మిక శాఖ మంత్రి గా పని చేసారు. చాలా చిన్న తనంలోనే తల్లిని దుండగులు కాల్చి చంపితే కండ్లలారా చూసిన వ్యక్తి! ఆయన ఎవరికి భయపడని కాంగ్రెస్ కమండర్! ఖర్గే ఉక్కు సంకల్పం గల మనిషి! ఎన్నటికీ తొలకని నిండు మనిషి! పక్కా కాంగ్రెస్ మనిషి! ఆయన ముక్కుసూటి విమర్శలు ఇటీవల కాలంలో కేంద్రానికి వేసే ప్రశ్నలు పాలకులకు, మరీ ముఖ్యంగా పీఎం నరేంద్ర మోడీకి జీర్ణించుకోలేని పరిస్థితి కనిపిస్తున్నది.



పార్లమెంట్ లో కేంద్రం తప్పులను ఖర్గే ఎత్తి చూపారు. ఆయన అద్భుత మైన ఉపన్యాసం ను సొంతం కూర్చుని విన్న పీఎం మోడీ తదుపరి మాట్లాడుతూ ఆయన మీద సెటైర్లు వేశారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ల ను పేర్లు పెట్ట కుండానే కమండర్, ఎంపైర్లు, సభలో లేనందున ఖర్గే కు మాట్లాడే అవకాశం లభించింది అన్నారు.సైగలు లేవు అని అందుకే స్వేచ్ఛ గా మాట్లాడారు, ఆ అవకాశం లభించింది అని పీఎం అన్నారు.మరో వైపు బీజేపీ సభ్యుల, మంత్రుల నవ్వులు, ఒక రకంగా నిక్కచ్చిగా మాట్లాడే ఆ నేతను అవమాన పరిచే విధంగా మాట్లాడడం పట్ల,ఆ తర్వాత ఖర్గే విలేఖరులతో మాట్లాడుతూ కోపం వ్యక్తం చేశారు.అందరికీ పర్మనెంట్ ఉద్యోగాలు ఇచ్చే పబ్లిక్ సెక్టర్ ను కేంద్రం నాశనం చేసిందని, ప్రభుత్వం ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయలేదని, కార్పొరేట్లకు వేలకోట్లు రుణాలు ఇచ్చి, మాఫీ చేసారని ఖర్గే అన్నారు. ఫెడరల్ స్ట్రక్చర్ ను కుప్ప కూల్చారన్నారు.డబుల్ ఇంజన్ సర్కార్ పేరిట విపక్ష రాష్ట్రాల ప్రభుత్వం లను కూల్చడమే పనిగా పెట్టుకున్నారన్నారు. తాను బలహీన నేతను కాను అని,తనని రెచ్చ గొట్ట వద్దని కూడ పీఎం మోడీ కి ఖర్గే సవాల్ విసిరారు.మొత్తంగా పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతూ కొలది, బీజేపీ, కాంగ్రెస్, విపక్ష పార్టీ ల విమర్శలు, ప్రతి విమర్శలు పెరిగాయి. ఆరోపణల కు లెక్కే లేదు.విపక్షాల మీద ఈడీ, ఐటి, సిబిఐ విచారణలు, దాడులు కొనసాగుతున్నాయి. ఇండియా కూటమిని విచ్ఛిన్నం చేసే కుట్రలు కొనసాగుతున్నాయి. జీఎస్టీ, ఇతర పన్నుల్లో రాష్ట్రాల వాటా కోసం విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల సీఎం లు ఎమ్మెల్యే లు ఢిల్లీ బాట పట్టి, జంతర్, మంతర్ లో ధర్నాలు చేస్తున్నారు. మొత్తంగా రాజకీయం దేశమంతా వేడి ఎక్కుతున్నది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి ఖార్జున్ ఖర్గే పట్ల పార్లమెంట్ లో పీఎం సెటైర్ల పై ఇండియా కూటమి లోని పార్టీ ల నేతలు సీరియస్ గా స్పందిస్తున్నారు. పీఎం మోడీ అహంకారంతో అలా మాట్లాడుతున్నారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల తో బీజేపీ కి, పీఎం మోడీకి సమాధానం చెప్పాలని వారు పేర్కొంటున్నారు.

మరో వైపు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మన పీఎం నరేంద్ర మోడీ బై బర్త్ ఓబీసీ కాదని ఓ బాంబు లాంటి మాట తన న్యాయ్ యాత్రలో పెల్చారు. దీని పైనను చర్చ జరుగుతుంది.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

హరితరత్నం.. మన స్వామినాథన్

మనదేశం 1950-51 సంవత్సరంలో ఒక హెక్టారుకు వరి 6.68 టన్నులు , గోధుమలు 6.63 టన్నులు ఉత్పత్తి చేయగా, అదే 1970-71 సంవత్సరం వచ్చేసరికి వీటి ఉత్పత్తి వరుసగా 11.23 టన్నులు, 13.07 టన్నులుగా నమోదయ్యాయి. ఉత్పత్తి సుమారుగా రెండింతలు పెరిగింది. ఈ మధ్యకాలంలో యేదో ఒక అద్భుతం జరిగే ఉంటుంది. ఆ అద్భుతం పేరే హరితవిప్లవం. మన దేశంలో ఈ విప్లవానికి పితామహుడు యం యస్ స్వామినాథన్ గారు. ఈయన తమిళనాడు రాష్ట్రంలో కుంభకోణంలో 7 ఆగస్టు 1925న జన్మించారు. కుంభకోణంలోని కాథలిక్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. ఆహార ధాన్యాల కొరతతో 1943సం.లో బెంగాల్ కరువు వచ్చింది. అది గమనించిన ఈయన భారతదేశంలో ఆహార ధాన్యాల పెంపుదలకు తన జీవితాన్ని అంకితం చేయాలని నిర్ణయించుకొని కేరళలోని త్రివేంద్రంలో మహారాజా కళాశాలలో జంతుశాస్త్రంలో అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీని పూర్తి చేసి, మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి వ్యవసాయ శాస్త్రంలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీని పొంది, న్యూ ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నుండి 1949లో సైటోజెనెటిక్స్‌లో అధిక మార్కులతో పోస్ట్-గ్రాడ్యుయేట్ డిగ్రీని పొందాడు. 1954 ప్రారంభంలో భారతదేశానికి తిరిగి వచ్చి న్యూ ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్లో అసిస్టెంట్ సైటోజెనిటిస్ట్‌గా చేరారు. భారతదేశం డెబ్బై శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నప్పుడు భారతదేశం ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడంపై స్వామినాథన్ కలవరపడి ప్రపంచ హరిత విప్లవ పితామహుడు నార్మన్ బోర్లాగ్ తో కలసి భారత దేశం అంతటా పర్యటించి మెక్సికన్ గోధుమలను మనదేశ రైతులచే నాటింప చేశాడు. మొదట్లో రైతులు సంకోచించారు. ఫలితాలు ఆశాజనకంగా ఉండడం వలన, భారతీయ వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు గురుదేవ్ ఖుష్ మరియు దిల్‌బాగ్ సింగ్ అధ్వాల్ వంటి జన్యు శాస్త్రవేత్తల సహకారంతో దేశీయ గోధుమలలో కొన్ని మార్పులు చేసి అధిక దిగుబడిని సాధించాడు. స్వామినాథన్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐ.సి.ఎ.ఆర్) డైరెక్టర్ జనరల్‌గా, భారత ప్రభుత్వ కార్యదర్శిగా, ఫిలిప్పీన్స్‌లోని ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఆర్ఆర్ఐ) కి మొదటి ఆసియా డైరెక్టర్ జనరల్‌గా, ఐక్యరాజ్యసమితి మిలీనియం ప్రాజెక్ట్‌కు సహ-అధ్యక్షుడిగా, రైతులపై జాతీయ కమిషన్‌కు అధ్యక్షుడిగా సేవలందించారు. 2007లో రాష్ట్రపతి అబ్దుల్ కలాం స్వామినాథన్‌ను రాజ్యసభకు నామినేట్ చేశారు. 1967లోపద్మశ్రీ , 1971లోరామన్ మెగసేసే అవార్డు, 1972లో పద్మ భూషణ్ , 1987లో ప్రపంచ ఆహార బహుమతి, 1989లో పద్మవిభూషణ్, ఇంకా అనేక జాతీయ , అంతర్జాతీయ అవార్డులుతో సత్కరించబడ్డారు. సెప్టెంబర్ 28, 2023 న పరమపదించారు. మన దేశానికి ఆయన చేసిన సేవలుకు భారతరత్న వరించింది.

-జనక మోహన రావు దుంగ, అధ్యాపకుడు, శ్రీకాకుళం జిల్లా
8247045230

ఖమ్మంలో జరగబోయే టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలు

స్వాతంత్ర్య ఉద్యమ కాలం 1944లో ఆవిర్భవించిన ఏపిటిఎఫ్ ఏడున్నర దశాబ్దాలుగా విద్యా వ్యాప్తికి, విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంస్థాపరంగ, ఐక్య వేదికల ద్వారా ఎన్నో ఉద్యమాలను నిర్వహించింది. 1983లో తెలంగాణకు విస్తరించి విద్యారంగంలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలను ఎదిరిస్తూ విద్యారంగ పురోగతి, ఉపాధ్యాయుల సంక్షేమం, శాస్త్రీయ విద్యా విధానం, కామన్ స్కూల్ వ్యవస్థ, శాస్త్రీయ వేతన వ్యవస్థ సాధన మొదలగు ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించి భావ వ్యాప్తి కోసం అనేక సభలు, సమావేశాలు, సదస్సులను నిర్వహించి అనేక ఉద్యమాలకు పురుడు పోసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన తర్వాత ఏపిటిఎఫ్ "తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్)" గా మారి, అవే ఆశయాలను కొనసాగిస్తూనే తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాల, మహిళల అభివృద్ధికి విద్య తోడ్పడాలనే లక్ష్యంతో టిపిటిఎఫ్ పనిచేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తున్నాయి. దరిమలా విద్యారంగం రోజు రోజూ సంక్షోభంలో కూరుకు పోతున్నది. విద్యను పొందాల్సిన పేదల పిల్లలు, విద్యారంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా సమస్యలలో ఉన్నారు. ఏళ్ల తరబడి అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఉపాధ్యాయుల కామన్ సర్వీస్ రూల్స్, పండితులు, పి ఇ టి ల అప్గ్రేడేషన్ కోర్టుల్లో నానుతున్నాయి. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు పాలకుల దయా దాక్షిణ్యాల పరిధిలోకి వెళ్ళింది. కేజిబివి టీచర్స్ వెట్టిచాకిరితో మగ్గుతున్నారు. మోడల్ స్కూల్, రెసిడెన్షియల్, ఆశ్రమ పాఠశాలలు, ఐటీడీఏ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు అనునిత్యం రగులుతున్నాయి. విద్యారంగానికి నిధుల కేటాయింపులు రోజు రోజూ తగ్గిస్తున్నారు. పదోన్నతులు, నియామకాలు చేపట్టక పోవడం వల్ల పర్యవేక్షణాధికారులు, ఉపాధ్యాయులు లేక పాఠశాలలు కునారిల్లుతున్నాయి. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశించిన వారికి నిరాశే మిగిలింది. గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. అందులో భాగంగా ఉపాధ్యాయ సమస్యలను కూడా ఏమాత్రం పట్టించుకోలేదు. సమస్యల పరిష్కారం కోసం నిరసనలు, ప్రదర్శనలు చేస్తె అడుగడుగునా అరెస్టులతో అడ్డుకుంటు ఉపాధ్యాయుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడం జరిగింది. దరిమిలా ఉమ్మడి రాష్ట్రంలో పరిష్కారానికి నోచుకోని పెండింగులో ఉన్న ఉపాధ్యాయ సమస్యలకు మరిన్ని సమస్యలు తోడయ్యాయి. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడమంటే అదేదో ఉపాధ్యాయుల వ్యక్తిగత లాభం కోసం చేస్తున్నట్లు గత పాలకులు భావించడం కూడా జరిగింది. కానీ ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటే విద్యారంగ భవిష్యత్తు కూడా ముడిపడి ఉంటుందనే వాస్తవ కోణాన్ని విస్మరించారు.

ఎన్నికలకు ముందు ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చెందిన సమస్యలను పార్టీలు వారి వారి మ్యానిఫెస్టోల్లో కూడా చేర్చడం జరిగింది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని కొత్త ప్రభుత్వం మీద ఉపాధ్యాయులు అనేక ఆశలు పెట్టుకున్నారు. వెంటనే ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణను ప్రకటించాలని టీపీటీఎఫ్ కోరుతుంది. జాతీయ విద్యావిధానం - 2020 ప్రజానుకూల విద్యకు బదులుగా ప్రైవేటీకరణను బలోపేతం చేసేదిగా, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకిక తత్వం, ఫెడరలిజం లకు తిలోదకాలు ఇచ్చేదిగా ఉంది. విద్యను ఉమ్మడి జాబితాలో నుండి తొలగిస్తూ కేంద్రం గుప్పిట్లోకి తీసుకునే కుట్రను ముందుకు తెచ్చింది. సిలబస్ హేతుబద్ధీకరణ పేరుతో విద్యలో అశాస్త్రీయ అంశాలను చొప్పించడం జరుగుతోంది. ఈ పరిస్థితుల మార్పుకోసం టిపిటిఎఫ్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలోనే 2017 జనవరిలో సిద్దిపేటలో మొదటి రాష్ట్ర మహాసభలను జరిపింది. రెండవ విద్యా మహాసభలను 2024 ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తుంది. అంతరాలు లేని విద్య ప్రజల హక్కు- ప్రభుత్వ బాధ్యత ప్రధానాంశంగా ఉచిత నిర్బంధ విద్య, కామన్ స్కూల్ విద్య, శాస్త్రీయ విద్య మరియు విద్యారంగ సమస్యలపై, సమాజం ఎదుర్కొంటున్న సవాళ్ళపై చర్చించి , కార్యాచరణ రూపొందించడానికి వేలాది మంది ఉపాధ్యాయుల, విద్యాభిమానులతో ఖమ్మం పట్టణంలో రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహా సభలు నిర్వహిస్తుంది.

ఈ మహా సభలలో అసమాన సమాజంలో సమానత్వ విద్య- సాధ్యాసాధ్యాలు, అంతరాలు లేని విద్య ప్రజల హక్కు- ప్రభుత్వ బాధ్యత, నూతన విద్యా విధానం 2020 - రాజ్యాంగ విలువలు, ఫాసిజం - బుద్ధి జీవుల పాత్ర, మహిళల స్థితిగతులు - కర్తవ్యాలు, ప్రభుత్వ విధానాలు - ఆర్థిక సంక్షోభం, అంతర్జాతీయ పరిస్థితులు - ఫలితాలు, ప్రభావాలు మొదలగు విద్యారంగ, సామాజిక, ఆర్థిక, అంతర్జాతీయ అంశాలపై డా బుర్రా రమేష్, ప్రొఫెసర్ జి.హరగోపాల్, ఎ.నర్సింహారెడ్డి, ప్రొఫెసర్ సి.కాశీం, చందనా చక్రవర్తి, ఎన్.వేణుగోపాల్, పి.ప్రసాద్ లాంటి మేధావులు ప్రసంగించనున్నారు. తేదీ ఫిబ్రవరి 11 నాడు సాయంత్రం 4.00 గంటలకు ఖమ్మం పట్టణంలో ఉపాధ్యాయుల,విద్యారంగ మరియు సామాజిక సమస్యలు ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ ఉంటుంది. ఆ తదుపరి జరిగే బహిరంగ సభలో ప్రొఫెసర్ కోదండరాం, గుమ్మడి నర్సయ్య మాజీ శాసన సభ్యులు, టి.రమేశ్ విజ్ఞాన దర్శిని, వి.సంధ్య పిపోడబ్ల్యూ, విమలక్క అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు. కావున అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, విద్యాభిమానులు మహా సభలలో పాల్గొన్ని విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ పిలుపునిస్తున్నది.

- వై.అశోక్ కుమార్, పి.నాగిరెడ్డి
టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

తెలంగాణ కుంభమేళాకు వేళాయే!

ఇసుక వేస్తే రాలనంత జనం, మేడారం ఒక కుగ్రామం.కాని నేడు కోటి నుండి రెండు కోట్ల మంది ప్రజలను ఒక దగ్గరకు రప్పించే జన జాతర. సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు అమ్మవార్లకు పూజ కార్యక్రమాలు నిర్వహణ చేస్తారు. మండమేలిగే పండుగ సందర్భంగా పూజారులు అమ్మవార్ల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సమ్మక్క సారక్క జాతర అనేది ములుగు జిల్లా, తాడ్వాయి మండలానికి చెందిన మేడారం గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర.ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది.భారత దేశంలో కుంభమేళా తరువాత అత్యధికులు హాజరయ్యే పండుగ ఇదే.

ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన ఈ జాతర జరుగుతుంది. సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపద్భాంధవులుగా, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారత దేశంలోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారీ సమ్మక్క-సారక్క, "దేశంలోనే అతి పెద్ద గిరిజనజాతర"గా గణతికెక్కిన మేడారం జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది.మన రాష్ట్రము నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్దీ భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతరను తెలంగాణ ప్రభుత్వం 2014లో రాష్ట్ర పండుగగా గుర్తించింది.

ఎవరీ సమ్మక్క-సారక్కలు?

13వ శతాబ్దంలో నేటి జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండల ప్రాంతములోని పొలవాసను పాలించే గిరిజన దొర మేడరాజు ఏకైక కుమార్తె సమ్మక్కను అతని మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజుకిచ్చి వివాహం జరిగింది. ఈ దంపతులకు సారలమ్మ, నాగులమ్మ, జంపన్న అనే ముగ్గురు సంతానం కలిగారు. రాజ్య విస్తరణ కాంక్షతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు, మేడారం పారిపోయి అజ్ఞాతవాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే కోయరాజు "పగిడిద్దరాజు" కాకతీయుల సామంతునిగా ఉంటూ కరువు కాటక పరిస్థితుల కారణంగా కప్పం కట్టలేకపోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ గిరిజనులలో సార్వభౌమునికి వ్యతిరేకంగా విప్లవ భావాలు నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణంతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో సహా మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారం పై దండెత్తుతాడు.సాంప్రదాయ ఆయుధాలు ధరించి పగిడిద్దరాజు,సమ్మక్క, సారక్క, నాగమ్మ, జంపన్న, గోవింద రాజులు వేర్వేరు ప్రాంతాల నుండి గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించి వీరోచితంగా పోరాటం చేస్తారు. కాని సుశిక్షితులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక మేడరాజు, పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవింద రాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు. అప్పటి నుండి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది.ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది, వీరోచితంగా పోరాటం సాగించింది. గిరిజన మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాప రుద్రుడు ఆశ్చర్య చకితుడయ్యాడు. చివరికి శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుక గుట్టవైపు వెళుతూ మార్గ మధ్యంలోనే అదృశ్యమైంది. సమ్మక్కను వెదుక్కుంటూ వెళ్లిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు, కానీ ఆ ప్రాంతములో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల భరిణె లభించింది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.జాతర మొదటి రోజున కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకువస్తారు. ర

కీసర గుట్టకొచ్చే ప్రజలు సతమతం కావొద్దు

◆ ఆన్ లైన్‌లో టిక్కెట్ల ద్వారా రామలింగేశ్వరస్వామి దర్శన సౌకర్యం

◆ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09 (జనం సాక్షి)

కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో దైవ దర్శనం కల్పించడంలో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి, ఆన్లైన్లో టిక్కెట్ల ద్వారా రామలింగేశ్వరస్వామి దర్శన సౌకర్యం, మహాశివ రాత్రి సందర్భంగా మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని కీసర గుట్ట (కేసరగిరి) శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. శుక్రవారం శామీర్పేటలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ గౌతమ్, మల్కాజ్గిరి డిసిపి పద్మజతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కీసరగుట్టలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మార్చి 6వ తేదీ నుంచి 11 వరకు జరిగే జాతర జరుగుతుందని, మార్చి 8న మహాశివరాత్రి పండగ ఉంటుందని తెలిపారు. దైవ దర్శనానికి ఏర్పాటు చేసే ఆరు క్యూ లైన్లలో మూడు క్యూ లైన్లను, సామాన్య భక్తులకుఏర్పాటు చేసి, వారికీ ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని కలెక్టర్ ఆలయ అధికారులను ఆదేశించారు. శీఘ్ర దర్శనం, అభిషేకం టిక్కెట్లు ఆన్లైన్‌లో కూడా అందుబాటులో ఉంటాయన్నారు. భక్తులకు త్రాగునీరు, నిత్యావసరాలు కావలసిన నీటిని సరఫరా చేయాలనీ, మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు. 24 గంటలు పరిశుద్ధ కార్మికులతో దేవాలయ ప్రాంగణం, పరిసర ప్రాంతమంతా పరిశుభ్రాంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ స్థలంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా, తగిన రీతిలో బారికేడింగ్ ఏర్పాటు చేయాలనీ, ఆర్అండ్బి అధికారులకు తెలిపారు. స్థానికంగా ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి అవసరమైన చోట మరుగుదొడ్ల మరమత్తులు, లేని చోట తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరాయంగా విద్యుతు సరఫరా చేసి రహదారి వెంట విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. కొలను దగ్గర గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. 24 గంటల పాటు అంబులెన్సులతో కూడిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎం అండ్డీ హెచ్ఓను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ప్రాంతాల నుండి బస్సులను ఏర్పాటు చేయాలనీ, ఆర్టీసీ అధికారులను సూచించారు. వయోవృద్ధులు, దివ్యంగులకు ఇబ్బంది కలుగకుండా వై జంక్షన్ నుండి దేవాలయం వరకు ఆటోలను, షెటిల్ బస్సులను ఉంచాలన్నారు. భక్తుల సౌకర్యార్థం ఎక్కడికక్కడే సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలిసు శాఖ వారు తగిన బందోబస్తు ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయంతో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలీస్ శాఖ వారు పర్యవేక్షించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో అగ్ని మాపక సిబ్బంది, ఫైర్ ఇంజిన్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డీఓ రాజేష్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ తటకం నాగలింగం, ఆలయ ఈఓ నరేంద్ర, ఆలయ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ బందు..కార్మికుల సంపూర్ణ మద్దతు

కార్పొరేట్ దోపిడి రాజకీయాలకు స్వస్తి పలుకుదాం

దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్

జవహర్ నగర్, ఫిబ్రవరి 9 (జనం సాక్షి)

గ్రామీణ బంద్కు కార్మికులు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని, కార్పొరేట్ దోపిడి రాజకీయాలకు స్వస్తి పలుకుదామని దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్, ఇఫ్టూ జాతీయ కార్యదర్శి షేక్ షావలి అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధాలను ఎండగడుతూ ఈ నెల 16న జరిగే కార్మిక గ్రామీణ బందుకు భారత కార్మిక సంఘాలు శుక్రవారం సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా షేక్ షావలీ మాట్లాడుతూ దేశాన్ని ఆదాని, అంబానీలకు తాకట్టు పెట్టిన బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుదామని అన్నారు. కార్మిక చట్టాలను నిర్విర్యానికి గురిచేస్తున్న మోదీకి ముచ్చెమటలు పెట్టేలా చేద్దామని పేర్కొన్నారు. కార్మికులు, మేధావులు, కళాకారులు కార్మిక సమ్మె గ్రామీణ బందు సంపూర్ణ మద్దతు ప్రకటించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత ప్రగతిశీల మహిళా సంఘం ఐపీఓడబ్ల్యూ పెర్కసునిత, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలని ఆందోళన

అల్వాల్, ఫిబ్రవరి 09 (జనం సాక్షి):

రోడ్డుపై వెళ్తున్న బాలుడిని ఢీకొట్టిన ఘటన రిలయన్స్ స్మార్ట్ సూపర్ మార్కెట్ వద్ద గురువారం రిలయన్స్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా జరిగిన ఓ నిరుపేద కుటుంబంలోని 7 సంవత్సరాల తీరుపాల్ అనే విద్యార్థి మృతి చెందడం జరిగింది. ఆ నిరుపేద కుటుంబంనికి న్యాయం కోసం శుక్రవారం ఉదయం అన్ని రాజకీయ పార్టీలు స్వచంద సేవా సంస్థల ఆధ్వర్యంలో బాధితులకు మద్దతుగా ఆందోళన చేపట్టారు. బాధితునికి న్యాయం చేయాలని షాపింగ్ మాల్ ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సురేందర్ రెడ్డి, రాజసింహారెడ్డి, మల్లికార్జున్ గౌడ్, విఎన్ రాజు, కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శేఖర్, లక్ష్మణ్, కృష్ణారెడ్డి, శ్రీశైలం యాదవ్, అశోక్ రెడ్డి, ఢిల్లీ పరమేష్, కన్న గౌడ్, సత్యనారాయణ, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

నేడు కూచిపూడి నాట్యం, కర్ణాటిక్ సంగీత సమ్మేళనంతో శ్రీ కృష్ణ కథ

ఖైరతాబాద్, ఫిబ్రవరి 09 (జనం సాక్షి) :

త్రిసంగంమం లాంటి ప్రఖ్యాత కర్ణాటిక్ సంగీత విద్వాంసురాలు (గాయని), కూచిపూడి నృత్యంలో తన ప్రస్థానాన్ని పదిలం చేసుకుంటున్న వర్ధమాన నృత్యకారిణి అవని రెడ్డి విశావరం, సీనియర్ కూచిపూడి నృత్యకారిణి-నాట్య గురువు 'అభా నక్కోట్'ల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ కథను నాట్య, సంగీత సమ్మోహన ప్రదర్శనకు నగరంలోని లోటస్ పాండ్ రావి నారాయణరెడ్డి మెమోరియల్ ఆడిటోరియం వేదికగా మారింది. ఈ నయనా నందమైన కళాకారుల ప్రదర్శన శనివారం సాయం త్రం 7 నుంచి 8:30 గంటల వరకు కొనసాగనుం దని నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకృష్ణుని మనోహరమైన కథకు ఈ విద్వాంసుల కళతో ఆత్మను నింపనుంది. సంగీత స్వరాలు, నాట్య పదనిసలతో అనిర్వచనీయమైన అద్భుత కళా వేదికను ఆస్వాదించడానికి టిక్కెట్లను బుక్ మై షో పొందవచ్చన్నారు.

వెన్నుపోటుదారులను ప్రజలు క్షమించరు

◆ మాజీ మంత్రి మహేందర్ రెడ్డి పార్టీ మారడం శుభపరిణామం

◆ రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదు:బిఆర్ఎస్

తాండూరు, ఫిబ్రవరి 9 (జనం సాక్షి)

మాజీ మంత్రి ఉమ్మడి రంగారెడ్డి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పార్టీ మారడం శుభపరిణామమని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు పట్టణం మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, నాయకులు శ్రీనివాస్ చారి, రాజప్ప గౌడ్, కౌన్సిలర్ సంగీత ఠాకూర్, ఎంపీటీసీ ఫోరం జిల్లా నాయకులు సాయిరెడ్డితో కలిసి మాట్లాడుతూ.. మాజీ మంత్రి మహేందర్ రెడ్డి పార్టీలు మారడం తనకేమి కొత్త కాదన్నారు. గతంలో .టిడిపి, టిఆర్ ఎస్.మరియు కాంగ్రెస్ లోచేరారు. 2సార్లు మంత్రి, రెండు సార్లు ఎమ్మెల్సీ పదవులు ఇచ్చిన మోసం చేసారు. మహేందర్ రెడ్డి పార్టీ మారడం ఇచ్చుకుడా నష్టం జరగదన్నారు. గత ఎన్నికల్లో వెన్నుపోటు పోడిచారు. లబ్ధి పొందికుడా పార్టీ మారడం శోచనీయమన్నారు. ఎన్నికల్లో వికారాబాద్, పరిగి, కొడంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ వ్యక్తుల ఓటమికి కారణమయ్యారు. కాంగ్రెస్ పార్టీకి మోసకారులతో జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి సూచించారు. మహేందర్ రెడ్డితో మనోహర్ రెడ్డికి ప్రమాదం ఉందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చేందలేదని ఆరోపనులు తగదన్నారు. ప్రోసిడింగ్‌లు తప్పుఅని చేప్పడం సిగ్గు చేట్టన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలిచి చూపిస్తామన్నారు. మహేందర్ రెడ్డి పార్టీ నుండి పోవడమే శుబపరినామం.బిఆర్ఎస్ పార్టీ కన్నతల్లి లాంటి దన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేరే పార్టీ నుండి వచ్చే వ్యక్తులను చేర్చుకోవడం నీచమైన రాజకీయమన్నారు. తాండూరు ప్రజలు మహేందర్ రెడ్డిని క్షమిచబోరన్నారు. బిఆర్ఎస్ పార్టీకి మోసం చేసిన వ్యక్తి తగిన మూల్యం తప్పదన్నారు. ఈ సమావేశంలో ఈ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఉర్దూఘర్ మాజీ చైర్మన్ అబ్దుల్ సలీం, ఇంతియాత్ తదితరులు పాల్గొన్నారు.

ఐటి ఉద్యోగి గంజాయి సరఫరా

అరెస్ట్, 1.5 కిలోల గంజాయి సీజ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 09 (జనం సాక్షి) :

ఐటీ కంపెనీలో ఉద్యోగం వెలగబెడుతూ జల్సా జీవితం, డబ్బుపై వ్యామోహంతో ఏకంగా గంజాయి విక్రయాన్ని ప్రవృత్తిగా మార్చుకున్న వైటి ఉద్యోగి చివరకు కటకటాల పాలైన సంఘటన సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ మేరకు శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్ చెరువు బీరంగూడ ప్రాంతానికి చెందిన అర్జున్ గౌడ్(25) శేరిలింగంపల్లి పరిధి ఓ ఐటీ కంపెనీలో ఐటి ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అయితే లావిష్ లైఫ్, డబ్బుపై ఉన్న వ్యామోహంతో సులువుగా డబ్బు సంపాదించాలని భావించి ఐటి ఉద్యోగులకు, తనకు తెలిసిన వారికి గంజాయిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో నెలరోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ అరకు ప్రాంతానికి వెళ్లి గంజాయిని తీసుకొని వచ్చి ఐటి ఉద్యోగులకు, ఇతరులకు అమ్మడం ప్రారంభించాడు. విశ్వసనీయ సమాచారం మేరకు శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు గురువారం రాత్రి శేరిలింగంపల్లిలోని అర్జున్ గౌడ్ ఇంటివద్ద తనిఖీలను నిర్వహించగా 1.5 కిలోల గంజాయి లభించింది. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు అర్జున్ గౌడ్ ను అరెస్టు చేసి రిమాండ్ తరలించారు.

గంజాయి అమ్మడానికి యత్నిస్తున్న ఇద్దరు అరెస్ట్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 09 (జనం సాక్షి) :

జల్సాలకు, వ్యసనాలకు అలవాటైన యువకులు డబ్బుల కోసం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ అడ్డంగా బుక్కైన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ ఎన్. శ్రీధర్ చెప్పిన వివరాల ప్రకారం..బాదల్ రౌట్(24), మేడ్చల్ జిల్లా మల్లాపూర్ ప్రాంతానికి చెందిన ముమ్మడి విష్ణువర్ధన్ రెడ్డి(19) జల్సా లకు అలవాటు పడి వ్యసనాలకు బానిసై ఖర్చుల నిమిత్తం డబ్బులను సులువుగా సంపాదించుకోవడానికి గంజాయి సరఫరాను ప్రవృత్తిగా ఎంచుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం నల్లగండ్ల పరిధిలో ఎస్ఐ శ్రీధర్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఆటోలో నుండి దిగి పారిపోవడానికి ప్రయత్నిస్తూ ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకోగా వారి వద్ద రెండు పాలిథిన్ బ్యాగులలో 4.1 కిలోల గంజాయి బయటపడింది. దీంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా చేసిన నేరాలు అంగీకరించడంతో శుక్రవారం వారిని న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించారు. కేసు దర్యాప్తును కొనసాగిస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ఆదిభట్ల మున్సిపల్‌లో నెగ్గిన అవిశ్వాసం

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి09 (జనం సాక్షి)

ఆదిభట్ల మున్సిపల్ చైర్ పర్సన్ కొత్త ఆర్థిక గౌడ్, వైస్ చైర్మన్ కోరే కలమ్మ ల పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఛైర్మన్ పదవి కోల్పోయిన కొత్త ఆర్థిక గౌడ్, వైస్ ఛైర్మెన్ పదవి కోల్పోయిన కోరే కలమ్మ మొత్తం 15 మంది కౌన్సిలర్స్ గాను 13 మంది కౌన్సిలర్లు చైర్మన్, వైస్ ఛైర్మెన్‌కు వ్యతిరేకంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అధికారి అనంతరెడ్డి మాట్లాడుతూ ఆదిభట్ల మున్సిపాలిటీలో జరిగిన అవిశ్వాస పరీక్షలో ఉదయం 10:30కు 15 మంది కౌన్సిలర్ల గాను 13 మంది ఏకపక్షంగా చైర్మన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్ పై తీర్మానంలో చేతులెత్తారని, 12:30 నిమిషాలకు కోరె కలమ్మ జంగయ్య పై అవిశ్వాస తీర్మారం నెగ్గడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ప్రొసీడింగ్ బాధ్యతలు నిర్వహించడం జరిగిందని తదుపరి చర్యలు ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదిభట్ల కౌన్సిలర్ మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం విలువలే ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఆదిభట్ల చైర్మన్‌గా ఎన్నిక కావడాన్ని ప్రజలు హర్షించలేదు.. కాబట్టి నేడు అందరూ కౌన్సిలర్లు కూడా అవిశ్వాస తీర్మానంపెట్టినట్టు తెలిపారు. మెజారిటీ ప్రజల అభిప్రాయాన్ని అందరూ గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మెజారిటీ కౌన్సిలర్ల అభిప్రాయం మేరకు చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకోవడం జరుగుతుందని, ఈ సంవత్సరం కాలం పాటు అందరు కౌన్సిలర్లు కూడా కష్టపడి నాలుగు సంవత్సరాల కుంటుపడిన మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అధికారి అనంతరెడ్డి, డిసిపి సునీత రెడ్డితో పాటు అడిషనల్ డిసిపిలు, ఏసిపి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ శ్రీకాంత్, సిఐలు, ఎస్సైలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరువు కబ్జాదారులపై చట్టపరంగా చర్యలు

◆ మూసాపేట్ లోని మైసమ్మ చెరువును పరిశీలించిన బండి రమేష్

◆ మట్టి, బండ్రాలు నింపి కజ్జాకు గురవుతున్న తీరుపై ఆగ్రహం

కూకట్ పల్లి, ఫిబ్రవరి 09 (జనంసాక్షి) :

కూకట్ పల్లి ప్రాంతంలోని చెరువులను పూర్తిగా పూడ్చివేస్తూ కబ్జాకు ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు చెరువులను పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అధికారుల బృందానికి ఆదేశాలు జారీ చేశారు. మూసాపేట పరిధిలోని మైసమ్మ చెరువును మట్టి, బండరాళ్లతో రాత్రికి రాత్రి పూడ్చి వేస్తున్నట్టు సమాచారం అందుకున్న బండి రమేష్ శుక్రవారం రెవిన్యూ, ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి చెరువును పరిశీలించారు. సుమారు నాలుగు ఎకరాల చెరువు స్థలంలో మట్టిని నింపి పూడ్చి వేసినట్లు గుర్తించారు. భారీ ఎత్తున చెరువు కబ్జాకు గురవుతున్న నేపథ్యంలో అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక అధికారులకు తెలియకుండా వందల సంఖ్యలో టిప్పర్ల ద్వారా మట్టి బండరాలను ఎలా నింపుతారని ప్రశ్నించారు. స్థానిక అధికారుల తీరుపై ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. చెరువుల పరిరక్షణకు కఠినంగా వ్యవహరించాలని కోరారు. మైసమ్మ చెరువును కబ్జా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు చెరువులో మట్టి , బండరాలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్థానిక చెరువుల ఆక్రమణపై రెవిన్యూ, ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులు సహకరించకపోతే సమస్యను జిల్లా ఇన్చార్జి మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి తాసిల్దార్ స్వామి, నీటిపారుదల శాఖ ఏ ఈ లక్ష్మి నారాయణ, జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ ఏసిపి మల్లేశ్వర్, అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, కృష్ణ రాజ్ పుత్, సంతోష్, మహమ్మద్ నజీరుద్దీన్, రేష్మ, పాషాచున్ను, తదితరులు పాల్గొన్నారు.

పివికి భారతరత్న అవార్డుపై హర్షం

మల్కాజ్‌గిరి, ఫిబ్రవరి 9(జనం సాక్షి)

తెలుగుజాతి గర్వించదగ్గ నేత తెలంగాణ ముద్దుబిడ్డ రాజకీయ అపార చాణిక్యుడు దివంగత నేత మాజీ ప్రధాని పివీ నరసింహారావు కు కేంద్ర ప్రభుత్వం భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డు ప్రకటించడం గర్వించదగ్గ విషయమనీ మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు రాజనీతిఘ్నుడు, బహుభాషా కోవిదుడు,ఆర్థిక వ్యవస్థ సాధించి అభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు పీవీ నరసింహారావు అని కొనియాడారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

తాండూరు నియోజకవర్గం మొత్తం 243849 ఓటర్లు

నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు

తాండూరు ఫిబ్రవరి 9 (జనం సాక్షి)

ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రాయుధమని నియోజక వర్గ ఎన్నికల నమోదు అధికారి ఆర్డిఓ ఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు.శుక్రవారం తాండూర్ పట్టణం ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్డీవో ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ జనవరి ఒకటి 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులచే నూతన ఓటుకు దరఖాస్తులు తీసుకున్న పిమ్మట ఓటర్ తుది జాబితాను విడుదల చేశామని తెలిపారు. ఇందులో భాగంగానే తాండూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 243849 ఉన్నారని వేల్లడించారు. ఇందులో పురుషులు 118228, స్త్రీలు 125614 మరియు ట్రాన్స్ జెండర్స్:07గురు ఉన్నారని తెలిపారు. ఈ విషయమై మండలాల వారీగా ఓటర్ వివరాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఏవో మహేష్ గౌడ్, తాసిల్దారులు తారా సింగ్, కిషన్, వెంకటస్వామి, మునిరుద్దీన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఈవిఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్‌ను పరిశీలించిన రాష్ట్ర అదనపు ఎలక్ట్రోరల్ ఆఫీసర్ లోకేష్ కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09 (జనం సాక్షి)

పార్లమెంటరీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రాష్ట్ర అదనపు ఎలక్ట్రోరల్ ఆఫీసర్ లోకేష్ కుమార్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ తో కలిసి శుక్రవారం కలెక్టరేట్ లో జరుగుతున్నా ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా ఢిల్లీ నుండి వచ్చిన ఎన్నికల పరిశీలకులు నవీన్ దుద్ది, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ లో జరుగుతున్నా ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈవీఎం, వివి ఫ్యాట్, బ్యాలెట్ బాక్స్‌ల పనితీరును ఈసీఐఎల్ ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా పలు రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎన్నికల పరిశీలకులు కలిశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. హరిప్రియ, తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థి ఖరారుపై సీఎంను కలిసిన కొడిదల రాము

నాగర్ కర్నూల్ ఆర్సీ ఫిబ్రవరి 9(జనంసాక్షి):

నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలని పార్టీకి దరఖాస్తు చేసుకున్న యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడిదల రాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తాను దరఖాస్తు చేసుకున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి మిత్రమండలిలో చురుకుగా పనిచేస్తూ ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం పనిచేసిన రాము యువజన కాంగ్రెస్లో వివిధ బాధ్యతలలో పనిచేసే కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజా క్షేత్రంలో క్షేత్రస్థాయిలోకి వెళ్లి పని చేయండి టికెట్టు అంశం అధిష్టానం చూసుకుంటుందని తెలిపారని కొడిదల రాము వివరించారు. రాబోయే ఎన్నికలలో స్థానికుడైన తనకు టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఏ శక్తులు అడ్డుకోలేవని ఆయన దృష్టికి తీసుకువచ్చినట్లు వివరించారు. లక్షలాది మంది యువత అన్ని వర్గాల సామాజిక ప్రజలు అండగా నిలుస్తామని హామీ ఇస్తున్నారని రాబోయే ఎన్నికల్లో పార్లమెంటు అభ్యర్థిగా విజయం సాధించి ఈ ప్రాంత వాసుడిగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల గుండెల్లో నిలవాలని అప్పుడే విజయం సునాయాసం అవుతుందని అన్నారు. పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో విభజన కాంగ్రెస్ బలోపేతానికి పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా కృషి చేయడం జరిగిందని అన్ని నియోజకవర్గాలలో యువజన కాంగ్రెస్తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఇప్పటికే అన్ని కమిటీలు కూడా తన అభ్యర్థిత్వానికి అండగా నిలుస్తున్నారని వివరించారు.

ఉద్యమ ఫలితం..69జీఓ సాకారం

- ఇది ప్రజలందరి విజయం
- ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగిస్తున్నాం
- కృష్ణ బిగోదావరి నదుల అనుసంధానం చేయాలి
- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

నారాయణపేటబికొడంగల్ ఎత్తిపోతల పథకం అమలుకు నిధులు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయం అని ఇది ఉద్యమ ఫలితం అని అందరూ ప్రజల విజయమని బిజెపి రాష్ట్ర బిజెపి సీనియర్ నేత నాగు రావు నామాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రథగ్ పాండు రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేటలో ,జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2009నుంచి నారాయణపేటబికొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం ఉద్యమాలు చేపట్టామని తెలిపారు. 2008లో ఇంజనీర్ ఫోరం ఎత్తు ప్రాంతంలో ఉన్న నారాయణపేట అప్పటి రెవిన్యూ డివిజన్ సస్యశ్యామలం కావాలంటే ఈ పథకం అమలు చేయాలని నిర్ణయించిన విషయాన్ని అందులో సభ్యుడుగా ఉన్న బండగొండ కృష్ణారెడ్డి ఆనివేదిక అందించి మన ప్రాంతం సస్యశ్యామలం కావాలంటే ఈ పథకం అవస్యమని అందుకోసం పోరాడాలని తెలిపారన్నారు. దాంతో అప్పటి నుంచి ఉద్యమం కొనసాగించామన్నారు. ప్రధానంగా లక్ష ఎకరాలు భూములకు భీమా ప్రాజెక్టుకు కేటాయించిన నికర జలాలు అందిపుచ్చు కోవడం కోసం ఉద్యమం చేపట్టామని అన్నారు. 2014లో అప్పటి గవర్నర్ ఈ పథకం అమలు కోసం ఉద్యమం ఉధృతం చేశామన్నారు. భుత్పూర్ రిజర్వాయర్ నుంచి పాదయాత్ర చేపటామని అన్నారు. ఈ పాదయాత్రలో బిజెపి,కాంగ్రెస్,టిడిపి,వామపక్ష రాష్ట్ర జాతీయ,నేతలు పాల్గొని సంఘీభావం తెలిపారని అన్నారు. అంతేకాకుండా ఈ ప్రాంత రైతులు,ప్రజలు సహకరించి పాలమూరు వరకు పాదయాత్ర చేపట్టామని అన్నారు. ఇందులో బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావు, కే.లక్ష్మణ్, కాంగ్రెస్ జాతీయ నాయకులు ఎస్.జైపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సరాఫ్ కృష్ణ,వామ పక్ష నాయకులు తమ్మినేని వీరభద్రం, పాటు రంగా రావు, అప్పటి ఎమ్మెల్యే నేటి సి ఎం.రేవంత్ రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించి ఉద్యమంలో పాలు పంచుకున్నారు. కానీ గత 10ఏళ్లుగా కొందరి స్వార్థంతో 69జీఓ అటకెక్కింది అన్నారు. ఇది సాధ్యం కాదని ఎగతాళి చేశారని అన్నారు. కానీ సిఎం.రేవంత్ రెడ్డి వాస్తనాన్ని గుర్తించి 69జీఓ అమలుకు 2945 కోట్లు కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయం హర్షణీయం అన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని అందుకు బిజెపి సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ పథకం పూర్తి అయితే పాత నారాయణపేట డివిజన్ లోని మక్తల్, ఉట్కూర్, నారాయణపేట, దామరిగిద్ద, మద్దూరు, కొస్గి, కొడంగల్, బోరాస్ పీట,దనవాడ,కోయిల్ కొండ మండలాలకు లక్ష ఎకరాలకు పైగా సాగునీరు తాగునీరు అందుతుందని అన్నారు. అలాగే గోదావరి కృష్ణ నది అనుసంధానం చేస్తే ఉమ్మడి పాలమూరు జిల్లాలో అదనంగా 34లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని అన్నారు. గోదావరి నీరు వృదాగా సముద్రంలో కలిసి పోతున్నాయని కనీసం వంద టీఎంసీల నీటిని మాత్రమే అనుసంధానం చేస్తే ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఎంతో ఉపయోగం అని అన్నారు. ఆ దిశగా ముఖ్యమంత్రి చొరవ చూపాలని కోరారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలి

అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

నారాయణపేట జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్లోని అదనపు కలెక్టర్ ఛాంబర్లో ఏర్పాటుచేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ 2024-25కు సంబంధించిన బడ్జెట్ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రంథాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్ బాబు 2024-25 కు సంబంధించిన గ్రంథాలయ సంస్థ బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా జిల్లాలోని గడిమున్కన్ పల్లి, కున్సి, గోకుల్ నగర్, మాగనూరు, పంచదేవ్ పాడు, కన్మనూర్, చిన్న జట్రం, ఉందె కోడ్ గ్రామాలలో పౌర పఠన మందిరాలను ఏర్పాటు చేసేందుకు సమావేశంలో నిర్ణయించారు. అలాగే జిల్లాలోని అన్ని గ్రంథాలయాల

లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చివరగా 2024-25 కు సంబంధించిన బడ్జెట్ రూ.57, 46,500 గ్రంథాలయ సంస్థల బడ్జెట్ను ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని,జిల్లా పంచాయతీ మురళి, జిల్లా వయోజన విద్యా శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికలలో జనం సాక్షి దినపత్రిక సర్వే నిజమైంది

- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు
- ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జనం సాక్షి దినపత్రిక ముందంజ

వీపనగండ్ల, ఫిబ్రవరి 09 (జనం సాక్షి).

జనం సాక్షి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 2024ను తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ.. దినపత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేయాలని, అందుకే వార్తదినపత్రికలను ఫోర్త్ ఎస్టేట్గా అభివర్ణిస్తారని అన్నారు. అదేవిధంగా 2023 అసెంబ్లీ ఎన్నికలలో జనం సాక్షి దినపత్రిక జరిపిన సర్వేలో చెప్పినట్టుగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి అసెంబ్లీ సీట్లు వచ్చాయని నిజాయితీతో సర్వే చేసి ధైర్యంగా

సర్వే ఫలితాలను ప్రకటించిన జనం సాక్షి దినపత్రికను మెచ్చుకున్నారు. ఇలాంటి పత్రికలు ప్రజల సమస్యలను రాజకీయ నాయకులు, ప్రజా పతినిధులు, మరియు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజల సమస్యలను తీర్చడంలో పెద్దన్న పాత్ర పోషించాలని అన్నారు. జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తగిన ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు.

మాజీ ప్రధానికి భారత్ రత్న రావడం హర్షించదగ్గ విషయం

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 09 (జనం సాక్షి)

దేశ ఆర్థిక వ్యవస్థలో ఎన్నో కీలక సంస్కరణలు తీసుకువచ్చి ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సంస్కరణలు రూపొందించిన దివంగత మాజీ భారత ప్రధాని పీవీ నరసింహారావుకి దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న అవార్డు లభించడం దేశం గర్వించదగ్గ విషయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 1991 నుంచి 96 వరకు భారత ప్రధానిగా కొనసాగిన ఆయన తెలుగు రాష్ట్రాలలో భారతరత్న పొందిన తొలి వ్యక్తిగా చరిత్రలో నిలిచాడని ఆయన పేర్కొన్నారు. హరిత విప్లవ పితామహుడు వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్కి సైతం భారతరత్న అవార్డు దక్కడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాస్త్రపరంగా ఆహార వృద్ధిలో స్వయం సమృద్ధి సాధించేందుకు స్వామినాథం ఎంతో కృషి చేశారని నూతన వంగడాలను సృష్టించి చరిత్రలో నిలిచిపోయారని ఆయన పేర్కొన్నారు.

మంత్రి పొన్నం అభ్యర్థనపై స్పందించిన కేంద్ర మంత్రి

హుస్నాబాద్, ఫిబ్రవరి 09(జనం సాక్షి)

హుస్నాబాద్ పట్టణంలోనీ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణపై రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ అభ్యర్థన మేరకు కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఎన్నికల సమయంలో హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట అభివృద్ధి కొరకు పాటు పడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీ మేరకు ఎల్లమ్మ చెరువు ప్రాధాన్యతను, చారిత్రాత్మక నేపథ్యాన్ని తెలియ జేస్తూ కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణలో భాగంగా పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేసే సౌకర్యాలతో పాటు ప్రాంత ప్రజల ఇల వేల్పుగా కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా పెరుగాంచిన ఎల్లమ్మ దేవాలయ ప్రతిష్ఠ తను పెంచే విధంగా భక్తుల సౌకర్యార్థం దేవ స్థానంలో పలు వసతులు ఏర్పాటు చేయుటకు నిధులు కేటాయింపు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డికి లేఖ ద్వారా కోరగా మంత్రి అభ్యర్థనపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెంటనే చర్యలు చేపడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్కు లేఖ ద్వారా తెలియజేశారు.

ఆర్థిక సంస్కరణల పితా మహుడు పీవీకి భారత రత్న రావటం గర్వంగా ఉంది

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, ఫిబ్రవరి 09(జనం సాక్షి)

మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారత రత్న రావటం పట్లరాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. పీవీ జాతి మరువ లేని నేత అని, దేశ ఆర్థిక వ్యవస్థకు పివి ఆయువుపట్టుగా నిలిచాడని అన్నారు. పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణల ఫలాలే ప్రస్తుతం దేశం అనుభవిస్తుంది అని అన్నారు. ఏఐ సిసి అధ్యక్షులుగా పీవీ ఉన్నపుడు, ఎన్ఎస్యూఐ అధ్యక్షునిగా పీవిని చాలా సార్లు కలిసిన అనుభవం ఉందని మంత్రి పొన్నం అన్నారు. పీవీ పుట్టిన గడ్డకు హుస్నాబాద్ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని మంత్రి పొన్నం అన్నారు.

పేట-కొడంగల్ ఎత్తిపోతలకు అనుమతుల పట్ల సర్వత్రా హర్షం

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు అందించే జీవో 69 నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం కు పరిపాలన అనుమతులు మంజూరు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. జలసాధన సమితి,బి కే ఎస్ నాయకులు టిడిపి, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా జల సాధన సమితి కన్వీనర్ కె.శ్రీనివాసులు,కో కన్వీనర్ హెచ్ నర్సింహా, వెంకొబా, అనంత రెడ్డి,రంగారెడ్డి, టిడిపి నాయకుడు గోపాల్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు, తెలంగాణ రాష్ట్రం వచ్చి 10 సంవత్సరాల తర్వాత పేట జిల్లా రైతుల భాదలు, కష్టాలు కళ్ళారా చూసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేట జిల్లా రైతులకు దేవుడు మనిషి రూపంలో పంపిన మరో దేవుడుగా వచ్చి ఈ ఎత్తిపోతలను పూర్తి చేయుటకు పరిపాలన అనుమతులు ఇవ్వడం సంతోష దాయకం అన్నారు. ఈ జీవో ద్వారా మక్తల్, నారాయణ పేట మరియు కొడంగల్ అసెంబ్లీల రైతులకు సాగునీరు రావడానికి కృషి చేసిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, చిట్టెం పర్ణిక రెడ్డి, మధుసూధన్ రెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డి ,సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. జల సాధన సమితి ఆధ్వర్యంలో జీవో 69 అమలు కోసం చేసిన పోరాటానికి మద్దతు తెలిపిన అఖిల పక్ష నాయకులకు,వివిధ సంఘాలకు,విద్యార్థి సంఘాల నాయకులకు రైతులకు, కార్మికులకు, కర్షకులకు, మేదావులు, విద్యావంతులకు, ఎలక్ట్రానిక్ ,ప్రింట్ మీడియా సోదరులకు, మిత్రులకు, ఉద్యమానికి సహకరించిన బంధువులకు, కుటుంబసభ్యులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు.

ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచాలి

- ప్రతి ఇంటికి తిరిగి తాగు నీటి సమస్యను తెలుసుకోవాలి
- పారిశుధ్యం, చెత్త సేకరణ పకడ్బందీగా జరగాలి
- 100 కమర్షియల్ ప్రాపర్టీ ట్యాక్స్ భవనాలను గుర్తించి పునఃపరిశీలన చేసి నివేదిక ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 09 (జనం సాక్షి)

వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్లో ఉన్న ఆస్తి పన్ను, వాణిజ్య, నివాస వసూళ్లను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి వనపర్తి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణంలో ఇప్పటివరకు కేవలం 27 శాతం మాత్రమే పన్ను వసూళ్లు జరిగాయని మార్చి గడువు లోగా వంద శాతం పన్ను వసూలు కు బృందాలను ఏర్పాటు చేసి వేగంగా పన్ను వసూళ్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. కమర్షియల్ ప్రాపర్టీ లకు సంబంధించి బిల్లులు వసూలు చేయడానికి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. 100 కమర్షియల్ ప్రాపర్టీలను గుర్తించి వాటిని పునఃపరిశీలన చేయాలని ప్రతి ప్రాపర్టీకి సంబంధించి పరిశీలిస్తున్న ఫోటోలు, వీడియోలు గ్రూపులో పెట్టాలని వాటికి సంబంధించిన నివేదికను ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఇందుకు మున్సిపల్ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి తాగు నీటి సమస్య ఏమైనా ఉందా అని తెలుసుకొని వాటిని పరిష్కరించటంతో పాటు అట్టి నివేదికను ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. తాగునీటి సరఫరాపై తాను, అదనపు కలెక్టర్ నివాస ప్రాంతాల్లో అక్కడక్కడ పర్యటించి పరిశీలిస్తామని సమస్యలు ఉన్నట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తాగునీటి సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కారం చేయాలనీ తెలిపారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్లో భాగంగా అధికారులు వార్డుల్లో తిరిగి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు.

అగ్రిగోల్డ్ లే-అవుట్ సంస్థకి నోటీసులు

వనపర్తి పట్టణ శివారులో నిబంధనలకు విరుద్ధంగా లే-అవుట్ వేసి ప్లాట్లు విక్రయించిన అగ్రిగోల్డ్ సంస్థకు లీగల్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 7 రోజుల్లో వివరణ ఇవ్వకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వనపర్తిలో ఏర్పాటు చేసిన అన్ని లే-అవుట్లను పరిశీలించాలని గ్రామ పంచాయతీ లేఅవుట్ అయిన లేదా మున్సిపల్ లేఅవుట్ అయిన నిబంధనల మేరకు వెంచర్లో 10 శాతం ల్యాండ్ రిజిస్ట్రేషన్ గ్రామ పంచాయితీ లేదా మున్సిపాలిటీ పేరున చేసారా లేదా పరిశీలించాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ఏఈలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలు అధైర్యపడవద్దు

- భవిష్యత్తు మనదే, గ్రామస్తాయి నుండి పార్టీనీ సంస్థాగతంగా బలోపేతం చేస్తాం
- కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటా
- అభివృద్ధి చేసినప్పటికీ ఓటమి చెందడం బాధ కలిగించింది
- బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వొడితల

హుస్నాబాద్, ఫిబ్రవరి 09(జనం సాక్షి)

పార్టీ కార్యకర్తలు అదైర్యపడవద్దు అనీ,కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటా అనీ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండల పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ..పార్టీ కార్యకర్తలు అధైర్య పడకుండా, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటా అని హామీ ఇచ్చారు. అభివృద్ధి చేసినప్పటికీ ఓటమి చెందడం బాధ

కలిగించిందనీ, భవిష్యత్తు మనదే,గ్రామస్తాయు నుండి పార్టీనీ సంస్థాగతంగా బలోపేతం చేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన పార్టీ ముఖ్యులు మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ని గెలిపించుకోవాలనీ పిలుపునిచ్చారు. బహుభాష కోవిదులు దేశం గర్వించదగ్గ నేత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కి కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పివికి భారతరత్న అవార్డుపై హర్షం

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 09 (జనం సాక్షి)

తెలుగుజాతి గర్వించదగ్గ నేత తెలంగాణ ముద్దుబిడ్డ రాజకీయ అపార చాణిక్యుడు దివంగత నేత మాజీ ప్రధాని పివీ నరసింహారావు కి నేడు కేంద్ర ప్రభుత్వం భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డు ప్రకటించడం గర్వించదగ్గ విషయమని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక సంస్కరణలు పితామహుడు రాజనీతిఘ్నుడు, బహుభాషా

కోవిదుడు, ఆర్థిక వ్యవస్థ సాధించి అభివృద్ధికి బాటలు వేశారు. అత్యున్నత పౌర పురస్కారం దక్కడం యువత తెలంగాణ జాతి గర్వించ దగ్గ క్షణమని తెలుగుజాతికి భారతరత్న దక్కడం ఇదే తొలిసారి కాబట్టి హర్షం వ్యక్తం చేశారు.

వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 09 (జనం సాక్షి)

వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో కానీ మున్సిపాలిటీలో కానీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపిఒలు, మిషన్ భగీరథ అధికారులతో వేసవిలో తాగు నీటి సమస్య, మహాలక్ష్మి పథకం ఆన్లైన్ అప్లోడ్, ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలపై వెబెక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వేసవిలో గ్రామాల్లో, పట్టణాల్లో తాగు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. హాబిటేశన్ వారీగా తాగు నీటి డిమాండ్ ఎంత, సప్లై ఎంత ఉందో రికార్డు చేయాలని సూచించారు. డిమాండుకు తగ్గ సప్లై లేకుంటే స్థానిక బోర్లు లేదా ఇతర వసతుల నుండి ఏ విధంగా నీరు సరఫరా చేయొచ్చు అనేది ప్రణాళిక చేసుకోవాలని తెలిపారు. మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకులను నెలలో 3 సార్లు శుభ్రం చేయాలని, శుభ్రం చేసినప్పుడు రిజిష్టర్లో నమోదు చేసి సాక్షులతో సంతకాలు చేయించాలని తెలియజేశారు. ప్రతి నెల 1,11,21వ తేదీలలో ట్యాంక్ శుభ్రం చేయాల్సి ఉంటుందన్నారు. తాగు నీటి శుభ్రతకు మూడు నెలలకు సరిపడా బ్లీచింగ్, లైమ్ కొనుగోలు చేసి మోతాదు ప్రకారం వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఒ సురేష్, మిషన్ భగీరథ ఎస్. ఈ. జగన్మోహన్ రెడ్డి, ఈఈ మేఘా రెడ్డి, డి.ఆర్డీవో పిడి. నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ఎంపీడీవోకు, ఎంపిఒలు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పివికి భారతరత్న అవార్డు పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే యశస్వి రెడ్డి

పాలకుర్తి, ఫిబ్రవరి 09 (జనంసాక్షి) : భారత మాజీ ప్రధాని, బహుభాషా కోవిదుడు, మన తెలంగాణ బిడ్డ పివి నరసింహారావు కు భారత రత్న అవార్డు ప్రకటించడం పట్ల పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న అవార్డు ప్రకటించడం భారత ప్రజలు, తెలంగాణ ప్రజలు గర్విస్తున్నారని తెలిపారు. పీవీ మన దేశానికి ఠీవి గా నిలిచారని, పి వీ ఆర్థిక సంస్కరాన్ని మన దేశ ప్రగతికి పునాదులుగా నిలిచాయని అన్నారు. పీవీ నరసింహారావు నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచాడన్నారు. పీవీ నరసింహారావ ఆదర్శంగా తీసుకొని పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. పి వీ నరసింహారావుకు భారతరత్న అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి పాలకుర్తి నియోజకవర్గ ప్రజల తరపున శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రచ్చ

ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతూ..మహిళల పట్ల అవమానం

బిఆర్ఎస్ తీరుపై అసెంబ్లీలో మండిపడ్డ మంత్రులు

బెంజ్ కార్లలో తిరుగుతూ..ఆటోలో వచ్చి డ్రామాలు

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ తీరుపై పొన్నం, సీతక్కల ఆగ్రహం

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి): బిఆర్ఎస్ నాయకులను అసెంబ్లీలో మంత్రులు ఏకి పారేశారు. ఆర్టీసీపై వారు చేసిన నిర్వాకాన్ని ఎండగట్టారు. తెలంగాణ అసెంబ్లీలో ఆసక్తికర చర్చ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఫ్రీ బస్సు జర్నీ ఇవ్వటం వల్ల.. ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారంటూ ప్రస్తావించారు.. ఈ వ్యాఖ్యలపై మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలు తీవ్రంగా స్పందించారు. ఇంకా అధికారంలో ఉన్నా మన్న భావనలో చేస్తున్న వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు ఇంకా అధికారంలో ఉన్నామని.. తాము ఏం చెబితే అది వినాలనే భ్రమలో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు విమర్శలు చేశారు. గవర్నర్ ప్రసంగంపై దన్యవాద తీర్మానంలో భాగంగా బిఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత ఇప్పటి వరకు 15 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. 535 కోట్ల విలువ గల బస్ ఫెయిర్స్‌ని ప్రభుత్వం చెల్లించింద న్నారు. ఆటో డ్రైవర్లకు నెలకి 15000 ఇవ్వాలని హరీష్ రావు అంటున్నారని.. మరి మీ హయాంలో ఎందుకు ఇవ్వలేదని పొన్నం ప్రశ్నించారు. సభని తప్పుదోవ పట్టించే విధంగా 21 మంది ఆత్మహత్య చేసుకున్నారని అంటున్నారని.. అసలు ఆటో డ్రైవర్లను ఆత్మహత్య చేసుకునేలా మీరే ప్రేరేపిస్తున్నారని పొన్నం దుయ్యబట్టారు. బస్సులు ప్రయాణికుల దగ్గరకు వెళ్లడం లేదని.. ప్రయాణికులే బస్సుల దగ్గరకు ఆటోల ద్వారా వస్తున్నారన్నారు. అక్క చెల్లెళ్లకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే మీకు ఎందుకు ఈర్ష్య అని ప్రశ్నించారు. 'వాళ్ళకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించవద్దా? మీరు వ్యతిరేకిస్తున్నారా? గతంలో మీరు ఎపుడైనా ఆటోల్లో ప్రయాణం చేశారా?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఆటో డ్రైవర్లను పట్టించు కోవడం లేదన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లలో ఆర్టీసీ కార్మికులను, సిబ్బందిని ఆగం చేశారని ధ్వజమెత్తారు.. ఆటో డ్రైవర్లను బీఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఆటో కార్మికులు తెలంగాణ బిడ్డలని చెప్పారు. ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తా మన్నారు. ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ అన్యాయం చేయదన్నారు. ధైర్యం ఉంటే మహిళలకు ఫ్రీ జర్నీ వద్దా..లేదా అన్నది బీఆర్ఎస్ నేతలు చెప్పాలని మంత్రి పొన్నం సవాల్ విసిరారు. 21 మంది ఆత్మహత్య చేసు కున్నారని.. బీఆర్ఎస్ నేతలు సభను తప్పుదోవపట్టిస్తున్నారని ధ్వజ మెత్తారు. బెంజ్ కార్ల తిరిగినోళు ...ఇవాళ ఆటోలో వస్తూ అవమానిస్తు న్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎప్పుడైనా ఆటోడ్రైవర్లను ఆదుకుందా అని ప్రశ్నించారు. పేద మహిళలు ప్రయాణించేది ఆర్టీసీ బస్సుల్లోనే అని.. అలాంటి పేద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితం ప్రయాణం కల్పిస్తే.. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎందుకు ఏడుస్తున్నారని ప్రశ్నించారామె. మహిళలకు ఫ్రీ బస్సు ఉండాలా.. వద్దా అనే విషయంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు క్లారిటీ ఇవ్వాలని.. పేద మహిళలకు ఎందుకు ఫ్రీ బస్సు జర్నీ వద్దని ఎందుకు అంటున్నారో చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచి.. ప్రయాణికులపై భారం వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. రైతు బంధు పేరుతో ధనవంతులకు డబ్బులు వేసిన చరిత్ర మీదని.. పేద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నారు. పేదలకు ఉచిత ప్రయాణం వద్దని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో డిమాండ్ చేయటం ఏంటని మంత్రి సీతక్క నిలదీశారు. ఇకపోతే ఎమ్మెల్సీ కవిత,మాజీ మంత్రి జగదీష్ రెడ్డి యాదాద్రిని అడ్డాగా మార్చుకుని.. దోచుకున్నారని ధ్వజమెత్తారు ప్రభుత్వ విప్ బీర్ల ఐర్లయ్య. అభివృద్ధి పేరుతో 50 శాతం నిధులు మళ్లించుకున్నారని ఆరోపించారు. యాదాద్రి అభివృద్ధి పేరుతో 500 మందిని రోడ్డున పడేశారు.. అందులో 15 కుటుం బాలు చనిపోయాయని చెప్పారు. వేల కోట్లతో యాదాద్రిని నిర్మించి.. కనీస సౌలతులు లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్ల గురించి బీఆర్ఎస్ కు మాట్లాడే అర్హత లేదన్నారు. ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలంటున్న బీఆర్ఎస్ నేతలు వాళ్ల హయాంలో యాదాద్రిపైకి ఆటోలను అనుమతివ్వ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతిచ్చామని చెప్పారు. కనీస వసతులు కల్పిస్తున్నామని చెప్పారు.

సీసీటీవీ నిఘా నేత్రంలో మేడారం..

- **జాతర లో నేరాలను కట్టడి చేసే లక్ష్యంతో 500 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు**
- **500 మంది సిసిఎస్,స్పెషల్ బ్రాంచ్ అధికారులతో ప్రత్యేక నిఘా బృందం ఏర్పాటు**
- **మేడారం జాతరను అందరి అధికారుల సమన్వయంతో జాతర ను ఘనంగా జరిపిద్దాం**
- **మల్టీ జోన్ ఐజి తరుణ్ జోషి..**

ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 09 (జనంసాక్షి): శుక్రవారం రోజున మేడారం నందు హరిత కాకతీయలో నోడల్ అధికారుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్టీ జోన్ ఐజి తరుణ్ జోషి జాతర ఏర్పాట్ల పై నోడల్ అధికారులతో గత జాతరలో ఎదురైన సవాళ్లు వాటి పరిష్కారాల దిశగా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐజి గారు మాట్లాడుతూ డ్యూటీ పాయింట్లలో పాటించ వలసిన జాగ్రత్తలు వివరిస్తూ భక్తులతో ఓపికగా వ్యవహరించాలని సూచించారు. మేడారం జాతరలో ట్రాఫిక్ నిర్వహణ ఛాలెంజింగ్ గా ఉంటుందని ఈసారి జాతరకు కోటి యాభై లక్షల మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉన్నందున సుమారుగా 5లక్షల వాహనాలు వచ్చే అవకాశం ఉందని దానికి అనుగుణంగా పార్కింగ్ స్థలాలను పెంచుకోవడం జరిగిందని క్రమ పద్ధతిలో వాహనాలను పార్కింగ్ స్థలాలకు మళ్ళించ గలిగితే పార్కింగ్ స్థలాలను పూర్తి సామర్థ్యం నింపుకోగలిగితే ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా విజయవంతంగా నిర్వహించ గలుగుతామని తెలియచేసారు.100 కు పైగా ద్విచక్ర వాహనాలతో ట్రాఫిక్ క్లియరెన్స్ లో భాగంగా పెట్టడం జరిగిందని అనుకోని విధంగా ఎక్కడైనా యాక్సిడెంట్ ఏర్పడితే అంబులెన్స్ లేదా పోలీసు వాహనాలలో వారిని వెంటనే ఆస్పత్రికి తరలించాలని లేనియెడల రోడ్డుపై ట్రాఫిక్ రద్దీకి అవకాశం ఉంటుందని, ట్రాఫిక్,పార్కింగ్ స్థలాలు మరియు గద్దెల వద్ద పుషింగ్ పార్టీల పాత్ర కీలకంగా ఉంటుందని క్యూలైన్ వద్ద భక్తులు ఎక్కువ సేపు వేచి ఉండకుండా త్వరగా కదిలేలా పుషింగ్ పార్టీ లను నియమించామని మేడారం మొత్తం 500 సీసీటీవీ కెమెరాల నిఘా నేత్రంలో ఉంటుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్టు తెలియచేసారు. నూతనంగా నిర్మించబడిన కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ సెంటర్ నుండి పర్యవేక్షించడం జరుగుతుంది. జిల్లా ఎస్పి డా. శబరిష్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం అమలులో ఉన్నందున పెద్ద మొత్తంలో మహిళ భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున మహిళల వద్ద ఉన్న విలువైన వస్తువులు చోరీ అయ్యే అవకాశం ఉన్నందున 500 మందిని సిసిఎస్ స్పెషల్ బ్రాంచ్ నుండి కేటాయించడం జరిగిందని ఈవ్ టీజింగ్ వంటి సమస్యలు తలెత్తకుండా షీ టీం, %ూనుఖ% ఎహెచ్టియు అంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నుండి మహిళా సిబ్బందిని కేటాయించడం జరిగిందని సమయపాలనతో విధులు నిర్వహిస్తే క్రౌడ్ కంట్రోల్ చేయగలుగుతామని సిబ్బందికి వివరించారు.డ్యూటీ పాయింట్ వద్ద ఇతర డిపార్ట్మెంట్ల అధికారులతో సమన్వయంతో పని చేయాలని కోరుతూ సమ్మక్క సారక్క జాతరలో పోలీస్ పాత్ర అనిర్వచ నీయమైనదని జాతరను విజయవంతంగా నిర్వహించి పోలీస్ శాఖకు మరింత మంచి పేరును తీసుకురావాలని కోరుతూ మన జాతరను దేశం గర్వించదగ్గ రీతిలో జరుపుకోవాల్సిన బాధ్యత మన మీదనే భక్తులు పోలీసులకు సహకరిం చాలని ఎస్పి కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్పి ములుగు డా. శబరిష్,ఎస్పి వికారాబాద్ కోటిరెడ్డి,ఎస్పి భూపాలపల్లి కిరణ్ ఖారే,ఓఎస్డి ములుగు అశోక్ కుమార్,ఏఎస్పి ఏటూరు నాగారం సంకీర్త్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

భారత దేశ కీర్తిని దశ దిశలా చాటిన పివి

మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మి కాంతారావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

భీమదేవరపల్లి ఫిబ్రవరి 09 (జనంసాక్షి) : పీవీకి భారతరత్న పట్ల హర్ష వ్యక్తం చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మి కాంతారావు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు భారత దేశ కీర్తి ప్రతిష్టలను ఉన్నత స్థాయికి చేర్చారని మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మి కాంతారావు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ అన్నారు. భారత ప్రభుత్వం పీవీ నరసింహారావు కు భారతరత్న ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పీవీ బహుభాషా కోవిదుడని, గొప్ప పరిపాలన దక్షుడని శాసనసభ్యునిగా, పార్లమెంటు సభ్యునిగా ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా ప్రధానమంత్రిగా ఎన్నో పదవులను నిర్వహించాలని పదవులకు వన్నె తెచ్చారని, మచ్చలేని జీవితాన్ని గడిపారని ప్రశంసించారు. నాడు మైనారిటీ ప్రభుత్వాన్ని ఐదేళ్లపాటు నడిపి తన రాజకీయ చాణక్యత ప్రదర్శించారని అన్నారు. నాడు అప్పుల ఊబిలో కూరుకుపోయిన భారతదేశాన్ని తన ఆర్థిక సంస్కరణలతో అభివృద్ధి విషయంలో పరుగులు పెట్టించారని, నాడు పీవీ తీసుకున్న నిర్ణయాల వల్లనే నేడు అభివృద్ధి సాధ్యం అవుతోందని గుర్తు చేసుకున్నారు. పీవీ తీసుకున్న నిర్ణయాల ఫలితంగా నేడు భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి విషయంలో దూసుకు పోతోందని, సరళీకృత ఆర్థిక విధానాలు ప్రవేశ పెట్టడం ద్వారా పారిశ్రామిక రంగంలో ఎన్నో పెట్టుబడులు వచ్చాయని, తద్వారా కోట్లాదిమందికి ఉపాధి అవకాశాలు వచ్చాయని అన్నారు. పివి లేని ఆధునిక భారతదేశాన్ని మనం ఊహించుకోలేమని పేర్కొన్నారు. పివి కి తమ కుటుంబంతో ఎంతో అనుబంధం ఉందని, ఆయన స్వగ్రామం భీమదేవరపల్లి మండలం వంగర నాడు హుజురాబాద్, నేడు హుస్నాబాద్ నియోజకవర్గం లో ఉండడం, పీవీ మన ప్రాంత ముద్దుబిడ్డ కావడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఇది మొత్తం ప్రపంచమే గర్వించదగ్గ నేత అని కొనియాడారు. పీవీకి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

జాతర నిర్వహణలో రాజకీయ జోక్యం తగదు

- **పాత పద్ధతిలోనే జాతర కమిటీతో నిర్వహణకు ఎండోమెంట్ అధికారుల గ్రీన్ సిగ్నల్..**
- **జాతర నిర్వహణ పూర్తయిన తర్వాతనే కొత్త కమిటీని ప్రకటిస్తాం..**
- **ఎండోమెంట్ అధికారులు..**

చిట్యాల /మొగుళ్లపల్లి ఫిబ్రవరి 9 (జనంసాక్షి): మండలంలోని మొగుళ్ళ పల్లి-ముల్కలపల్లి గ్రామాల మధ్యన రెండు గ్రామాలకు చెందిన ప్రజలు కొంత భూమిని శ్రీ సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతరకు కేటాయించి..1977లో రెండు గ్రామాలకు చెందిన ప్రజలు కొన్ని డబ్బులు చందాల రూపకంగా వేసుకొని, అందులో సభ్యత్వ రుసుం పొంది..రెండు గ్రామాలలో సభ్యత్వం పొందిన జాతర నిర్వహణ కమిటీ సభ్యులు ఒక ఒప్పందం చేసుకున్నారు. అప్పటినుండి ఒక మారు చైర్మన్ పదవి మొగుళ్ళ పల్లికి వస్తే,మరో మారు ముల్కలపల్లి గ్రామస్తులకు ఇచ్చుటకు అంగీకారం చేసుకున్నారు. అప్పటినుండి జాతర నిర్వహణలో ఏలాంటి లోటుపాటులు లేకుండా..రాజకీయ ప్రమేయం లేకుండానే జాతర నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించేవారు. అందులో పార్టీల కతీతంగా అందరూ సమన్వయంతో జాతర కమిటీకి సహకరించేవారు. కానీ ఈనెల 21, 22, 23న నిర్వహించే మినీ మేడారం జాతరకు రాజకీయ గ్రహణం పట్టుకుంది. దీంతో జాతర కమిటీ ఏర్పాటులో రాజకీయ నాయకులు వర్సెస్ జాతర కమిటీ డైరెక్టర్లు అనే రీతిన కమిటీలు ఏర్పడడంతో..వనదేవతలైన సమ్మక్క-సారలమ్మ జాతరను ఏ కమిటీ నిర్వహిస్తుందోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రాజకీయ జోక్యం లేనప్పుడే జాతరను ఒక మహా ఉత్సవంల నిర్వహించే వారని, ఇప్పుడు రాజకీయ నాయకులు జోక్యం చేసుకోవడంతో జాతర నిర్వహణ సజావుగా సాగేనా..? అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో రంగప్రవేశం చేసిన ఎండోమెంట్ అధికారులు జాతర నిర్వహణ లో రాజకీయ జోక్యం తగదని, రాజకీయ జోక్యంతో జాతర నిర్వహణ సజావుగా సాగక ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, పాత పద్ధతిలోనే జాతర కమిటీతో నిర్వహణకు ఎండోమెంట్ అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే జాతర నూతన కమిటీకి ఐదుగురు సభ్యులతో ఏర్పాటుకు ఈనెల 8న నోటిఫికేషన్ జారీ చేశారు. నోటిఫికేషన్ జారీ అయినప్పటినుండి ఫిబ్రవరి 28 వరకు అర్హులైన వారు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవచ్చాన్నారు. కాగా కొత్త కమిటీ ఏర్పాటు సమయానికి జాతర నిర్వహణ సమయం ముగిస్తుంది. కాబట్టి ఈ ఏడాది పాత కమిటీ పద్ధతిలోనే జాతర కమిటీని ఏర్పాటు చేసుకొని యథావిధిగా జాతరను కొనసాగించుకోవాలని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో ఈ ఏడాది కూడా పాత పద్ధతిలోనే శ్రీ సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతర కొనసాగించే అవకాశం ఉంది.

పి.వి కి భారతరత్న..

తొలి తెలుగు భారతరత్న పీవీ నరసింహారావు..

భీమదేవరపల్లి ఫిబ్రవరి 09 (జనంసాక్షి): భారతరత్న మాజీ ప్రధాని పివి నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో పీవీ నరసింహారావు సహగృహం నందు కాంగ్రెస్ నాయకులు వివిధ రాజకీయ నాయకులు ప్రజలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ టీడీ బహుభాషా కోవిదుడు అని గొప్ప పరిపాలన దాక్షుడని శాసనసభ్యునిగా పార్లమెంటు సభ్యునిగా ముఖ్యమంత్రిగా కేంద్ర మంత్రిగా ప్రధానమంత్రిగా ఎన్నో పదవులు సక్రమంగా నిర్వహించారని కొనియాడారు.

పి.వి. జీవిత ప్రస్థానం

భారతదేశ రాజకీయ చరిత్రలో మేరునగధీరుడు... తెలంగాణ పల్లెలో పుట్టి ఢిల్లీ పీఠాన్ని అధిరోహించిన రాజకీయ దురంధరుడు. ముఖ్యమంత్రిగా భూ సంస్కరణలు, ప్రధానమంత్రిగా ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి... చరిత్ర సృష్టించిన పాలనాధక్షుడు. అపరచాణక్యుడు, ఆధునికుల్లో ఆధునికుడు, పదవులకే అలంకారంగా నిలిచిన ప్రతిభాశాలి. కష్టాలకు తలవంచని ధీశాలి, సాంకేతిక విప్లవాన్ని స్వాగతించిన దార్శనికుడు, సాహితీ సంపన్నుడు, దేశానికి ముద్దుబిడ్డ పి.వి. నరసింహారావు,

బాల్యం-విద్యాభ్యాసం

పి.వి. నరసింహరావు పూర్తి పేరు పాములపర్తి వెంకట నరసింహారావు. కరీంనగర్ జిల్లా వంగర గ్రామానికి చెందిన రుక్మాబాయమ్మ, సీతారామారావుకు పి.వి. 1921 జూన్ 28న జన్మించారు. పి.వి. నరసింహరావు వరంగల్ జిల్లా లక్నేపల్లిలో అమ్మమ్మ ఇంటిలో జన్మించారు. చిన్నతనంలోనే వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు గారికి దత్తత వెళ్లారు. వంగరలో ప్రాథమిక విద్యను, హన్మకొండలో ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించారు. 1937లో ఇంటర్మీడియట్ చదివే రోజుల్లో వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నందుకు నిజాం సర్కారు పి.వి.తో పాటు 300 మంది విద్యార్థులపై నిజాం రాజ్యంలో విద్యార్జన చేయకుండా నిషేధం విధించింది. అనంతరం మహారాష్ట్రలోని పూణేలోని ఫెర్గూసన్ కళాశాలలో పి.వి. బీఎస్సీ పూర్తి చేశారు.

ఉద్యోగం తిరస్కరణ

పి.వి. నాగపూర్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించి... స్వర్ణపతకం అందుకున్నారు. నాగపూర్ విశ్వవిద్యాలయంలో న్యాయవాద విద్యలో సర్వ ప్రథమునికి జ్యుడిషియల్ సర్వీస్లో నేరుగా ఉద్యోగం ఇచ్చే పద్ధతి ఉండేది. పి.వి.కి ఆ ఉద్యోగం ఇవ్వజూపగా ఆంగ్లేయుల ప్రభుత్వంలో పని చేయడం ఇష్టం లేక తిరస్కరించారు. విద్యాభ్యాసం పూర్తయిన తరువాత హైదరాబాద్లో బూర్గుల రామకృష్ణారావు వద్ద జూనియర్ లాయర్ న్యాయవాద వృత్తి చేపట్టారు. అదే సమయంలో స్వామి రామనందా తీర్థతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా నిజం వ్యతిరేక పోరాటంలో అలాగే క్యుట్ ఇండియా ఉద్యమాలోను పాల్గొన్నారు. నైజం పాలన పతనమే లక్ష్యంగా 1947 44 మధ్య స్వామి రామానంద తీర్థ నడిపిన చాందా క్యాంప్ లో క్రియాశీలంగా వ్యవహరించారు.

రాజకీయ జీవితారంభం... త్రిపురలజి

1939లో త్రిపురలో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశానికి పి.వి హాజరయ్యారు. 19 51 లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యుడు అయ్యారు. ఎస్ బి చవాన్ వీరేంద్ర పటీల్. పీ.వీ నరసింహారావు. రామానంద తీర్థ శిష్యులు. స్వామీజీ సన్నాసం స్వీకరించినందున రాష్ట్ర రాజకీయాల్లో ఈ గ్రూపును గోసాయి గ్రూప్ అని పేర్కొన్నవారు. 19 52 లో గోల్కొండ సమీపంలో జరిగిన జాతీయ కాంగ్రెస్ సభల నిర్వహణలో ముఖ్య పాత్ర పోషించారు అదే ఏడాది జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికలు కరీంనగర్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి విజయం సాధించారు పీవీ నరసింహారావు 1956 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా 1956 నుంచి 1962 వరకు ఉపాధ్యక్షుడిగా పని చేశారు ముల్కనూర్ సహకార బ్యాంక్ ఉపాధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. 1952,ఎన్నికల్లో ఓటమితో క్రియాశీల రాజకీయ జీవిత ప్రారంభించిన పి.వి 1957 లో మంథని నుంచి రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. మంథని నుంచి 19 57 ,1962,1967,1972లో వరుసగా నాలుగు సార్లు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు తొలిసారి ఎమ్మెల్యే గానే శాసనసభలో పివి అందరి దృష్టిని ఆకర్షించారు నీలం సంజీవరెడ్డి,కాసు బ్రహ్మానందం రెడ్డి, మంత్రి వర్గాల్లో న్యాయ సమాచార ఆరోగ్య దేవాదాయ విద్య శాఖలకు మంత్రిగా వ్యవహరించారు 1964 నుంచి 67 వరకు అధికార భాష సంఘ సభ్యునిగా పనిచేశారు. 19 71 నుంచి 19 73 వరకు ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు నిర్వహించారు.

గ్రామీణా భివృద్ధి..

ఆది 1944 నాటి కాలం నాగపూర్ లో విద్య భ్యాసం పూర్తి చేసుకుని పి.వి స్వగ్రామం వంగర కు వచ్చారు. దాదాపు ఏడాది పాటు గ్రామంలోనే ఉన్నారు. ఊరిలో ఉన్నప్పుడు గ్రామీణ వ్యవస్థను క్షుణంగా పరిశీలించారు. గ్రామీణ స్వరూపం పై అధ్యయనం చేశారు గ్రామాలు భివృద్ధి చెందాలంటే సమూల మార్పుల అవసరమనే అభిప్రాయానికి అప్పుడే వచ్చారు. భూ సంస్కరణలకు కూడా అప్పుడే ఆలోచన బీజం పడినట్టు భావించవచ్చు గ్రామ భివృద్ధి అంటే ఏదో ఒక రంగంలో అభివృద్ధి చెందడం కాదని పీవీ విశ్వసించే వారు గ్రామాల అభివృద్ధి కి దోహదం చేసే విధంగా అంశాల్ని శాఖల భాగ్య స్వామాన్ని సునిశిత పరిశీలనతో స్పష్టంగా వివరించారు గ్రామాల అభివృద్ధి అంటే స్వచ్ఛ మైన తాగునీరు ప్రాథమిక విద్య ఆరోగ్యం చేతి వృత్తులపై ఆధారపడిన వారికి ఉపాధి పశు సవర్ధకం పౌల్ట్రీ చిన్న సూక్ష్మ పరి శ్రమల అభివృద్ధి అని పి వి విశ్వసించేవారు.

భూసంస్కరణలు..

పీవీ నరసింహారావు పెద్ద భూస్వామ్య కుటుంబానికి చెందిన వారైనా భూసంస్కరణలు చేపట్టి పేదల పక్షపతిగా నిలిచారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 1972లో భూ సంస్కరణల చట్టం తీసుకొచ్చారు అందరికీ భూమి లక్ష్యంగా గరిష్ట భూ పరిమితి చట్టం అమలు చేశారు పి. వి హయంలో 29 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారు భూ సంస్కరణల పట్ల భూసాములు కన్నెర్ర చేసి తన అధికార పీఠాన్ని కదిలించారు కానీ పీవీ దేనికి జంక లేదు అనుకున్నది సాధించారు భూ సంస్కరణ కోసం సీఎం పదవిలే తృణ ప్రా యంగా త్యజించారు. తెలంగాణలో ప్రస్తుతం 93% మంది సన్నకారు రైతులు న్నారంటే అన్నాడు టీవీ చేపట్టిన భూసంస్కారాల ఫలితమేనని చెప్పొచ్చు.

జాతీయ రాజకీయాల్లో పీవీ. .

ముఖ్యమంత్రిగా పదవి నుంచి వైదొలిగిన తర్వాత 1974లో పివి నరసింహారావు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నియమితు లయ్యారు. 1977 ,1980లలో రెండు వర్యాయాలు హనుమకొండ నుంచి లోకసభకు ఎన్నికయ్యారు. 1984లో 1989లో మహారాష్ట్రలోని రాం టెక్ నుంచి ఎన్నికయ్యారు. 1978లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్గా పని చేశారు 1980లో 1984,89,91,లో కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను టీవీ రూపొందించారు. ఇంద్ర గాంధీ క్యాబినెట్ లో టీవీ విదేశాంగ శాఖ మంత్రిగా పని చేశారు ప్రతి దేశంతో భారత్ స్నేహబంధం బలపడేందుకు కృషి చేశారు.1984 లో కేంద్ర హోం మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు ఇంద్ర గాంధీ మరణ నంతరం రాజీవ్ గాంధీని ప్రధానిగా చేయడంలో ముఖ్య పాత్ర వహించారు అదే ఏడాది జరిగిన లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది రాజీవ్ మంత్రివర్గంలో పీవీ రక్షణశాఖ మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రిగా పనిచేశారు.1986లో నూతన విద్య విధానం ప్రవేశం పెట్టారు నవోదయ విద్యాలయాలకు మది పలికారు రాజీవ్ గాంధీ మరణం తర్వాత పివి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయ్యారు 1991 జూన్ 21న ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు ప్రధానమంత్రి అయిన తర్వాత 1991లో నంద్యాల నుంచి పోటీ చేసి విజయం సాధించారు.1996లో నంద్యాల బరంపురం నియోజవర్గాల నుంచి పోటీ చేసి రెండు చోట్ల గెలుపొందారు నంద్యాల స్థానాన్ని వదులుకొని బరంపురం నుంచి ప్రాతినిధ్యం వహించారు 1998లో న్ను బరంపురంలో మరోసారి

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
10 ఫిబ్రవరి 2024

మోటుమర్రి – విష్ణుపురం మధ్య డబుల్ లైన్
మోటుమర్రి వద్ద రైల్ ఓవర్ రైల్‌కు ఆమోదం

- ఈ ప్రాజెక్టు రూ.1,746.20 కోట్ల . అంచనా వ్యయం
- ఈ ప్రాజెక్ట్ వలన ప్రస్తుత లైన్ సామర్థ్యాన్ని పెంచుతూ రైళ్ల వేగం, సమయపాలన, వ్యాగన్ టర్న్ రౌండ్ టైమ్‌లో మెరుగుదల
- దీని ద్వారా రైళ్ల రాకపోకల రద్దీని నియంత్రించడానికి
- రైళ్ల రవాణాను పెంచడానికి దోహదపడుతుంది

ఖమ్మంజిల్లా బ్యూరో,ఫిబ్రవరి 9 (జనంసాక్షి): ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ మోటుమర్రి – విష్ణుపురం మధ్య 88.81 కి.మీ.ల రైల్వే లైన్ డబ్లింగ్ మరియు మోటుమారి వద్ద 10.87 కి.మీ.ల మేర రైల్ ఓవర్ రైల్ ప్రాజెక్టు ను ఈరోజు ఆమోదించింది ఈ రెండు ప్రాజెక్టులు దాదాపు రూ 1,746.20 కోట్ల అంచనా వ్యయంతో ఆమోదించబడ్డాయి. తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో విస్తరించిన ఈ ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రాంతంలో సామాజిక ఆర్థిక అభివృద్ధికి ఊతమిచ్చే అవకాశం ఉంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి నూతన భారతదేశం దార్శనికతకు అనుగుణంగా ఈ రెండు ప్రాజెక్టులు లైన్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా ఈ కీలకమైన సెక్షన్ లో రైళ్ల రాకపోకల రద్దీని తగ్గించడంలో సహాయపడతాయి. దీనితోపాటు ప్రయాణీకుల మరియు సరుకు రవాణా రైళ్ల కదలికలకు ప్రయోజనం చేకూరుస్తూ రైళ్ల సగటు వేగాన్నిపెంచడంలో సహాయ పడుతుంది అనగా ప్యాసింజర్ రైళ్ల సమయపాలనను మెరుగు పరచడం మరియు వ్యాగన్ టర్నరౌండ్ సమయాన్ని తగ్గించ డానికి వీలుకలుగుతుంది .మోటుమర్రి – విష్ణుపురం సెక్షన్‌ను డబ్లింగ్ చేయడం మరియు మోటుమర్రి స్టేషన్‌లో రైల్ ఓవర్ రైల్ ,మోటుమర్రి – విష్ణుపురం సెక్షన్ లో 88.818 కి.మీ. ల మేర దూరం విస్తరించి, కాజీపేట – విజయవాడ మధ్య అధిక ట్రాఫిక్ సాంద్రత నెట్ వర్క్ను సికింద్రాబాద్ – గుంటూరు హైలీ యుటిలైజ్డ్ నెట్వర్క్తో కలుపుతుంది. ఈ ప్రాజెక్ట్ తెలంగాణలోని ఖమ్మం,సూర్యాపేట %ఉ% నల్గొండ జిల్లాలు మరియు ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్. టి. ఆర్ జిల్లాల గుండా విస్తరించి ఉంది . పైన తెలిపిన జిల్లాల్లోని దాదాపు 95 మండలాలకు ఈ ప్రాజెక్ట్ నేరుగా సేవలందిస్తున్నాయి. ఇది ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలే కాకుండా మరియు తెలంగాణా, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలతో కలిపే ఒక ముఖ్యమైన రైలు అనుసంధానం. ఈ ముఖ్యమైన రైలు మార్గం సికింద్రాబాద్ను విజయవాడతో కలిపే దగ్గరి మార్గం. అందుకని, ఈ క్లిష్టమైన విభాగాన్ని డబ్లింగ్ చేయడం వలన సికింద్రాబాద్ మరియు విజయవాడ మధ్య ప్రత్యామ్నాయ మార్గంగా పనిచేయడం ద్వారా సికింద్రాబాద్ మరియు విజయవాడ మధ్య రైలు కదలికలను మెరుగుపరుస్తుంది. ఇది ఈ విభాగంలో రైలు ప్రయాణాన్ని మెరుగుపరచడమే కాకుండా, కాజీపేట , వరంగల్ మరియు ఖమ్మం మీదుగా సాగే రద్దీగా ఉండే మార్గములో రద్దీని తగ్గిస్తుంది .దీనితోపాటు ఈ ప్రాంతం లోని ప్రజలకు ఉపాధి కల్పించే అనేక పరిశ్రమలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఉన్న కొన్ని దిగువ తెలిపిన పారిశ్రామిక శ్రేణులతో పాటు అనేక పారిశ్రామిక సమూహాల లైన్ ద్వారా సేవలు అందించబడతాయి .ప్రస్తుతం, పరిమిత లైన్ సామర్థ్యం కారణంగా, అనగా సింగిల్ లైన్ వలన ఈ సెక్షన్ లో సరకు రవాణా తరలింపు ప్రభావితమైంది. ఈ రైలు మార్గాన్ని డబ్లింగ్ చేయడం వల్ల వ్యవసాయ ఉత్పత్తులు, సిమెంట్, బొగ్గు మరియు ఇతర స్థానిక ఉత్పత్తుల వేగవంతమైన రవాణా, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో మరియు దేశంలోని ఇతర ప్రాంతాలకు ప్రజల నిరంతరాయ రాకపోకలను కూడా సులభతరం చేస్తుంది. దీనివలన సికింద్రాబాద్ మరియు విజయవాడ స్టేషన్ల మధ్య నడిచే వివిధ రైళ్ల ప్రయాణ సమయాన్ని కూడా తగ్గిస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా, భారతదేశంలోని తూర్పు ప్రాంతాల నుండి భారతదేశంలోని పశ్చిమ ప్రాంతాలకు సరుకు రవాణా క్రమంగా పెరుగుతోంది. అందువల్ల, ఈ రైలు అనుసంధా నాన్ని డబ్లింగ్ చేయడం వల్ల అధిక ట్రాఫిక్‌ను నిర్వహిం చడం, రైలు వేగం సెక్షన్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా ¯రైళ్ల నిలుపుదలను నివారిస్తుంది మరియు సెక్షన్‌లో రైళ్ల యొక్క నిరంతరాయ కదలికలను సులభతరం చేస్తుంది.ముఖ్యంగా, మోటుమర్రి – విష్ణుపురం సెక్షన్‌ను డబ్లింగ్ చేయడం మరియు మోటుమర్రి వద్ద రైల్ ఓవర్ రైల్, సెక్షన్ సామర్థ్యాన్ని పెంచుతుంది, తద్వారా అదనంగా రైళ్లను ప్రవేశపెట్టడానికి / నడపడానికి మార్గం సుగమం చేస్తుంది.

మధ్యవర్తుల ప్రమేయం లేకుండా త్వరితగతిన ఆమోదించడం జరుగుతుంది

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి): టిఎస్ బిపాస్ విధానం ద్వారా నిర్మాణ అనుమతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా త్వరితగతిన ఆమోదించడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశాన్ని నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఒకటి, మధిర మునిసిపాలిటీ పరిధిలో ఒకటి, సత్తుపల్లి మునిసిపాలిటీ పరిధిలో 3, సుడా పరిధిలో (13), ఫైనల్ లే–అవుట్ల ఆమోదం కొరకై 3, మొత్తం (21) దరఖాస్తులను పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లే–అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో లే–అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇర్రిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజుల లోపు అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్ధంగా సమగ్ర ప్రణాళికబద్ధంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జెడ్పి సిఇఓ అప్పారావు, డిపిఓ హరికిషన్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డిటిసిపిఓ ప్రసాద్, టిపిఓ వికాస్, మధిర, కొనిజర్ల తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, తఫజ్జుల్ హుస్సేన్, ఇర్రిగేషన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 9(జనంసాక్షి) అధికారులు శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా తహశీల్దార్లు, సెక్టార్ అధికారులకు, ఎన్నికల విధులు, డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్ కేంద్రాల నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ, అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గి వుండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురయినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు అసెంబ్లీ సెగ్మెంట్ల కేంద్రాల్లో వుంటాయని, రిషిప్షన్ కేంద్రం కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు ఉంటుందని అన్నారు. పోలైన ఇవిఎం ల రవాణా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా మాత్రమే చేపట్టాలన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కి ఒక కలర్ కోడ్ తో రవాణా సిబ్బందికి టీ షర్టులు ఇవ్వాలన్నారు. నివేదికను నిర్ణీత సమయంలోగా సమర్పించాలన్నారు. ఎన్నికల సంఘంచే జారీచేసిన హ్యాండ్ బుక్, పూర్తిగా చదివి, ఏ సమయంలో ఏం చేయాలి తూ.చ. తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రేయినర్లు శ్రీరామ్, మదన్ గోపాల్ లు పవర్ పాయిట్ ప్రజంటేషన్ ద్వారా అధికారుల విధులు, భాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, తహశీల్దార్లు, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ భవనాలకు చేపట్టిన చర్యలపై అధికారులతో కలెక్టర్ వి.పి. గౌతమ్ సమీక్ష

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) గ్రంథాలయం కూలిన సంఘటన పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం నూతన కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ భవనా లకు చేపట్టిన చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ భవనాలను ఆయా ఇంజనీరింగ్ శాఖలు నియతకాల తనిఖీలు చేపట్టా లన్నారు. భవనాల తనిఖీ సంబంధ రిజిష్టర్ నిర్వ హించి, తనిఖీ అనంతరం రిజిస్టర్‌లో రిమార్కులు పొందు పర్చాలన్నారు. తనిఖీల సందర్భంలో ఆయా భవనాల్లో వుండే శాఖల అధికారులకు భవనాల భద్రతపై సలహాలు, సూచనలు చేయాలన్నారు. వర్ష పు నీరు భవనాల స్లాబ్, వెంటిలేటర్ ల వద్ద నిల్వ కుండా ఉండేలా చూడాలని, తాయిలెట్ల లీకేజీలతో భవనం దెబ్బతింటుందని, ఈ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. భవనాల భద్రత, భద్రతలేని భవనాల కూల్చి వేత, మరమ్మత్తులతో ఉపయోగంలోకి తేవడంపై చర్యలు తీసుకోవాలని అన్నారు. భవనాల నిర్వహణ చాలా కీలకమని ఆయన తెలిపారు. ఇంజ నీరింగ్ శాఖలు తమ తమ పరిధిలోఎన్ని భవనాలు శిథిలావస్థకు చేరాయి, ఎన్ని కూల్చివేశారు, ఎన్ని పరమ్మత్తులతో వాటిని ఉపయోగంలోకి తేవచ్చో నివేదిక సమర్పించాలన్నారు. కూల్చివేతకు నోటీసులు జారిచేసి, కూల్చివేతకు ఆర్థికభారం పడకుండా చర్య లు తీసుకోవాలని అన్నారు. నూతన భవన నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, పీఆర్, గిరిజన, విద్యా శాఖ ఇఇ లు పాండురంగ విఠల్, నాగశేషు, తానాజీ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా పశు సంవర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా అగ్నిమాపక అధికారి జయప్రకాష్, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, కలెక్టరేట్ ఏవో అరుణ, షెడ్యూల్ సంక్షేమ శాఖ ఆర్సీ ఓ ప్రత్యూష, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు పెండింగ్ పారితోషికాలు చెల్లించాలి

సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

ఖమ్మం అర్బన్,ఫిబ్రవరి 9(జనంసాక్షి): రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు డిసెంబర్, జనవరి రెండు నెలల పారితోషికాలు ఇంకా రాలేదు. గతంలో ప్రతి నెల 2వ తేదీన పారితోషికాలు ఆశా వర్కర్ల అకౌంట్లో పడేవి. కానీ ఇప్పుడు రెండు నెలలు దాటినా ఆశా వర్కర్లకు నేటికీ పారితోషికాలు అకౌంట్లో పడలేదు. పారితోషికాలు నెలల తరబడి రాకపోవడం తో కుటుంబ అవసరాల కోసం అప్పు చేసి బతకాల్సిన దుర్భర పరిస్థితికి రాష్ట్రంలోని ఆశా వర్కర్లు నెట్టబడు తున్నారని వెంటనే పారితోషకాలు విడుదల చేయాలని గత సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఆశా వర్కర్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్ , కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లా డుతూ18 సంవత్సరాల నుండి ఆశా వర్కర్లు పని చేస్తున్నారు. వీరంతా మహిళలు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు. వీరికి నేటికీ కనీస వేతనం లేదు, కనీసం ఫిక్సిడ్ వేతనం కూడా ప్రభుత్వం ఇంకా నిర్ణయం చేయలేదు. ప్రభుత్వం చెల్లిస్తున్నవి చాలీచాలని అతి తక్కువ పారితోషికాలు మాత్రమే. ఇవి కూడా సకాలంలో రాకపోవడంతో ఆశాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి మరో వైపు పండుగలు క్రిస్టమస్, కొత్త సంవత్సరం, సంక్రాంతి పండుగలు కూడా ఈ కాలంలో వచ్చాయి. ఇలాంటి సందర్భంలో కూడా పారితోషికాలు సకాలం లో రాకపోతే ఎలా బతకాలని ఆశా వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. డిసెంబర్, జనవరి రెండు నెలల పెండింగ్ పారితోషికాలు తక్షణమే చెల్లించాలని, సమ్మె సందర్భంగా ఆశా వర్కర్లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి రమ్య యూనియన్ జిల్లా కార్యదర్శి బి అమల జిల్లా నాయకులు రమణ రాణి, కమల, సమాధానం, నాగమణి, జ్యోతి, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

అజాగ్రత్త నిర్లక్ష్యం వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు

రోడ్లపై అప్రమత్తంగా ఉండాలి

ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్లే ఎక్కువగా రోడ్ ప్రమాదాలు జరుగు తున్నాయని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శు క్రవారం జిల్లా కేంద్రంలో పబ్లిక్ క్లబ్ హాల్ లో ఆటో డ్రైవర్లకు సూర్యాపేట డిఎస్పి నాగభూషణం, సీఐ రాజశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్య క్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనాతో కలిసి పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ ట్రాన్స్ పోర్ట్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు వారి వృత్తిని గౌరవించాలని, ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించా లన్నారు. ప్రతి ఒక్కరిని సురక్షితంగా గమ్యానికి చేర్చాలని అన్నారు. ఆటోలకు చట్టపరమైన అన్ని అనుమతులు కలిగి ఉండాలని, డ్రైవర్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత సమిష్టి బాధ్యతని, ప్రమాదాలకు విలువైన జీవితాన్ని బలి చేయవద్దన్నారు. అతివేగంతో అనర్థాలు వస్తాయని, మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారకులైతే పది సంవత్సరాలు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, సురక్షితంగా ఇంటికి చేరాలని, ప్రమాదా లకు కారకులుగా మారోద్దన్నారు. ఆర్థికంగా జీవితా లను నష్ట పోవద్దన్నారు, అలసత్వం నిర్లక్ష్యంతో ప్రమాదాలకు బాధ్యులు కావద్దని సూచించారు. ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా, డీఎస్పీ నాగభూషణం మాట్లాడుతూ జీవితంలో రోడ్ భద్రత అనేది చాలా ప్రధానమని, ఎక్కువగా ప్రమాదాలు అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్లే సంభవిస్తు న్నాయని అన్నారు. అత్యంత జాగ్రత్తగా, సురక్షితంగా వాహనాలను నడపాల న్నారు. ఎదుటి వారికి ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. కుటుంబా లు మనపై ఆధారపడి ఉన్నాయని, తల్లిదండ్రులకు దుఃఖం మిగిల్చవద్దని అన్నారు. పోలీస్ కళాబృందం వారు పాటలతో రోడ్ ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు.

గ్యాస్ సబ్సిడీ నమోదు ప్రకీయ వేగం పెంచాలి : కలెక్టర్ వెంకట్రావు

నేరేడుచర్ల (జనంసాక్షి) : మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ గ్యాస్ నమోదు వివరాలను రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శు క్రవారం నేరేడుచర్ల మండలం చిల్లే పల్లి గ్రామంలో చేపట్టిన గ్యాస్ సబ్సిడీ నమోదు వివరాలను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండల పరిధిలో గల జి.పిలలో గ్యాస్ సబ్సిడీ నమోదు వివరాలు సరైన రీతిలో నమోదు కాకపోవడం తో సమస్యలు వస్తున్నాయని అన్నారు. మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ప్రతి జి.పి లో తహశీల్దార్లు, ఎంపీడీఓలు, జి.పి.ల ప్రత్యేక అధి కారుల సమక్షంలో దరఖాస్తులో గల తప్పులను సరి చేసేందుకు చేపట్టిన ప్రత్యేక యాప్ నమోదు కార్య క్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లా అంతటా అన్ని జి.పి.లు, మున్సిపాలిటీలలో నమోదు కార్యక్రమం రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చిల్లేపల్లి గ్రామంలో కలెక్టర్ స్వయంగా పెండెం సైదమ్మ, దుపాటి శ్రీనివాస్ ల సబ్సిడీ నమోదు వివరాలను యాప్ లో పొందు పరిచారు. తప్పుగా నమోదు అయిన వివరాల ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలని తదుపరి మండలాల వారీగా సబ్సిడీ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. జి.పి.లన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రత్యేక పారిశు ద్య కార్యక్రమంలో అందరు పాల్గొనా లన్నారు. కార్య క్రమంలో తహశీల్దార్‌సైదులు,ఎంపీడీవో శంకరయ్య, ఎంపిఓ,జి.పిప్రత్యేకఅధికారి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సింగారెడ్డి పాలెం గ్రామంలో మహాలక్ష్మి స్కీంను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట్రావు

పెన్ పహాడ్, ఫిబ్రవరి 09 (జనంసాక్షి) : మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామ పంచాయతీ లో మహాలక్ష్మి స్కీంను జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మహాలక్ష్మి స్కీం లో భాగంగా 500 రూపాయలకే గ్యాస్ సబ్సిడీ సంబంధించి డేటా ఎంట్రీ గురించి మరియు స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ గురించి ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. గ్యాస్ సబ్సిడీకి సంబంధించి డేటా ఎంట్రీ ఈరోజు కచ్చితంగా పూర్తి చేయాలని సూచించారు మరియు స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ లో భాగంగా గ్రామం లో ఉన్న కంపచెట్లు చెత్తా చెదారం తొలగించాలి అన్ని రోడ్లు మురికి కాలువలు క్లీన్ చేయాలి అన్ని పబ్లిక్ ఇన్స్టిట్యూషన్స్ క్లీన్ చేయాలి మొక్కలకి నీటిని పోయాలి. ప్రతి ఇంటిలో డ్రై డే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి ఎంపీడీవో వెంకటాచారి పంచాయతీ కార్యదర్శి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికలపై కాంగ్రెస్ నేతల ఆసక్తి

- ఖమ్మంపై కన్నేసిన రేణుకాచౌదరి
- స్థానిక కార్యక్రమాల్లో బిజీగా నేతలు

ఖమ్మం, ఫిబ్రవరి 9 (జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికలకు మరో రెండు నెలల సమయం ఉంది. షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు రానున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్‌లో సీట్లు ఆశిస్తున్న నేతలు మెల్లగా తమ స్థానాలను పదిలపర్చుకునే ఎత్తుల్లో ఉన్నారు. ప్రధానంగా ఖమ్మం సీటు కోసం పలువురు పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో మాజీకేంద్రమంత్రి రేణుకా చౌదరి మరోమారు పోటీకి ఆసక్తి చూపిస్తున్నారు. ఖమ్మంలో పాగా వేయాలని బిఆర్ఎస్ కూడా ఉత్సాహంగా ఉంది. ఇక్కడ పోటీకి కమలం పార్టీ కూడా రంగం సిద్ధం చేసుకుంటోంది. ఈ క్రమంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బహుముఖ పోటీకి అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, బిఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎంపి నామా నాగేశ్వర రావు, బిజెపి నుంచి పొంగులేటి సుధాకర్ రెడ్డి, పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది ఈ క్రమంలో గతంలో ఎప్పుడు లేనంతగా ఖమ్మంలో రాజకీయ వేడి పుడుతోంది. అలాగే కమ్యూనిస్టులు కూడా మళ్లీ రంగంలోకి రావడంతో పొత్తులో భగంగా వారు కూడా సీటును డిమాండ్ చేసే పరిస్థితి ఉంది. అసెంబ్లీ ఫలితాలను విశ్లేషించుకుంటే కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ లోక్‌సభ స్థానాలు దక్కుతాయన్న ఆశలు పెరిగాయి. అయితే ఓడిన ప్రముఖులే పోటీలో ముందుంటున్నారు. దీంతో ఇంతకాలం పోటీ చేయాలని భావిస్తున్న తదుపరి లీడర్లు ఇప్పుడు వీరి నిర్ణయంపై మండిపడుతున్నారు. గత ఫలితాలతో కాంగ్రెస్ బలంఆ ఉందని తేలింది. బిఆర్ఎస్ నుంచి పోటీ నామమాత్రం కావడంతో కాంగ్రెస్‌లో గెలుస్తామన్న ధీమాతో పావులు కదుపుతున్నారు. ఇకపోతే ఖమ్మం లోక్‌సభ స్థానానికి బాగా పోటీ ఉంది. ఇక్కడ రేణుకాచౌదరి మళ్లీ బరిలోకి దిగాలని చూస్తున్నారు. అధిష్టానం వద్ద ఆమెకున్న పలుకుబడి, సామాజికవర్గ సమీకరణాల నేపథ్యంలో ఆమె పోటీకి సై అంటున్నారు. ఖమ్మం లోక్‌సభ సీటుకు ఈసారి గట్టి పోటీ ఉంది. కాంగ్రెస్ అత్యధిక స్థానాలు దక్కించుకున్న పూర్వపు ఖమ్మం జిల్లా టికెట్‌పై కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, మరికొందరు నేతలు దృష్టి సారించారు. పొంగులేటి సుధాకర్ రెడ్డి కూడా ఖమ్మంపై పట్టుదలగా ఉన్నారు. ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి సర్వేల ద్వారా బలమైన అభ్యర్థులను గుర్తించేందుకు పార్టీ సిద్ధమవుతోంది. శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో కూడా ఆచితూచి వ్యవహరించబోతున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలపై కాంగ్రెస్ నేతలు కొందరు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే రేణుకా చౌదరి ఇటీవల కొంత క్రియాశీలకంగా కార్యక్రమాల్లో పాల్గొంటు న్నారు. బలమైన అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాలని కాంగ్రెస్ కూడా పట్టుదలతో ఉంది. బలమైన అభ్యర్థులను బరిలోకి దింపే లక్ష్యంతో పార్టీ కూడా మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. మొత్తంగా భట్టి విక్రమార్క సతీమణి కూడా బరిలోకి వచ్చారు.

ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు

సిఐడి ఛార్జీషీటును తిరస్కరించిన ఎసిబి కోర్టు

విజయవాడ,ఫిబ్రవరి9: అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో సీఐడీ వేసిన ఛార్జిషీట్‌ను విజయవాడ ఎసీబీ కోర్టు తిరస్కరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం అనుమతి లేదని కోర్టు స్పష్టం చేసింది. సీఐడీ అధికారులు గురువారం ఎసీబీ కోర్టులో ఛార్జిషీట్‌ను దాఖలు చేశారు. ఈ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి నారాయణ, లింగమనేని రమేష్, రాజశేఖర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహా మరికొందరిని నిందితులుగా పేర్కొన్నారు. అయితే శుక్రవారం ఈ కేసుపై జరిగిన విచారణలో సీఐడీ చార్జ్‌షీట్‌ను కోర్టు తిరస్కరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం అనుమతి లేదని కోర్టు స్పష్టం చేసింది. చార్జిషీట్ వేయాలంటే సెక్షన్ 19 ప్రకారం అనుమతి తప్పనిసరి అని పేర్కొంది.

భారీగా పెరిగిన బంధన్ బ్యాంక్ లాభాలు

బంధన్ బ్యాంక్ 2023-24 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఫలితాల ప్రకారం బ్యాంక్ మొత్తం వ్యాపారం 17 శాతం పెరిగి రూ.2.33 లక్షల కోట్లకు చేరుకుంది.మొత్తం డిపాజిట్లలో బ్యాంక్ రిటైల్ వాటా ఇప్పుడు 71 శాతం వద్ద ఉంది.

ఈ త్రైమాసికంలో బంధన్ బ్యాంక్ దేశవ్యాప్తంగా 26 శాఖలను ప్రారంభించింది. దీంతో భారత దేశం మొత్తం మీద ఉన్న బ్యాంకింగ్ అవుట్‌లెట్‌ల సంఖ్య 6250కు చేరుకుంది. వీటి ద్వారా బ్యాంక్ ఏకంగా 3.26 కోట్ల కంటే ఎక్కువ మందికి సేవలు అందిస్తోంది. బంధన్ బ్యాంక్‌లో పనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల సంఖ్య ఇప్పుడు 75,000 కంటే ఎక్కువ. బ్యాంక్ డిపాజిట్ గతంలో కంటే కూడా ఈ త్రైమాసికంతో 15 శాతం పెరిగింది. మొత్తం డిపాజిట్ ఇప్పుడు రూ.1.17 లక్షల కోట్లు కాగా, మొత్తం అడ్వాన్సులు రూ.1.16 లక్షల కోట్లు. కరెంట్ అకౌంట్, సేవింగ్స్ అకౌంట్స్ నిష్పత్తి 36.1 శాతం వద్ద ఉంది. బ్యాంక్ క్యాపిటల్ అడిక్వసీ రేషియో 19.8 శాతం వద్ద నిలిచింది. ఇది గతంలో కంటే కూడా చాలా ఎక్కువ కావడం గమనార్హం. బంధన్ బ్యాంక్ క్రమంగా అభివృద్ధి చెందుతోంది, తద్వారా లోన్స్, గోల్డ్ లోన్స్, పర్సనల్ లోన్స్, ఆటో లోన్స్ వంటి పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తోంది. వీటితో పాటు బ్యాంక్ ఇటీవల కమర్షియల్ వెహికల్ లెండింగ్, వ్యాపారాల కోసం ఆస్తిపై లోన్ వంటి కొత్త వర్టికల్స్ ప్రారంభించింది. ఇవన్నీ రాబోయే రోజుల్లో బ్యాంకు గణనీయమైన వృద్ధికి సహాయపడతాయి. బంధన్ బ్యాంక్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించిన సందర్భంగా, ఎండీ, సీఈఓ చంద్ర శేఖర్ ఘోష్ మాట్లాడుతూ.. మూడవ త్రైమాసికం

ఎప్పుడూ బ్యాంకుకు మంచి వృద్ధి తీసుకువస్తుందని, రానున్న రోజుల్లో మరింత వృద్ధిని సాధించడానికి, కస్టమర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కావలసిన సేవలు అందించడానికి సిద్ధంగా ఉంటామని, దేశంలో మరింత మందికి చేరువయ్యే దిశగా అడుగులు వేస్తామని అన్నారు.

నెక్ గుడ్ల ధరలు

	ఫామ్‌గేట్	డజన్
హైదరాబాద్	₹ 530	₹ 64
వరంగల్	₹ 532	₹ 64

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

₹63,160 (24 క్యారెట్లు)

₹57,900 (22 క్యారెట్లు)

చెన్నై

₹58,390 (22 క్యారెట్లు)

₹47,370 (18 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹76,500

మొబైల్‌ఫోన్‌కు గుడ్‌బై చెప్పిన ఎలాన్ మస్క్..

టెక్ మొఘల్ ఎలాన్ మస్క్ మొబైల్ ఫోన్‌కు గుడ్‌బై చెప్పారు. ఇకపై కొన్ని నెలలపాటు తాను మొబైల్‌ను వినియోగించనని ఆయన ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్.కామ్‌లో ఆయన ఒక పోస్ట్ చేశారు. ఇకపై ఆడియో, వీడియో కాల్స్ కోసం ఎక్స్.కామ్‌నే వినియోగించనున్నట్లు తెలిపారు.

'నేను కొన్ని నెలలపాటు మొబైల్ ఫోన్‌ను వినియోగించడం మానేస్తున్నా. ఆడియో, వీడియో కాల్స్ కోసం మొబైల్ ఫోన్‌కు బదులుగా ఎక్స్.కామ్‌ను ఉపయోగిస్తున్నా' అని మస్క్ ఎక్స్.కామ్ లో పేర్కొన్నారు. కాగా, మస్క్ ఎక్స్.కామ్‌ను ఎవ్రిథింగ్ యాప్‌గా మారుస్తామని ప్రకటించారు. అందులో భాగంగా దానిలో ట్వీట్‌లు మాత్రమే కాకుండా ఆడియో, వీడియో కాల్స్ మాట్లాడుకునేందుకు గత ఏడాది అక్టోబర్‌లో కొత్త ఫీచర్లను అందుబాటులోకి తెచ్చారు.ఈ క్రమంలో మస్క్ ఎక్స్.కామ్‌ను ప్రమోట్ చేసేందుకే ఫోన్‌ను దూరం పెడుతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. 2023లో ఎక్స్.కామ్‌లో ఎంపిక చేసిన యూజర్లకు మాత్రమే 'ఎర్లీ వెర్షన్ ఆఫ్ వీడియో అండ్ ఆడియో కాలింగ్ ఆన్ ఎక్స్' ఫీచర్‌ను ప్రారంభించారు. ఎక్స్.కామ్ యూజర్లందరికి కాల్స్ చేసుకునే సదుపాయం లేదు. కేవలం ప్రీమియం

సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న యూజర్లకు మాత్రమే వీడియో, ఆడియో కాలింగ్ ఫీచర్ వర్తిస్తుంది.

నెస్లే రూ.6,000-6,500 కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ, ఎఫ్ఎంసీజీ దిగ్గజం నెస్లే, మన దేశంలో తయారీ కార్యకలాపాలను విస్తరించేందుకు 2020-2025 మధ్య పెట్టాలని నిర్ణయించిన రూ.6,000-6,500 కోట్ల పెట్టుబడులకు కట్టుబడి ఉన్నట్లు కంపెనీ సీఎండీ సురేశ్ నారాయణన్ వెల్లడించారు. పెరుగుతున్న గిరాకీని దృష్టిలో ఉంచుకుని, సామర్థ్య విస్తరణకు పెట్టుబడులు పెడుతున్నామని తెలిపారు. దేశీయంగా కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుంచి 2020 వరకు ఇక్కడ నెస్లే ఇండియా రూ.7,000 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టింది. గత అయిదేళ్లలో కంపెనీ ఇక్కడ పెట్టిన పెట్టుబడులు, గత 20-25 ఏళ్ల పెట్టుబడుల కంటే ఎక్కువని సురేశ్ వివరించారు. 2000-2020 మధ్య రూ.2,000 కోట్ల పెట్టుబడులను మాత్రమే కంపెనీ ఇక్కడ పెట్టింది.

2022లో విస్తరణ నిమిత్తం రూ.5,000 కోట్ల పెట్టుబడులను ప్రకటించింది. 2025 నాటికి ఈ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది.

2020-23 మధ్య రూ.3,200 కోట్ల పెట్టుబడులు పెట్టామని సురేశ్ తెలిపారు. 2023లో నెస్లే విక్రయాలు రూ.19,000 కోట్లను అధిగమించాయి. స్విట్జర్లాండ్‌కు చెందిన బహుళ జాతి సంస్థ అయిన నెస్లే ఎస్ఏకు అగ్రగామి 10 విపణుల్లో ఒకటిగా మనదేశం ఉంది.

కాకినాడ ఎస్బీఐలో.. కోటిన్నర విలువైన బంగారం చోరీ..

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి ఎస్బీఐ బ్యాంకులో భారీ చోరీ జరిగింది. సుమారు రూ. 30లక్షల నగదు, రూ.కోటిన్నర విలువ చేసే బంగారం గత రాత్రి అపహరణకు గురైంది.బ్యాంక్ వెనుక భాగంలో కిటికీ డ్రిల్స్ ను గ్యాస్ కట్టర్ తో తొలగించి దుండగులు బ్యాంకులోకి చొరబడినట్లు గుర్తించారు. ఉదయాన్నే బ్యాంక్ సిబ్బంది దొంగతనాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.. దీంతో విషయం తెలుసుకున్న ఎస్పీ సతీష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

ప్రముఖ టీవీ ఛానల్ ద్వారా షేర్ల రిగ్గింగ్!

ప్రముఖ బిజినెస్ చానల్‌లో స్టాక్ సిఫార్సులిచ్చే పది మంది నిపుణులతోపాటు ఐదుగురు గెస్ట్ అనలిస్ట్‌లపై నియంత్రణ సంస్థ సెబీ నిషేధం విధించింది. షేర్ రిగ్గింగ్‌కు పాల్పడి చట్టవిరుద్ధంగా వారు ఆర్జించిన రూ.7.41 కోట్ల స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టింది. సెబీ దర్యాప్తు వివరాల ప్రకారం జీ బిజినెస్ న్యూస్ ఛానల్‌లో ఏ స్టాక్స్‌ను సిఫార్సు చేస్తున్నామన్నది గెస్ట్ నిపుణులు ముందుగానే కొంతమంది ప్రాఫిట్ మేకర్స్‌కు చెబుతారు. సమాచారం అందుకున్న ప్రాఫిట్ మేకర్స్ తొలుత ఆ షేరు లేదా డెరివేటివ్ కాంట్రాక్టులో పొజిషన్లు తీసుకుంటారు. దాంతో రిటైలర్లు సైతం అందులో ఇన్వెస్ట్‌చేసిన తర్వాత లాభాలు స్వీకరించి పొజిషన్లను విక్రయిస్తారు. గెస్ట్ అనలిస్టులు కిరణ్ జాదవ్, అశీష్ కేల్కర్, హిమాన్షు గుప్తా, ముదిత్ గోయల్, సిమి భౌమిక్‌ల సిఫార్సులు ఛానల్‌లో ప్రసారం అయిన తర్వాత ఆ పొజిషన్లను మార్చి లాభం సంపాదించినట్లు సెబీ గుర్తించింది. ఈ ఉదంతంలో నిర్మల్ కుమార్ సోని, పార్థసారథి ధర్, శార్ కమోడిటీస్, మానన్ షేర్‌కామ్, కన్హా ట్రేడింగ్ కంపెనీలు ప్రాఫిట్ మేకర్స్‌గా వ్యవహరించారని సెబీ పేర్కొంది. ఆ లావాదేవీల్లో వచ్చిన లాభాల్ని అందరూ పంచుకున్నట్లు తెలిపింది. దర్యాప్తు అనంతరం సెబీ 127 పేజీల ఆర్డర్‌ను జారీచేస్తూ వారిని సెక్యూరిటీ లావాదేవీల నుంచి నిషేధించింది. గెస్ట్ నిపుణులకు సంబంధించిన కంటెంట్‌తో సహా వీడియో రికార్డులు, ఇతర రికార్డుల్ని భద్రపర్చాలని జీ మీడియాను ఆదేశించింది.

ఆఫ్‌లైన్‌లోనూ 'ఈ-రుపీ' లావాదేవీలు

భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ఆఫ్‌లైన్‌లోనూ ఈ-రుపీ లావాదేవీలను అందుబాటులోకి తేనున్నట్లు కొన్ని మీడియా కథనాల ద్వారా తెలిసింది. ఇది అందుబాటులోకి వస్తే డిజిటల్ రుపీ వినియోగదారులు ఇంటర్నెట్ సదుపాయం లేనిచోట కూడా తమ లావాదేవీలు కొనసాగించే అవకాశం ఉంటుంది. ప్రస్తుత సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) పైలట్ ప్రాజెక్ట్‌లోనే ఆఫ్‌లైన్ ఈ-రుపీ లావాదేవీలను పరిచయం చేయను న్నట్టు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. 2022 డిసెంబర్‌లో పైలట్ ప్రాజెక్టుగా రిటైల్ సీబీడీసీని ఆర్బీఐ ప్రారంభించిన విషయం తెలిసిందే. 2023 డిసెంబర్‌లో ఇది 10 లక్షల లావాదేవీలకు చేరింది. ఎంపిక చేసిన బ్యాంకులు తమ కస్టమర్లకు డిజిటల్ రుపీ వ్యాలెట్ల సౌకర్యాన్ని అందిస్తున్నాయి. వీటి ద్వారానే వ్యక్తుల మధ్య, వ్యక్తులు-వ్యాపారస్థుల మధ్య లావాదేవీలు జరుగుతున్నాయి. ఇప్పటికే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) చెల్లింపులను ఆఫ్‌లైన్‌లోనూ జరిపేలా ఆర్బీఐ అనుమతించింది.

ప్రధాని మోడీతో సిఎం జగన్ భేటీ

- ఎన్నికల ముందు గంటన్నరపాటు సుదీర్ఘ చర్చ
- పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం
- పోలవరం, నిధులు తదితర అంశాలపై చర్చించినట్లు సిఎంవో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) :
పోలవరం సహా నిధుల విడుదలకు సంబంధించి ఎపి సిఎం జగన్ ప్రధానిని కోరారు. ప్రధాని మోడీతో గంటన్నరపాటు భేటీ అయిన సిఎం సమస్యలతో పాటు తాజా రాజకీయాల పైనా చర్చించినట్లు సమాచారం. అనంతరం ఆయన ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిశారు. ఈ క్రమంలోనే పోలవరం నిధులు విడుదల చేయాలని సీఎం జగన్ ప్రధాని మోడీని కోరారు. పోలవరం ప్రాజెక్ట్‌లో కాంపొనెంట్ వారీగా సీలింగ్ ఎత్తివేయడానికి కేంద్ర ఆర్థికశాఖ అంగీకరించిందని, దీంతోపాటు ప్రాజెక్టు తొలివిడతను సత్వరమే పూర్తిచేయడానికి రూ.12,911కోట్ల నిధుల విడుదలకూ అంగీకరించిందని, ఈరెండు అంశాలు కేంద్ర కేబినెట్ ఆమోదం కోసం ఎదురుచూస్తున్నాయని, దీనిపై తక్షణమే దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి కోరారు. పోలవరం మొదటి విడత పూర్తిచేయడానికి దాదాపు రూ.17,144 కోట్లు ఖర్చు అవుతాయని, ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదన కూడా జలశక్తిశాఖ పెండింగ్‌లో ఉందని వెంటనే పరిశీలించి ఆమోదం తెలపాలని కోరినట్లుగా సీఎంవో తెలిపింది. పార్లమెంట్‌లో ప్రధాని మోదీతో పాటు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు. ప్రధానమంత్రితో జరిగిన సమవేశాలు రాష్ట్రానికి చెందిన కీలక అంశాలపై చర్చ జరిగినట్లుగా సీఎంవో వర్గాలు తెలిపాయి. 2014 జూన్ నుంచి మూడేళ్లపాటు తెలంగాణ రాష్ట్రానికి ఏపీ జెన్‌కో విద్యుత్ సరఫరా చేసిందని, దీనికి సంబంధించిన రూ.7,230 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే వీటిని చెల్లించేలా చూడాలని సీఎం కోరారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన ప్రత్యేక హోదా సహా ఇతర హామీలను కూడా అమలు చేయాలని కోరిన సీఎం. రాష్ట్ర ఆర్థిక పురోగతికి ప్రత్యేక హోదా అవసరమని, పెట్టుబడులు రావడమే కాకుండా తద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు ఏర్పాడతాయని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించామని, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండేలా రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామని, ఇప్పటికే కొన్ని కాలేజీల్లో తరగతులు కూడా ప్రారంభం అయ్యాయని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సీఎం... కాలేజీల ఏర్పాటుకు సంబంధించి తగిన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ నగరాన్ని భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుతో అనుసంధానించేలా ప్రతిపాదిం చిన భోగాపురం, భీమిలి, రుషికొండ, విశాఖపట్నం పోర్టులను కలిపే 55 కిలోమీటర్ల 6 లేన్ల రహదారికి తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం కోరారు. విభజన చట్టంలో

పేర్కొన్న విశాఖపట్నం-కర్నూలు హైస్పీడ్ కారిడార్‌ను వయా కడప మీదుగా బెంగుళూరు వరకూ పొడిగించాలని, దీనిపై తగిన పరిశీలనలు పూర్తిచేసిన ఈ ప్రాజెక్టు సాకారం అయ్యేలా చూడాలన్నారు. కడప- పులివెందుల- ముదిగుబ్బ- సత్యసాయి ప్రశాంతి నిలయం- హిందూపూర్ కొత్త రైల్వేలైన్‌ను దీంట్లో భాగంగా చేపట్టాలని కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతానికి చక్కటి కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు. అలాగే విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా ఆమోదం తెలపాలని కోరారు. ప్రధానితో భేటీ తర్వాత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనే సీఎం జగన్ పార్లమెంట్ లో సమావేశం అయ్యారు. ఏపీకి రావాల్సిన నిధులపై చర్చించారు. పార్లమెంట్ లోకి వెళ్లేటప్పుడు.. వచ్చేటప్పుడు మీడియా ప్రతినిధులు మాట్లాడమని కోరినా సీఎం జగన్ స్పందించలేదు. పార్లమెంట్ నుంచి బయటకు వచ్చేటప్పుడు అప్పటికే పీవీకి భారతరత్న ప్రకటించారు. దీనిపై స్పందించాలని కోరినా సీఎం పట్టించుకోలేదు. విజయసాయిరెడ్డి స్పందిస్తారని చెప్పి వెళ్లిపోయారు. ఏపీ సీఎం వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. ఇవాళ తన పార్టీ ఎంపీలతో కలిసి పార్లమెంట్‌కు వెళ్లారు ముఖ్యమంత్రి జగన్. ముందుగా పార్లమెంట్ భవనంలో ప్రధాని మోదీతో సమావేశం అయ్యారు. ఎన్నికల ముందు వీరిద్దరి భేటీ కీలకంగా మారింది. పెండింగ్ బిల్లులు, విభజన హామీలతో పాటు.. తాజా రాజకీయ అంశాలపైనా ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ వచ్చిన ప్రతిసారీ ఏపీ అంశాల్ని ప్రస్తావిస్తూనే వచ్చారు సీఎం జగన్. ప్రధానికి కొన్ని వినతిపత్రాలు కూడా ఇస్తూ వచ్చారు. ఐతే.. ఈసారి మీటింగ్ చాలా సుదీర్ఘంగా జరగడం బట్టి చూస్తే.. రాజకీయ అంశాలు కూడా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. ఉదయం 11 గంటల 10 నిమిషాలకు సీఎం జగన్ ప్రధాని ఛాంబర్‌కి వెళ్లారు. ఆ సమయంలో ఏపీ బీజేపీ ఇన్‌ఛార్జ్ మురళీధరన్ కూడా అక్కడే ఉన్నారు. జగన్ వెళ్లిన కాసేపటికి మురళీధరన్ బయటకు వచ్చేశారు. హోమంత్రి అమిత్‌షా కూడా ఆ సమయంలో ప్రధాని ఛాంబర్‌లోనే ఉన్నారు. ప్రధాని మోదీ తర్వాత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో జగన్ భేటీ అయ్యారు.

జాతీయం అంతర్జాతీయం

త్వరలో టోల్ ఫీజుకు రాం రాం..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : జాతీయ రహదారులపై వెళుతున్న వాహనాల యజమానులు టోల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుం ది. గతంలో ఫిజికల్‌గా టోల్ గేట్ల వద్ద టోల్ ఫీజు పే చేసేవారు. తర్వాత ట్రాఫిక్ జామ్ నివారణకు ఫాస్టాగ్ విధానం తీసుకొచ్చారు. కానీ, త్వరలో మరో విధానం అమల్లోకి తెచ్చేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై జీపీఎస్ ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్ అమల్లోకి రానున్నది. ఈ విషయమై కేంద్ర జాతీయ రహదారులు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ సంకేతాలి చ్చారు. 2024 లోక్‌సభ ఎన్నికలు త్వరలో జరుగనున్నాయి. ఈ ఎన్నికల నిర్వహణ కు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంపీసీ) అమల్లోకి రాక ముందే దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై జీపీఎస్ ఆధారిత టోల్ కలెక్షన్ సిస్టమ్ అమల్లోకి రాబోతున్నదని శుక్రవారం నితిన్ గడ్కరీ చెప్పారు. ఇందుకోసం కన్సల్టెం ట్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. 2021 నుంచి దేశవ్యాప్తంగా జాతీయ రహదా రులపై అన్ని వాహనాలకు ఫాస్టాగ్ ద్వారా టోల్ ఫీజు చెల్లింపుల విధానం అమల్లోకి వచ్చింది. ఒకవేళ ఫాస్టాగ్ లేకపోతే జరిమానాగా డబుల్ టోల్ ఫీజు చెల్లించాల్సి వచ్చింది. మూడేండ్ల ఫాస్టాగ్ విధానం అమలు చేసిన తర్వాత దశల వారీగా జీపీఎస్ బేస్డ్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్ అమల్లోకి తేవడానికి రంగం సిద్ధమైంది. ప్రస్తుతం టోల్ ప్లాజాల వద్ద ఆర్ఎఫ్ఐడీ బేస్డ్ టోల్ ఫీజు వసూలు చేస్తున్నారు.

బిజెపి గుప్పిట్లో ఎపి రాజకీయాలు

- ఇరు పార్టీలను కంట్రోల్ చేస్తున్న బిజెపి నేతలు
- చంద్రబాబు, జగన్‌లతో వరుస భేటీల్లో ఇదే మతలబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) :ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను తన గుప్పిట్లో పెట్టుకునేలా బిజెపి మాస్టర్ ప్లాన్ వేస్తోంది. ఎపిలో ప్రాంతీయ పార్టీలే కీలకంగా మారిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఇక్కడి రెండు ప్ఆరంతీయ పార్టీలో బిజెపిని ప్రసన్నం చేసుకునేందుకు తహతహలాడు తున్నాయి.ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో బీజేపీతో కలిసి అధికారిక మిత్రపక్షంగా మారాలని టీడీపీ ప్రయత్నిస్తోంది. వైఎస్ఆర్‌సీపీ కూటమిలో చేరకపోయినా టీడీపీ కంటే నమ్మకమైన మిత్రపక్షంగా ఉంటామని సంకేతాలు పంపుతోంది. ఇలాంటి సమయంలో బీజేపీ హైకమాండ్ చంద్రబాబు, జగన్‌లతో రెండు రోజుల్లో వేర్వేరుగా సమావేశం కావడం సంచలనంగా మారింది. బీజేపీతో పొత్తులపై టీడీపీ ఇప్పటి వరకూ బహిరంగంగా ఒక్క మాట మాట్లాడలేదు. ఎన్డీఏలో చేరే అంశంపైనా స్పందించలేదు. గతంలో ఓ సారి అమిత్ షా, జేపీ నడ్డాతో సమావేశం అయ్యారు. ఆ సమావేశం వివరాలు కూడా బయటకు రాలేదు. ఇప్పుడు ఎన్నికలకు ముందు మరోసారి ఢిల్లీ వెళ్లి వారిద్దరితో సమావేశం అయ్యారు. కానీ అంతర్గతంగా జరుగుతున్న చర్చల వివరాలు బయటకు రాలేదు. కేంద్రంలో వచ్చే సారి కూడా బీజేపీ గెలవడం ఖాయమని అంచనా వేస్తున్న సమయంలో బీజేపీ మద్దతు అవసరమని భావించి ఎన్డీఏ కూటమిలో చేరేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారని చెబుతున్నారు. మరో వైపు బీజేపీతో తెగదెంపులు అనే మాటను వినడానికి పవన్ కల్యాణ్ ఇష్టపడటం లేదు. కానీ ఆయన అధికారికంగా టీడీపీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. బీజేపీ కూడా కూటమిలోకి రావాలని గట్టిగా కోరుతున్నారు. ఏపీలో ఓ సారి పొత్తులపై పార్టీ నేతల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన సమావేశం తర్వాత పొత్తులు కావాలంటే చంద్రబాబుతో చెప్పించాలని పవన్ కు.. బీజేపీ నేత సత్యకుమార్ సలహా ఇచ్చారు. ఆ తర్వాత అంతర్గతంగా జరిగిన పరిణామాలేమిటో తెలియదు కానీ చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు. పవన్ కూడా వెళ్లనున్నారు. చంద్రబాబు భేటీ ముగిసిన తర్వాతి రోజే సీఎం జగన్ కు ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అపాయింట్ మెంట్ ఖరారైందని ఆయనకు సమాచారం వచ్చింది. దీంతో గురువారం సాయంత్రం ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ప్రధానితో భేటీ సుదీర్ఘంగా భేటీ అయ్యారు. అక్కడే అసలు రాజకీయం ఉందన్న అభిప్రాయం ఏపీ రాజకీయాల్లో వినిపిస్తోంది. భారతీయ జనతా పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందని.. చంద్రబాబుతో భేటీ విషయం ..ఉన్న పళంగా జగన్ కు అపాయింట్ మెంట్లు ఖరారు చేయడం ద్వారా బిజెపి గట్టిగా పట్టు బిగిస్తోంది. ఏపీలో ఇరవై ఐదు లోక్ సభ సీట్లు ఉన్నాయి. ఏ పార్టీ గెలిచినా ఆ సీట్లన్నీ బీజేపీకే మద్దతుగా ఉంటాయి. సీఎం జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లుగా నేరుగా చెప్పకపోయినా అదే విధంగా మద్దతు ఇచ్చారు. బేషరతతు మద్దతు ఇచ్చి బీజేపీ హైకమాండ్ పెద్దల అభిమానాన్ని చూరగొన్నారు. ఈ విషయంలో జగన్ పై వ్యతిరేకత పెంచుకోవాల్సిన అవసరం బీజేపీ హైకమాండ్ కు లేదు. ఇప్పటికిప్పుడు టీడీపీతో జత కట్టడం ద్వారా వైసీపీకి వ్యతిరేక మవ్వాల్సిన అవసరం ఏముందన్న ఆలోచన కూడా బీజేపీ హైకమాండ్‌కు ఉండొచ్చని చెబుతున్నారు.

ఏపీలో బలపడటం బీజేపీ టార్గెట్. దాని కోసం ఎలాంటి చిన్న అవకాశాన్ని వదిలే అవకాశం లేదు. పొత్తుల్లో భాగంగా అత్యధిక ఎంపీ సీట్లు, ఎమ్మెల్యే సీట్లు కేటాయిస్తే టీడీపీని ఎన్డీఏలోకి ఆహ్వానించే అవకాశాలు ఉన్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఆ పార్టీ ముఖ్య నేతలందరికీ ఎంపీ టిక్కెట్లు లభిస్తే.. మొగ్గు ఉంటుందని అంటున్నారు. మొత్తంగా ఏపీలో బీజేపీ హైకమాండ్ ఎవరూ ఊహించని పొలిటికల్ గేమ్ ఆడుతోందన్న అభిప్రాయం మాత్రం వినిపిస్తోంది.

బిజెపి ఖాతాలో భారత రత్నాలు

- పివికి భారతరత్నతో కాంగ్రెస్ అహంపై దెబ్బ
- కాంగ్రెస్‌ను దెబ్బకొట్టిన మోడీ వ్యూహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : రాజకీయాల్లో మోడీ వేస్తున్న అడుగు లు కాంగ్రెస్‌ను దెబ్బకొట్టేలా చేస్తున్నాయి. కాంగ్రెస్ రత్నాలను ప్రధాని మోడీ అంటే బిజెపి తనవారిగా చేసుకొంటోంది. దీంతో కాంగ్రెస్ పట్ల ఏహ్యభావం ఏర్పడే ప్రమాదం వస్తోంది. ఈ విషయంలో ప్రధాని మోడీ ఎత్తుగడలు కాంగ్రెస్‌కు అంతుచిక్కకుండా ఉన్నాయి. వ్యూహాలు.. ప్రతివ్యూహాలకు తోడు.. నాయకుల ఎత్తుగడలు రాజకీయాలను మరింత రసవత్తరంగా మారుస్తాయి. దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు ఇలాంటి పరిణామాలే ఎదురవుతున్నాయి. తమ వారిగా.. తమ పార్టీ నాయకులుగా.. తమ నేతలుగా ఈ దేశానికి సేవ చేసిన వారికి ప్రత్యర్థి పార్టీ బీజేపీ ప్రాధాన్యం ఇవ్వడం.. వారికి ఎనలేని గుర్తింపు తీసుకురావడం.. కాంగ్రెస్ పార్టీ అచేతన వ్యవహార శైలికి నిదర్శన మని చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ వదులుకున్న 'రత్నా'లను వడిసిపట్టుకున్నారని.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ప్రజలు బ్రహ్మరథం పట్టేలా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఈ పరిణామాలు.. మింగుడు పడేలా లేవు. . కీలకమైన ఎన్నికల సమయంలో ఆ పార్టీని ఎంతగా ఇరుకున పెట్టాలో అంతగానూ ప్రధాని మోదీ ఇరుకున పెట్టేస్తున్నారనే చెప్పాలి. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీలో ఎంతో మంది నాయకులు ఉన్నారు. నెహ్రూ నుంచి ఇందిరమ్మ దాకా.. తర్వాత రాజీవ్ వరకు ఎంతో మంది ఆ పార్టీకి వీరవిధేయులుగా సేవలందించారు. వారిలో

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
10.02.2024

అష్టకోటి లలిత సహస్రనామం

గోదావరిఖని, ఫిబ్రవరి 9, (జనంసాక్షి):
రామగుండం నగరపాలక సంస్థ పరిధి పవర్‌హౌస్ కాలనీలోని దుర్గాదేవాలయంలో అష్టకోటి లలిత సహస్ర నామ అభిషేకకార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 12న అష్ట కోటి లలిత సహస్రనామ పారాయణ సంపూర్ణం పురస్కరించుకొని ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు లలిత సహస్రనామ అఖండ పారాయణం,తేది 13న అభిషేకం కోటి లలిత సహస్ర నామపారాయణం సంపూర్ణ కార్యక్రమం, సహస్ర కుంకుమార్చన పట్టణ ఆలయ పురోహితులకు సత్కారం,ఆశీర్వచన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు.భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి కృపకుపాత్రులు కాగలరని వేదపండితులు అశోక్ తెలియచేసారు. ఈకార్యక్రమంలో కాశి అన్నపూర్ణ,సోమారపు లావణ్య-అరుణ్‌కు మార్, మహిళలు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గంగనాల మాటు కాలువ పాయ పుడిక మరమ్మతులు చెప్పట్టాలి

- కల్వకుంట్ల సుజిత్ రావ్

మెట్‌పల్లి (జనంసాక్షి)గంగనాల మాటు కాలువ పాయ పుడిక మరమ్మతులు చెప్పట్టాలని కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా ఇబ్రహిపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలోని గోదావరి నదిపై నిర్మించిన గంగనాల మాట కాలువ ప్రాజెక్టును, మూలరాంపూర్ శివారులోని సదర్ మాట్ పరివాహక ప్రాంతన్ని నీటిపారుదల శాఖ అధికారులు,గంగనాల ఆయకట్టు గ్రామల రైతుల తో కలిసి పరిశీలించారు. ఇబ్రహిపట్నం మండలం లోని వేములకుర్తి, యామపుర్, ఫకిర్ కోం డాపుర్,మల్లపుర్ మండలం లోని నడికుట, మెగిలిపెట్, ఓబులాపుర్, సంగేం శ్రీరాంపుర్,దాంరాజ్ పల్లి,వాల్గొండ గ్రామలకు దాదాపు 4వేల ఎకరాలకు నిరదింతే ఈ ప్రాంత రైతులు వానాకాలం, వేసంగి లో రెండు పంటలు తీస్తారన్నారు. సదర్ మాట్ నిర్మాణంలో గంగనాల ప్రాజెక్టుకు వచ్చే పాయలో మొత్తం బండలు వేసి నీళ్లు రాకుండా చేయడం ద్వారా పంటలు పండే పరిస్థితి లేదని, సంబంధిత శాఖ అధికారులు శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదనలు పంపాలని,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో సంబదిత మంత్రి నీ కలిసీ మరమ్మతులు చేయించేల చుస్తాన్నారు. డిఈ అరుణ్ కుమార్, రైతులు,నాయకులు పాల్గొన్నారు.

మీకోసమే ప్రజాహిత యాత్ర.. ఆశీర్వదించండి

బీజేపీ ప్రధాన కార్యదర్శి , ఎంపీ బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):
గల్లీలో ఎవరున్నా...దేశ రక్షణ కోసం ఢిల్లీలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఉండాలని యావత్ భారత్ కోరుకుంటున్నదని ఈ నేపథ్యంలో దేశ హితం కోసం, రాష్ట్ర హితం కోసం, కరీంనగర్ ప్రజల హితం కోసం కేంద్రంలో మూడోసారి మోదీ ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా నేడు శనివారం రోజు నుంచి ప్రజా హిత యాత్రనై మీ ముందుకు వస్తున్నానని అహర్నిశలు శ్రమించి మన దేశాన్ని బలంగా తీర్చిదిద్దిన మోదీ ప్రభుత్వానికి నాకరీంనగర్ బలగం సైతం అండగా ఉందని చాటి చెప్పడానికి వస్తున్నానని మీ ఆశీర్వాదం కోరుతూ... ప్రతి పల్లెకు, ప్రతి గడపకు మీ బిడ్డగా వస్తున్నానని బండి సంజయ్ కుమార్ తెలిపారు.శనివారం కొండగట్టు అంజన్న సన్నిధిలో పూజలు చేసిన తర్వాత మేడిపల్లి నుంచి మన ప్రజా హిత యాత్ర ప్రారంభ మవుతుందని ఈ నెల 15 వరకు వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో తొలివిడత యాత్ర సాగుతుందన్నారు. 119 కిలోమీటర్ల ఈ యాత్ర అనంతరం సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లిలో తొలివిడత ముగింపు సభ ఉంటుందన్నారు. రెండో విడతలో మిగతా గ్రామాల్లో యాత్ర ఉంటుందని నియోజకవర్గంలోని దాదాపు ప్రతి గ్రామంలో ప్రజలతో మమేకమై సమస్యల్ని అడిగి తెలుసుకోవడంతో పాటు, మోదీ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు, బీజేపీ పై బీఆర్ఎస్, కాంగ్రెస్ చేస్తోన్న దుష్ప్రచారాలను ఈ యాత్ర ద్వారా తిప్పికొడదాం అన్నారు. స్వరాష్ట్రం సిద్ధించి పదేళ్లవుతున్నా... తెలంగాణ బతుకు చిత్రం ఇప్పటికీ మారలేదని తొమ్మిదిన్నరేళ్లు పాలించిన బీఆర్ఎస్ తెలంగాణ ప్రజానీకాన్ని అనేక విధాలుగా వంచించిందని ఇంటికో ఉద్యోగం అని గద్దెనెక్కి పూటకో మాట మార్చి పబ్బం గడుపుకుందని ఇప్పుడు బిఆరెస్ స్థానంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీలు దొందు దొందే అని అర్థం చేసుకోవడానికి తెలంగాణ ప్రజలకు ఎక్కువ సయమం పట్టలేదని అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి ఆరు గ్యారెంటీలకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిందని జనవరి 17లోపు డేటా ఎంట్రీ పూర్తి చేసి, పథకాలు అమలు చేస్తామని చెప్పి వాయిదాలతో వాయినమిస్తున్నదన్నారు. గతంతో పోలిస్తే 2014లో బీజేపీ అధికారంలోకి రావడంతో సరిహద్దులో భద్రత పెరిగిందని సైన్యం గతంలో ఎన్నడూ లేనంత దూకుడు ప్రదర్శిస్తోందని ఎంతోమంది ఉగ్రవాదులను ఏరి పారేయడంతో, దేశంలో ఉగ్రదాడులు తగ్గాయని నరేంద్ర మోదీ ప్రభుత్వ హయంలో మన దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ప్రగతి ప్రయాణం చేస్తోందని అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ చేయడం ద్వారా శతాబ్దాల భారతీయుల కలను నెరవేర్చిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ రామరాజ్యానికి తలుపులు తెరిచారు. మీలో ఒకడినైన నన్ను మీ ఓటుతో కరీంనగర్ ఎంపీగా ఎన్నుకున్న కరీంనగర్ ప్రజలకు సదా నేను రుణపడి ఉంటాను. మోదీ కి కరీంనగర్ మీద ఉన్న అభిమానం అనేకసార్లు స్వయంగా మీరే చూశారని నన్ను ఎంపీగా ఎన్నుకున్న నాటి నుంచి కేంద్ర ప్రభుత్వం కరీంనగర్ కోసం 12 వేల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేసిందని వీటిలో రహదారుల నిర్మాణానికి రూ.5 వేల కోట్లకు పైగా నిధులు సాధించగలిగానని కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారి (ఎన్.హెచ్ - 563) రూపురేఖలు మార్చేలా నాలుగు వరుసల విస్తరణ కోసం రూ.2147 కోట్లు, కరీంనగర్ - జగిత్యాల రోడ్డు విస్తరణ కోసం రూ. 1900 కోట్ల ప్రాజెక్టుని మంజూరు చేయించానని ఇదే సమయంలో మన పార్లమెంటు పరిధిలో ఎల్కతుర్తి నుంచి సిద్ధిపేట వరకు ఉన్న రోడ్డును జాతీయ రహదారిగా మార్చేందుకు రూ.578 కోట్లు తెచ్చానన్నారు. అధ్వాన్నంగా మారిన కరీంనగర్ - వరంగల్ మార్గంలో గుంతల్ని పూడ్చడానికి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ. 41 కోట్లు మంజూరు చేయించానని కరీంనగర్ - చొప్పదండి మార్గంలో కరీంనగర్ రైల్వేస్టేషన్ దగ్గర రైల్వే గేటుతో ఎదురయ్యే ఇక్కట్లు తొలగించేందుకు ఆర్ఓబీ ఏర్పాటు కోసం కేంద్రం నుంచి రూ.154 కోట్లు తీసుకొచ్చానని శాతవాహన యూనివర్శిటీకి 12 బి, ఎస్సారార్ కళాశాలకు అటానమస్ హోదా తీసుకొచ్చిన ఘనత నాదె అని అన్నారు.కోవిడ్ మహమ్మారి సమయంలో జిల్లా ఆస్పత్రికి ఎంపిలాడ్స్ కింద ప్రత్యేక నిధులు ఇచ్చాను. కరోనా వారియర్స్ కి, హాస్పిటల్ సిబ్బందికి, పిపిఈ కిట్లు, మాస్కులు, వైద్య పరికరాలను అందించాను. పార్లమెంట్ పరిధిలోని ఆస్పత్రులకు 3 కోట్ల విలువైన సామాగ్రిని, ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, ఆంబులెన్సులను ఇచ్చాను. ఉపాధి హామీ పథకం కింద రూ. 5.33 కోట్లతో వివిధ పనులకు నిధులు సమకూర్చాను. ఎంపి నిధులతో ఆయా గ్రామాల్లో, పలు పట్టణాల్లో, వార్డులలో అభివృద్ధికి అండగా నిలబడ్డాను. రూ.33 కోట్ల రూ.లు అర్బన్ నిధులతో జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశానని తెలిపారు.

సీఆర్ఐఎఫ్ కింద పార్లమెంట్ పరిధిలోని వివిధ మండలాల అనుసంధాన రోడ్ల కోసం రూ. 205 కోట్ల నిధులను మంజూరు చేయించానని ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా మారుమూల గ్రామాలకు రోడ్లు, బ్రిడ్జిలు వేసేందుకు రూ. 116 కోట్లు మంజూరు చేయించానని ఐటీఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ విద్యార్థులకు సెంట్రల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టూల్ డిజైన్ ఎక్సెన్షన్ సెంటర్ కోసం రూ.20 కోట్లు మంజూరు చేయించానని కరీంనగర్ నగర అభివృద్ధికై రూ.198 కోట్ల స్మార్ట్ సిటీ నిధులు మంజూరు చేయించానని అన్నారు. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అభివృద్ధి పనులకు, లబ్దిదారులకు కొన్ని వందల కోట్ల రూపాయలు అందేలా చొరవ తీసుకున్నానని ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే అని చెప్పుకుంటూ పోతే ఇంకెన్నో ఉన్నాయని అవన్నీ ప్రజాహిత యాత్రలో మీ ముందుంచుతానని తెలిపారు. దేశ హితం కోసం అబ్‌కీ బార్ 400 పార్, తీస్రీ బార్ మోదీ సర్కార్ నినాదంతో మూడోసారి బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకై జరుగుతున్న ఈ మహాయాగంలో మరోసారి సమిధగా మారడానికి కరీంనగర్ మీ బిడ్డ సిద్ధమయ్యాడని మీ చేతిలో రెపరెపాలాడే కాషాయ జెండాగా మారడానికి, మీ ఆశీస్సుల కోసం ప్రజాహిత యాత్రగా మీ గడపకొస్తున్నాడని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తారని కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కోరారు.

టీపీటీఎఫ్ రాష్ట్ర మహా సభలకు ఆన్ డ్యూటీ సౌకర్యం

హర్షం వ్యక్తం చేసిన టీపీటీఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి.

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):టీపీటీఎఫ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11,12తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంగా విద్యా , వైజ్ఞానిక మహా సభలు జరుగుతున్నాయని ఈ సభలకు రాష్ట్ర ప్రభుత్వం 12వ తేదిన పాల్గొంటున్న ఉపాధ్యాయులకు, కార్యకర్తలకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వచ్చిన తరువాత ఈ సభలు రెండవ సారి నిర్వహించడం జరుగుతుందని వీటిని విజయవంతం చేయడానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలి రావాలని కరీంనగర్ జిల్లా నుంచి దాదాపు 200 మంది ఉపాధ్యాయులను తరలిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సభలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బట్టి విక్రమార్క, సీతక్క, ఇతర వక్తలు, విద్యా అధికారులు పాల్గొంటున్నారని వారు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంఘం టీపీటీఎఫ్ అని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి ఇప్పటి వరకు అటు విద్యా రంగం, ఇటు రాష్ట్ర కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంఘం టీపీటీఎఫ్ అని పేద విద్యార్థుల తరుపున నిరంతరం పోరాటాలు చేస్తున్నామని వారు తెలిపారు. నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని నమ్మకంతో రాష్ట్రలో బలమైన సంఘం అని గుర్తించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ మహా సభలకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు.

అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి.

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 09 (జనంసాక్షి) :
విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించి అందులో పాల్గొనేలా ఉత్సాహాన్ని నింపాలని వసతులు కల్పించాలని తద్వారా వారు అద్భుత విజయాలను నమోదు చేయడమే కాకుండ పోటీతత్వాన్ని అలవర్చుకుంటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ క్రీడల పోటీలలో పాల్గొని అద్భుతమైన విజయాలను సాధించి సమాజంలో ముందంజలో నిలవాలని వారు కోరారు. 10వ తేదీన హన్మకొండ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడే రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు కళాశాలకు చెందినటువంటి నిఖిల్ సింగ్ సోహాన్, జి.మనిచందు, సి.హెచ్. శ్రీధర్ రెడ్డి, పి.మణికంఠ, యస్.ముఖేష్ లు అండర్ 19 బాలుర విభాగంలో ఎంపికైనారని హర్షం వ్యక్తం చేస్తూ విజేతలందరికి పుష్పగుచ్చాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి జాతీయ స్థాయికి అర్హత సాధించి సంచలనాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

సింగిరేణిలో నియామకపత్రాలు అందించిన సీఎం రేవంత్‌రెడ్డి

గోదావరిఖని, ఫిబ్రవరి 9, (జనంసాక్షి):రానున్న 15రోజుల్లో 15 వేల పోలీసుల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు.60 కొత్త ఖాళీలతో గ్రూప్-1నోటిఫికేషన్ కూడా జారీ చేస్తామన్నారు.రాష్ట్రంలోని 30 లక్షల నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు.తమ ప్రభుత్వం ఉద్యోగాల నియామకాల కోసం అన్నిరకాల ప్రయత్నాలు చేస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.పదేండ్ల పాలనలో నిర్లక్ష్యానికి గురై వ్యవస్థపై విశ్వాసం కోల్పోయిన 32 లక్షల మంది నిరుద్యోగుల్లో విశ్వాసం నింపేందుకు తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుందన్నారు. గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సింగరేణి సంస్థను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. సింగరేణిలో 441 మందికి హైదరాబాద్‌లోని డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద నిన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి 412 మందికి కారుణ్య నియామక పత్రాలు, 29 మందికి ఉద్యోగ నియామకాల పత్రాలను అందజేశారు. వీరిలో బదిలీ వర్కర్లు, జూనియర్ అసిస్టెంట్లు, మోటారు మెకానిక్‌లు ఉన్నారు.ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనంగా, అంబేడ్కర్ విగ్రహం సాక్షిగా నియామకాల పత్రాలను అందజేస్తున్నామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికుల పాత్రను ఎవరూ తగ్గించలేరని ఆయన స్పష్టం చేశారు.పార్టీలు తెలంగాణ సాదనలో వైఫల్యం చెందినా కార్మికులు రాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు.గత రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఖాయిలా పడేలా చేసిందని ఆయన అన్నారు.కేంద్రం కూడా సింగరేణి సంస్థకు అనేక అడ్డంకులు సృష్టించిందన్నారు. గత ఎన్నికల్లో సింగరేణి ప్రాంతమంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ప్రజాప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిందని ముఖ్యమంత్రి అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థులకు వేలాది ఓట్ల మెజారిటీ రావడం వెనుక సింగరేణి కార్మికుల కృషి వుందని ఆయన వ్యాఖ్యానించారు.పదేళ్ల అధికారంలో వున్న బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘానికి సింగరేణి ఎన్నికల్లో కేవలం మూడు శాతం ఓట్లు మాత్రమే వచ్చాయని సిఎం అన్నారు.సింగరేణిలో 80శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని ఇటీవలే తాను ఆదేశించినట్లుగా సీఎం స్పష్టం చేశారు. సింగరేణి ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించే అంశంపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు. కారుణ్య నియామకాల వయస్సు సడలింపు అంశాన్ని కూడా పరిశీలిస్తామన్నారు.కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, సింగరేణి కార్మిక సంఘాల నాయకులతో పాటు, పలువురు పాల్గొన్నారు.

జాతీయ పురస్కార్ అవార్డు గ్రహీతకు సన్మానం

ముస్తాబాద్ ఫిబ్రవరి 9 (జనంసాక్షి):
ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులుసింతొజి బాలయ్య విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు నర్మల సద్గుణ చారి ఆధ్వర్యంలో జాతీయ పురస్కార్ అవార్డు గ్రహీత రాజూరి సద్గుణ చారిని ముస్తాబాద్ మండల కేంద్రంలో గల వీరబ్రహ్మేంద్రస్వామి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కిషన్ దేవస్థాన చైర్మన్ చారి శ్రీనివాస్ పొలాల రాంప్రసాద్ చారి తదితరులు పాల్గొన్నారు

పీవీకి భారతరత్న ప్రకటించడం హర్షం

పీహెచ్‌సీ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్..

గోదావరిఖని(జనంసాక్షి):
గొప్ప రాజనీతిజ్ఞుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, మహామే ధావి, బహుభాషా ప్రవీణ్యుడు, భారతదేశ మాజీ ప్రధాన మంత్రి దివంగత పీవీ నరసింహారావుకు భారత ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ హర్షాన్ని ప్రకటించారు.పీవీ తెలుగువాడు కావటం.. అందునా తెలంగాణ బిడ్డ కావటం, ముఖ్యంగా తాను పుట్టి పెరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాడుకావటం తనకెంతో ఆనందదాయకంగా వుందని ఆయన అన్నారు.పీవీతో తనకు సుదీర్ఘమైన ఆత్మీయ అనుబంధం వుందనీ, ఇంత కాలానికి పీవీ దేశానికి చేసిన సేవలకు గుర్తింపు లభించి, దేశ అత్యున్నత పురస్కారం ఆయనను వరించిందనీ దామోదర్ అన్నారు.

గొర్రెల పెంపక దారుల సహకార సంఘం గ్రామశాఖ అధ్యక్షుడి ఎన్నిక

మనకొండూర్(జనంసాక్షి): మండలంలోని గంగిపెల్లి గ్రామ గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలు శుక్రవారం జరిగాయి. గ్రామశాఖ అధ్యక్షుడుగా జిల్లాల పర్శరములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా చౌదరి ఐలయ్య, డైరెక్టర్లుగా జక్కుల శ్రీలత, జినుక రాజకుమార్, నర్సాని లక్ష్మయ్య, నూకల పోషాలు రాధారపు సరోజన ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృత జ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని శాలువలతో సత్కరించారు.

ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా జోక్యం చేసుకోవద్దు

సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు.ఉక్రెయిన్ విషయంలో అమెరికా జోక్యం చేసుకోకపోతే యుద్ధానికి ఎప్పుడో శాంతియుత పరిష్కారం లభించేదని పుతిన్ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో అమెరికాను జోక్యం చేసుకోవద్దని కోరామని తెలిపారు. ఆయుధ సరఫరాను నిలిపివేయాలని సూచించామని చెప్పారు. కానీ అలా జరగలేదని చెప్పుకొచ్చారు. తమ దేశం నాటోలో చేరాలనుకున్నా అది సాధ్యం కాలేదని పుతిన్ వివరించారు. ఉక్రెయిన్‌లో యుద్ధానికి తిరుగుబాటే కారణమని చెప్పుకొచ్చారు. 2008లో నాటో కూటమి ఉక్రెయిన్‌కు ద్వారాలు తెరిచిందన్నారు. డాన్‌బాస్‌లో ఉక్రెయిన్ పాలకులు యుద్ధం మొదలుపెట్టారని ప్రజలపై శతఘ్ని గుండ్లు ప్రయో గించా రని గుర్తుచేశారు. ఈ చర్యలతోనే సైనిక చర్య మొదలైందని పుతిన్ పేర్కొన్నారు.

'ఇండియా' మరో ఎదురుదెబ్బ

కూటమికి గుడ్‌బై చెప్పి మళ్లీ బీజేపీతో దోస్తీ కట్టారు. ఇక టీఎంసీ చీఫ్, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కాంగ్రెస్‌తో పొత్తులేదని, చివరకు ఆ పార్టీ 40 స్థానాలైనా గెలుస్తుందా.? అంటూ విరుచుకుపడుతున్నారు. ఇక మమతా దారిలోనే ఆప్ కూడా నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఇండియా కూటమికి మరోసారి గట్టి ఎదురుదెబ్బ తాకింది. జయంత్ చౌదరి ఆర్ఎల్‌డీ పార్టీ ఉత్తర్ ప్రదేశ్‌లో బీజేపీతో పొత్తుపెట్టుకుంది. సీట్ల ఒప్పందంలో భాగంగా.. ఆర్ఎల్‌డీ రెండు లోక్‌సభ స్థానాలైన బాగ్‌పత్, బిజ్నోర్‌లో పోటీ చేస్తుంది. రాజ్యసభ సీటు హామీ ఇచ్చింది. విలేకరులతో మాట్లాడిని జయంత్ చౌదరి.. దేశ ప్రజల నాడిని ప్రధాని నరేంద్రమోడీ అర్థం చేసుకున్నారని అన్నారు. ఇప్పటి వరకు ఏ పార్టీ చేయలేనిది మోడీ దార్శనికత సాధించిందని కొనియాడారు. ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలో జయంత్ చౌదరి ఆర్ఎల్‌డీ ప్రభావం ఉంది. జాట్ కమ్యూనిటీలో ఈ పార్టీకి మంచి గుర్తింపు ఉంది. దీంతో ఆ ప్రాంతంలో పొత్తతో బీజేపీ బలపడాలని భావిస్తోంది. మరోవైపు ఇండియా కూటమిలో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ మధ్య సీట్ల పంపకాల విషయంలో లుకలుకలు సమసిపోవడం లేదు.

కాంగ్రెస్‌లో చేరిన కొత్తపల్లి సర్పంచ్..

గోదావరిఖని,
ఫిబ్రవరి 9, (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర ఐటీ అండ్ పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబును పాలకుర్తి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, కొత్తపల్లి సర్పంచ్ మల్లెత్తుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో కొత్తపల్లి సర్పంచ్ మల్లెత్తుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ చేరిక కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య, పుట్నూరు ఎంపిటిసి గంగాధరి రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగసాగర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కరీంనగర్-ఆదిలాబాద్ రెవెన్యూ డివిజన్లకు కేంద్ర ప్రభుత్వం 36వేల గ్యాస్ కనెక్షన్లు

- గ్యాస్ కనెక్షన్లను అడ్డుకుంటున్న డీలర్లు..
- ఆర్ఎఫ్‌సీఎల్‌లో గ్యాస్ స్టేషన్ ఏర్పాటు..
- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు 'కాసిపేట'..

గోదావరిఖని(జనంసాక్షి): కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి కరీంనగర్-ఉమ్మడి ఆదిలాబాద్ రెవెన్యూ డివిజన్లకు 36వేల గ్యాస్ కనెక్షన్లు మంజూరు ఇచ్చిందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నాయకులు కాసిపేట లింగయ్య అన్నారు.శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్యాస్ ఆధారితంగా నడుస్తున్న ఆర్ఎఫ్‌సీఎల్‌ను బేస్‌గా తీసుకుని కేంద్ర ప్రభుత్వం రెండు జిల్లాల రెవెన్యూ డివిజన్లకు పైప్‌లైన్ ద్వారా ఇంటింటికి గ్యాస్ ఇచ్చేందుకు ఐఓసీకి టెండర్ ద్వారా అప్పగించిందన్నారు.టెండర్ పూర్తయి దాదాపు రెండు సంవత్సరాలు గడిచిందన్నారు.రూ.900 లకు వస్తున్న గ్యాస్‌కు పైపులైన్ ద్వారా కేవలం రూ.500లకే వస్తుం దన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ గ్యాస్‌ను ఎందుకు పారిశ్రామిక ప్రాంత ప్రజలకు అందించవద్దన్నారు.పార్టీలకు అతీతంగా సబ్సిడీ గ్యాస్‌ను అందించేందుకు కృషి చేయాలన్నారు.ఇప్పటికే రెండువేల లేయింగ్ గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు.రూ.42కోట్లతో కేంద్ర ప్రభుత్వం టెండర్ ద్వారా ఐఓసీకి అప్పగించిందన్నారు.అయితే ఇక్కడి గ్యాస్ డీలర్లు ఐఓసీతో కుమ్మక్కై గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడంలేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్

స్క్రిప్ట్ ప్రకారమే మా నాన్న ఇంటర్వ్యూ..

వాటిని పట్టించుకోవద్దు: రవీంద్ర జడేజా

తన తండ్రి చేసిన ఆరోపణలపై భారత స్టార్ క్రికెటర్ రవీంద్ర జడేజా స్పందించాడు. అవన్నీ నిరాధార, కల్పిత స్క్రిప్ట్ ప్రకారం చేసిన వ్యాఖ్యలుగా కొట్టిపడేశాడు. ఈమేరకు తన సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టాడు. '' ఓ ఛానల్ ఇంటర్వ్యూలో ఆయన చెప్పిన విషయాలు అర్థం లేనివి. అన్నీ అవాస్తవాలే. కేవలం ఒకవైపు నుంచి చూస్తే సరిపోదు. వాటిని నేను ఖండిస్తున్నా. నా భార్య ప్రతిష్ట దిగజార్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు అభ్యంతరకరం. అసభ్యకరమైనవి. నేను కూడా చాలా విషయాలు చెప్పగలను. కానీ, అవేవీ పబ్లిక్‌లో వెల్లడించడం సరైంది కాదు. ఇంటర్వ్యూ అంతా స్క్రిప్ట్ ప్రకారమే సాగినట్లు ఉంది. వాటిని పట్టించుకోవద్దు'' అని జడేజా ఆ పోస్టులో రాసుకొచ్చాడు.

జడేజా తండ్రి ఏం చెప్పారంటే?

రవీంద్ర జడేజా తండ్రి అనిరుధ్ సిన్హ్ జడేజా ప్రస్తుతం జామ్‌నగర్‌లో ఒంటరిగా ఉంటున్నారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ''మీరు ఓ నిజం చెప్పమని నన్ను అడిగారు. ఇప్పుడు నా కుమారుడు, అతడి భార్యతో నాకు ఎలాంటి సంబంధం లేదు. మేం వారిని ఎప్పుడూ పిలవం. అలాగే వారూ మమ్మల్ని పిలవరు. జడేజా వివాహం జరిగిన రెండు, మూడు నెలలకే ఈ సమస్య వచ్చింది. ఇప్పుడు నేను జామ్‌నగర్‌లో ఒక్కడినే ఉంటున్నా. రవీంద్ర వేరుగా ఉంటున్నారు. ఒకే నగరంలో ఉన్నా మా మధ్య దూరమే ఉంది. ఎందుకో నాకూ తెలియదు. అతడు నా కుమారుడు. కానీ, నా మనసు బాధ పెట్టాడు. నేను ఏదీ దాచాలని అనుకోలేదు. గత ఐదేళ్లలో నేను ఎప్పుడూ నా మనవరాలిని చూడలేదు'' అని వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఈ ఇంటర్వ్యూ సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో రవీంద్ర జడేజా ప్రకటన చేశాడు. ప్రస్తుతం జడేజా గాయం కారణంగా ఎన్‌సీఏలో విశ్రాంతి తీసుకుంటున్నాడు.

స్టార్ బ్యాటర్ డారీ మిచెల్ గాయం కారణంగా జట్టుకు దూరం

సఫారీలతో జరగబోయే రెండో టెస్టుకు ముందుగా న్యూజిలాండ్‌కు గట్టి షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ డారీ మిచెల్ గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడు. ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో అతడి బొటనవేలుకు గాయం అయింది..అది కాస్తా తీవ్రతరం కావడంతో టీం మేనేజ్‌మెంట్ మిచెల్‌కు రెస్ట్ ఇచ్చింది. ఇదిలా ఉండగా.. మిచెల్ తన గాయం నుంచి కోలుకునేందుకు దాదాపు నాలుగు వారాల సమయం పట్టనున్నట్టు మెడికల్ సిబ్బంది చెబుతున్నారు. ఈ క్రమంలోనే అతడు ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్‌కు దూరంగా ఉండనున్నట్టు సమాచారం. మూడు ఫార్మాట్లకు మిచెల్ కీలక ఆటగాడు. అతడు జట్టుకు ఎంతో అవసరం. అతడికి గాయం కావడం తమ దురదృష్టం అని హెడ్‌కోచ్ గ్యారీ స్టీడ్ అన్నాడు. మరోవైపు మిచెల్ గాయం చెన్నై సూపర్ కింగ్స్ జట్టును డైలమాలో పడేసింది. గత ఏడాది జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో మిచెల్‌ను రూ. 14 కోట్లకు సీఎస్‌కే కొనుగోలు చేసింది. ఒకవేళ ఆ సమయానికి మిచెల్ కోలుకోకపోతే.. చెన్నైకు పెద్ద దెబ్బే తగలనుంది.

20 ఫోర్లు, 8 సిక్సర్లతో ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ చేసిన పాతుం నిస్సాంక

పల్లెకెల్లె వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతోన్న తొలి వన్డేలో శ్రీలంక రెచ్చిపోయి.. మరీ ఆడింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన లంకేయులు.. నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 381 పరుగులు చేశారు. ఆ జట్టు ఓపెనర్ డబుల్ సెంచరీ నమోదు చేసి రికార్డుల్లోకి ఎక్కాడు. ఓపెనర్ పాతుం నిస్సాంక.. 139 బంతులు ఎదుర్కొని ఏకంగా 210 పరుగుల భారీ స్కోర్ సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతడు 20 ఫోర్లు, 8 సిక్సర్లు బాదేశాడు. మరో ఓపెనర్ అవిష్క ఫెర్నాండో 88 పరుగులతో రాణించాడు.అంతర్జాతీయ క్రికెట్‌లో నిస్సాంకకు ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోర్ కాగా.. అతడు తన వన్డే కెరీర్‌లో ఇప్పటివరకు కేవలం 4 సెంచరీలు, 13 అర్ధ సెంచరీలు మాత్రమే నమోదు చేశాడు. ఈ 25 ఏళ్ల రైట్ హ్యాండ్ బ్యాటర్.. 24 ఏళ్ళ రికార్డును తిరగరాశాడు. సరిగ్గా 2000 సంవత్సరంలో భారత్‌పై సనత్ జైసూర్య 189 పరుగులు కొట్టి.. వన్డేలలో శ్రీలంకన్ బ్యాటర్ అత్యధిక స్కోర్ నమోదు చేశాడు. ఇప్పుడు ఆ రికార్డును తన పేరిట రాసుకున్నాడు నిస్సాంక. అలాగే గేల్(138), సెహ్వాగ్(140) బంతుల్లో డబుల్ సెంచరీ సాధించగా.. నిస్సాంక కేవలం 136 బంతుల్లోనే ఈ ఫీట్ సాధించి.. వారి రికార్డును బద్దలు కొట్టాడు. ఈ డబుల్ సెంచరీతో వన్డేలలో మొట్ట మొదటి శ్రీలంకన్ బ్యాటర్‌గా రికార్డుల్లోకి ఎక్కాడు నిస్సాంక.

అండర్ 19 ప్రపంచ కప్ రాణిస్తున్న ముగ్గురు ఆటగాళ్లు

అండర్ 19 ప్రపంచ కప్ 2024 ఫైనల్ మ్యాచ్ భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 11న జరగనుంది. సెమీస్‌లో టీమిండియా దక్షిణాఫ్రికాను ఓడించింది. ఆస్ట్రేలియా జట్టు పాకిస్థాన్‌ను ఓడించి ఫైనల్స్‌కు చేరుకుంది. ఈ టోర్నీలో భారత్ తరపున ముగ్గురు ఆటగాళ్లు అద్భుతంగా రాణించారు. కెప్టెన్ ఉదయ్ సహారన్, ముషీర్ ఖాన్, సౌమ్య పాండే ప్రత్యర్థి జట్లకు తలనొప్పిగా మిగిలారు. ముగ్గురూ అద్భుతంగా రాణించారు.టీమ్ ఇండియా కెప్టెన్ ఉదయ్ చాలా మ్యాచ్‌ల్లో మంచి ప్రదర్శన చేశాడు. ఇప్పటి వరకు టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన లిస్టులో అగ్రస్థానంలో ఉన్నాడు. ఉదయ్ 6 మ్యాచ్‌ల్లో 389 పరుగులు చేశాడు. నేపాల్‌పై సెంచరీ సాధించాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన సెమీ ఫైనల్‌లో అతను 81 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఐర్లాండ్‌పై ఉదయ్ కూడా 75 పరుగులు చేశాడు.టోర్నీలో ఇప్పటివరకు అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మెన్ ముషీర్ రెండో స్థానంలో నిలిచాడు. 6 మ్యాచ్‌ల్లో 338 పరుగులు చేశాడు. ఈ సమయంలో ముషీర్ 2 సెంచరీలు చేశాడు. న్యూజిలాండ్‌పై బలమైన ప్రదర్శన చేశాడు. ముషీర్ 131 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఐర్లాండ్‌పై 118 పరుగులు చేశాడు.

1000 సార్లు జై శ్రీరామ్ అన్నా తప్పేముంది

నేను ఇండియన్ ముస్లిం:మహ్మద్ షమీ

స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో భారత్‌ను ఫైనల్ చేర్చడంలో కీలక పాత్ర పోషించాడు స్టార్ పేసర్ మహ్మద్ షమీ. అయితే ఆ తర్వాత గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న షమీ.. అయోధ్య రామ మందిరంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అలాగే ఒక మ్యాచ్ లో షమీని చూసి అభిమానులు జై శ్రీరామ్ నినాదాలు చేయడంపైనా రియాక్ట్ అయ్యాడు. అందులో తప్పేముందంటూ తన మత సామరస్యాన్ని చాటుకున్నాడు. 'ప్రతి మతంలోనూ ఓ ఐదు, పది మంది అవతలి మతం వాళ్లంటే ఇష్ట పడరు. అందులో నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. అయోధ్యలో రామ మందిరాన్ని కట్టినప్పుడు జై శ్రీరామ్ అనడంలో సమస్య ఏముంది. దానిని వెయ్యిసార్లు చెప్పనివ్వండి. ఒకవేళ నేనూ అల్లాహు అక్బర్ నినాదాలు చేయాలనుకుంటే వెయ్యిసార్లు చేస్తాను. అందు లో తప్పేముంది. ఓ ముస్లిం, అందులోనూ ఓ ఇండియన్ అయినందుకు నేను చాలా గర్వ పడతాను' అని షమీ తన మత సామరస్యా న్ని చాటుకున్నాడు. ఇక గతేడాది జరిగిన వరల్డ్ కప్ లో శ్రీలంకతో మ్యాచ్ లో రజితను ఔట్ చేసిన తర్వాత షమి మోకాళ్లపై కూర్చున్నాడు. దీంతో అతడు నమాజ్ చేయబోయాడన్న విమర్శలు వచ్చాయి. అయితే తాను భారత దేశంలో ఉన్నడన్న సంగతి గుర్తుకు వచ్చి ఆగిపోయాడని పాకిస్తాన్ మీడియా కథనాలు గుప్పించింది. దీనిపై మరోసారి స్పందించాడు షమీ. ' మ్యాచ్ లో నేను సజ్దా చేయబోయానని అంటున్నారు. కానీ నేను అలా చేయలేదు. కొందరు నా దేశం గురించి, మరికొందరు నా మతం గురించి మాట్లాడారు. ఆ సమయంలో నా బౌలింగ్‌ను ప్రశంసించకుండా ఈ వివాదా న్ని మాత్రం హైలెట్ చేశారు . నేను అప్పటికే వరుసగా ఐదో ఓవర్ వేశాను. అలసటతో మోకాళ్లపై కూర్చుండిపోయాను. నేనో ముస్లిం. అలాగే నేను ఇండియన్ ను కూడా. నాకు నా దేశమే తొలి ప్రాధాన్యత' అని చెప్పుకొచ్చాడు షమీ. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

స్టార్ బ్యాటర్ డారిల్ మిచెల్ గాయం

దక్షిణాఫ్రికాతో జరగబోయే రెండో టెస్టుకు ముందుగా న్యూజిలాండ్‌కు భారీ షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ డారిల్ మిచెల్ గాయం కారణంగా రెండో టెస్టుకు దూరమయ్యాడు. ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో అతడి బొటన వేలుకు గాయం కాగా.. అది తీవ్రతరం కావడంతో మిచెల్‌కు రెస్ట్ ఇవ్వాలని న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు నిర్ణయించింది. మిచెల్ స్థానంలో బౌలింగ్ ఆల్‌రౌండర్ విల్ ఓరూర్క్‌ను జట్టులోకి తీసుకున్నట్లు న్యూజిలాండ్ బోర్డు ప్రకటించింది. డారిల్ మిచెల్ గాయం నుంచి కోలుకోవడానికి దాదాపు నాలుగు వారాల సమయం పట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో స్వదేశంలో ప్రపంచ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో జరగబోయే టీ20 సిరీస్‌కు కూడా అతడు దూరమయ్యే ఛాన్స్ ఉంది. మిచెల్ మూడు ఫార్మాట్లలో మాకు కీలక ఆటగాడు, అతడు గాయపడటం మా దురదృష్టం అని కివీస్ హెడ్‌కోచ్ గ్యారీ స్టీడ్ అన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో న్యూజిలాండ్ 281 ??పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. కివీస్ విజయంలో మిచెల్ కీలక పాత్ర పోషించాడు.ఐపీఎల్ 2024కు ముందు డారిల్ మిచెల్ గాయం చెన్నై సూపర్ కింగ్స్‌ను ఆందోళన కలిగిస్తోంది. అయితే ఐపీఎల్ ఆరంభానికి ఇంకా నెలకు పైగా సమయం ఉండడంతో మిచెల్ కోలుకునే ఛాన్స్ ఉంది. గతేడాది జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో మిచెల్‌ను రూ. 14 కోట్లకు చెన్నై కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ 2023లో మిచెల్ రాణించిన విషయం తెలిసిందే. అందుకే మిగతా ఫ్రాంచైజీలతో పోటీపడి చెన్నై అతడిని కొనుగోలు చేసింది. మిచెల్ రాకతో సీఎస్‌కే మిడిల్ ఆర్డర్ పటిష్టంగా మారింది.

భారత జట్టును వెంటాడుతోన్న గాయాల బెడద

మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్‌కు గాయం

స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భారత జట్టును గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే గాయాల కారణంగా బ్యాటర్ కేఎల్ రాహుల్, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా జట్టుకు దూరంగా కాగా.. తాజాగా మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్‌కు గాయం తిరగబెట్టింది. వెన్ను గాయం కారణంగా ఇంగ్లండ్‌తో జరిగే చివరి మూడు టెస్టు మ్యాచ్‌లకు శ్రేయాస్ దూరమయ్యే అవకాశం ఉంది. తీవ్రమైన వెన్ను నొప్పితో బాధపడుతున్న శ్రేయాస్.. ప్రస్తుతం బెంగళూరులోని ఎన్‌సీఏలో చేరినట్లు సమాచారం. ఇంగ్లండ్‌తో మిగిలిన మూడు టెస్టులకు శ్రేయాస్ అయ్యర్ దూరం కానున్నట్లు ఓ జాతీయ మీడియా తన కథనంలో పేర్కొంది. వెన్ను, గజ్జల్లో గాయంతో అతడు బాధపడుతున్నాడట. శ్రేయాస్ సామగ్రిని ముంబైలోని అతని ఇంటికి పంపారట. గత సంవత్సరం వెన్ను గాయంకు అతడు శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలిసిందే. శ్రేయాస్ తిరిగి ఐపీఎల్ 2024తో మైదానంలో అడుగుపెట్టనున్నట్లు సమాచారం. టెస్ట్ సిరీస్‌లో ఇప్పటి వరకు రెండు టెస్టులు ఆడిన శ్రేయాస్.. అంచనాలను అందుకోలేకపోయాడు. నాలుగు ఇన్నింగ్స్‌లలో 104 పరుగులు మాత్రమే చేశాడు.ఇంగ్లండ్‌తో మిగిలిన మూడు టెస్టులకు భారత జట్టును అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ శుక్రవారం నాడు ప్రకటించే ఛాన్స్ ఉంది. ఓవైపు జట్టును గాయాలు వెంటాడుతుంటే.. మరోవైపు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ అందుబాటుపై ఇంకా సందిగ్ధం నెలకొంది. ఇప్పటివరకు అయితే విరాట్ నుంచి ఎటువంటి సమాచారం లేదని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో చివరి మూడు టెస్టులకు రజిత్ పాటిదార్, సర్ఫరాజ్ ఖాన్‌ను కొనసాగించే అవకాశముంది. ఫిబ్రవరి 15 నుంచి రాజ్‌కోట్‌లో మూడో టెస్టు ప్రారంభం కానుంది. ఇరు జట్లు ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-1తో సమంగా ఉన్నాయి.

అయోధ్య రాముడి సేవలో బిగ్ బి

బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ అయోధ్యలోని రామ మందిరాన్ని మరోసారి సందర్శించారు. శుక్రవారం ముంబై నుంచి అయోధ్యకు వెళ్లిన బిగ్‌బీ.. బాలరాముడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. భారీ భద్రత మధ్య బిగ్‌బీ ఆలయం నుంచి బయటకు వస్తున్న వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. కాగా, అమితాబ్ బచ్చన్ నెల రోజుల వ్యవధిలోనే అయోధ్య రామ మందిరాన్ని సందర్శించడం ఇది రెండో సారి. గత నెల 22వ తేదీన బాలరాముడి ప్రాణ ప్రతిష్టకు హాజరైన విషయం తెలిసిందే. ప్రధాని మోదీ చేతులమీదుగా అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకలకు బిగ్‌బీతోపాటు సినీ, రాజకీయ సహా పలు రంగాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు హాజరై శ్రీరాముడిని దర్శించుకున్నారు. అప్పుడు రాముడి దర్శనానికి సంబంధించిన ఫొటోలను కూడా బిగ్‌బీ సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'రామచంద్రకీ జై' అంటూ దివ్యమైన రూపంలో గర్భగుడిలో కొలువుదీరిన బాలరాముడిని దర్శించుకుంటున్న ఫొటో, ఆలయం చిత్రాలను అభిమానులతో పంచుకున్నారు.

'ఐ హేట్ లవ్'. 'నేనూ ప్రేమలో పడ్డాను'

16న విడుదలకు సిద్ధం

సుబ్బు, శ్రీవల్లి, కిట్టయ్య ప్రధాన పాత్రలలో నటిస్తోన్న చిత్రం 'ఐ హేట్ లవ్'. 'నేనూ ప్రేమలో పడ్డాను' అనేది ఉపశీర్షిక. వెంకటేష్. వి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ చిత్రాన్ని డాక్టర్ బాల రావి నిర్మించారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను 'గుడుంబా శంకర్' చిత్ర దర్శకుడు వీరశంకర్ చేతుల మీదుగా మేకర్స్ విడుదల చేశారు. ఇదే కార్యక్రమంలో చిత్ర విడుదల తేదీని కూడా ప్రకటించారు. ఫిబ్రవరి 16న ఈ చిత్రం థియేటర్లో విడుదల కానుంది.ట్రైలర్ విడుదల చేసిన అనంతరం డైరెక్టర్ వీర శంకర్ మాట్లాడుతూ.. ట్రైలర్ చాలా బాగుంది. సహజత్వంగా చాలా బాగా చిత్రీకరించారని, అన్నివర్గాల వారికి ఈ చిత్రం నచ్చుతుందని అన్నారు. ప్రేక్షకులు మంచి చిత్రాలను ఎప్పుడూ ఆదరిస్తారు. ఫిబ్రవరి 16న వస్తున్న ఈ సినిమాని కూడా ప్రేక్షకులు మంచి సక్సెస్ చేస్తారని కోరుతూ.. చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. నిర్మాత డాక్టర్ బాల రావి మాట్లాడుతూ.. కథ పరంగా ఎక్కడా రాజీపడకుండా అద్భుతంగా తెరకెక్కించాము. గోదావరి ఒడ్డున కూర్చుంటే ఎంత ప్రశాంతంగా ఉంటుందో.. మా సినిమా అంత ప్రశాంతంగా ఆస్వాదించవచ్చని తెలిపారు. కో- ప్రొడ్యూసర్ పాలగుమ్మి వెంకట కృష్ణ మాట్లాడుతూ మంచి చిత్రాలను ఎప్పుడూ ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతో ఈ చిత్రం తీశామన్నారు. చిత్ర దర్శకుడు వెంకటేష్. వి మాట్లాడుతూ.. గోదావరి జిల్లా యాసతో పూర్తిగా కోనసీమ పరిసరప్రాంతాల్లో ఈ సినిమా చిత్రీకరణ చేయడం జరిగింది. ఇది యూత్‌ని బాగా ఆకట్టుకునే సందేశాత్మక చిత్రం. పెద్దపల్లి రోహిత్ సంగీతాన్ని అందించారు. పాటలకి మంచి స్పందన వచ్చింది, మా సినిమాని ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. అంగర శివ సాయి గౌడ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్న ఈ సినిమా తెలుగు రాష్ట్రాల్లో ఏస్‌కెయల్‌ఎమ్ మోషన్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదలకానుంది.

సైలెంట్‌గా సినిమా చేసేస్తున్న అనుష్క

టాలీవుడ్ అగ్ర కథానాయిక, మహిళా ప్రాధాన్యం ఉన్న పాత్రలకు కేరాఫ్ స్వీటీ అనుష్క ఈ మధ్య సినిమాల్లో నెమ్మదించింది. కథల ఎంపికలో ఎప్పుడు ఆచితూచి అడుగులేస్తుంది. ఏ పాత్ర పడితే అది చేయకుండా వచ్చిన అవకాశాల్లో తనకు ఏది నప్పుతుందో చూసుకుని మాత్రమే సినిమాలు అంగీకరిస్తుంది. గత ఏడాది 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించింది. ఆ తర్వాత తన తాజా చిత్రంపై ఎలాంటి అప్‌డేట్ రాలేదు. అయితే ఆమె తెలుగులో ఇప్పటికే ఓ చిత్రాన్ని సైలెంట్‌గా పట్టాలెక్కించినట్లు తెలిసింది. ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్నట్లు, యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్నట్లు సమాచారం. క్రిష్ శైలికి తగ్గట్టు ఓ బలమైన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోందని.. ఛాలెంజింగ్ పాత్రను అనుష్క పోషిస్తుందని ప్రచారం జరుగుతోంది. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాని త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం అనుష్క మలయాళంలో 'కథనార్' అనే చిత్రంలో నటిస్తోంది. మలయాళంలో ఆమె నటిస్తున్న తొలి చిత్రమిది. క్రిష్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో 'హరిహర వీర మల్లు' చిత్రంతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం పవన్ రాజకీయాలతో బిజీగా ఉండటంతో ఆ చిత్రం ఢిలే అవుతోంది. ఈ గాప్ లో క్రిష్ ఓ చిత్రం చేయాలనే భావనతో అనుష్కతో సినిమా చేస్తున్నట్లు తెలిసింది

విజయ్‌తో బోయపాటి శ్రీను

టాలీవుడ్ మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్‌ల కాంబోలో త్వరలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇంతకుముందు సరైనోడు సినిమా రాగా ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుంగా అల్లు అర్జున్‌కు మాస్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. ఇక 2016 తర్వాత అల్లు అరవింద్, బోయపాటి చేతులు కలుపుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మొదట అల్లు అర్జున్‌తో ఈ సినిమా ఉండబోతుందని అందరూ అందరూ అనుకున్నారు. కానీ బాలయ్యతో బోయపాటి అఖండ 2 ప్లాన్ చేస్తున్నట్లు ఈ సినిమాకు అల్లు అరవింద్ నిర్మాతగా వ్యవహరించనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలు వైరల్ అవుతునే మరో క్రేజీ న్యూస్ బయటకు వచ్చింది.బోయపాటి శ్రీను, అల్లు అరవింద్‌ల కాంబోలో వచ్చే ప్రాజెక్ట్‌లో రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ హీరోగా నటించనున్నట్లు సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక లైగర్ వంటి భారీ డిజస్టార్ తర్వాత క్లాస్ సినిమాలు చేసుకుంటూ వెళుతున్న విజయ్ మరోసారి మాస్ ఇమేజ్ కోసం బోయపాటితో చేతులు కలుపుతాడా లేదా అనేది త్వరలోనే చూడాలి.

గజిబిజి గందరగోళంగా ఈగిల్



రవితేజ కథానాయకుడిగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకుడిగా 'ఈగల్' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రవితేజ కెరీర్‌లో ఈ సినిమా కూడా పెద్ద బడ్జెట్ మూవీ అవుతుంది. ఇందులో అనుపమ పరమేశ్వరన్ ఒక ముఖ్యపాత్రలో కనిపించగా, కావ్య థాపర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా ప్రచార చిత్రాలు ఈ సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఢిల్లీలోని ఒక జాతీయ వార్తాపత్రికలో పనిచేసే జర్నలిస్ట్ నళిని రావు (అనుపమ పరమేశ్వరన్) అనుకోకుండా ఒక చేనేత వస్త్రాన్ని చూస్తుంది, ఆసక్తిగా అది ఎక్కడనుండి వచ్చింది, అది తయారు చేసే వ్యక్తి గురించి ఆరా తీసి ఒక చిన్న వార్తగా పత్రికలో రాస్తుంది. ఆ వార్త చూసిన ఇంటిలిజెన్స్, రా డిపార్టుమెంట్స్ రంగంలోకి దిగి ఆ పేపర్ ఒకరోజు ప్రింట్ అవకుండా అడ్డుకొని, ఆ వార్త ఎలా వచ్చింది, ఎవరు రాసారు అని ఆరా తీస్తారు. పత్రిక యాజమాన్యం ఆ వార్త రాసిన నళినిని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తారు. అప్పుడు నళినికి ఆ వ్యక్తి ఎవరో తెలుసుకోవాలన్న ఆసక్తి పెరిగి మదనపల్లి వచ్చి అక్కడ తన పరిశోధన ప్రారంభిస్తుంది. అతను అక్కడ పత్తిని పండించి చేనేత కార్మికులకు అండగా వున్నాడు అని తెలుస్తోంది. అతని గురించి చాలా లోతుగా పరిశోధన మొదలుపెట్టిన నళినికి సహదేవ్ వర్మ గురించి అనేక ఆసక్తికరమైన అంశాలు తెలుస్తాయి. భారతదేశంతో పాటు విదేశీ ప్రభుత్వాలు కూడా ఈ సహదేవ్ వర్మ గురించి వెదుకుతున్నారని, ఎక్కడో యూరప్‌లో మారణాయుధాలు ఈగల్ పేరుపై దొంగతనంగా సప్లై చేసే అతను.. ఇక్కడ సహదేవ్ వర్మగా ఎందుకున్నాడు? అతని భార్య రచన (కావ్య థాపర్)కి ఏమైంది? అన్నదే కథ. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తీసిన ఈ 'ఈగల్' కూడా కెజిఎఫ్ కోవలోకి వస్తుంది. సినిమా అనుపమ పరమేశ్వరన్ కథ చెప్పడంతో మొదలవుతుంది.

మేకప్ తీసేసి రమ్మన్న మణిరత్నం సార్

అలనాటి జ్ఞాపకాలు నెమరేసుకున్న ప్రీతిజింటా

బాలీవుడ్ నటులు షారుఖ్ ఖాన్, మనీషా కొయిరాలా, ప్రీతి జింటా ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం 'దిల్ సే' ఈ సినిమాకు కోలీవుడ్ స్టార్ దర్శకుడు మణిరత్నం దర్శకత్వం వహించాడు. ఇక ఈ సినిమాతోనే ప్రీతి జింటా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా విషయాలను గుర్తు చేసుకుంటూ.. 26 ఏండ్ల తర్వాత ఒక స్పెషల్ పోస్ట్ పెట్టింది. ఈ ఫొటోను 'దిల్ సే' మూవీ సెట్‌లో మొదటి రోజు తీశారు. ఈ సినిమాలో అవకాశం రాగానే మణిరత్నం సర్, షారుఖ్ ఖాన్‌లతో పని చేయడానికి ఆత్రుతగా ఎదురు చూశా. మణి సార్ నన్ను ఫస్ట్ చూడగానే నా దగ్గరకి వచ్చి ముఖం కడుక్కొని రమ్మని నవ్వుతూ చెప్పారు. అయితే నేను జోక్ చేస్తున్నారనుకున్నా. సార్? నా మేకప్ పోతుంది అన్నాను. నాకు కూడా కావలసింది అదే.. దయచేసి మీ ముఖం కడుక్కోండి అన్నాడు. దీంతో మేకప్ తీసేశాను. ఆ తర్వాత తీసిన క్లోజప్ షాట్ అద్భుతంగా వచ్చింది. ఈ ఫొటో నా తొలి సన్నివేశంలోనిది. ఇంత అందమైన ఫొటో తీసిన మా ఫొటోగ్రఫీ డైరెక్టర్ సంతోష్ శివన్‌కు ధన్యవాదాలు అంటూ ప్రీతి జింటా రాసుకోచ్చింది. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
10 ఫిబ్రవరి 2024

ఉద్యమ జర్నలిస్టులకు అన్ని విధాలా తోడుంటాం

● సంఘం లోగోను ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : ఉద్యమ జర్నలిస్టులకు అన్ని విధాలా తోడుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం (టీయూజేఎస్) లోగోను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టుల సంక్షేమం, వారి అభివృద్ధి కోసం గత ప్రభుత్వం విఫలం చెందిన నేపథ్యంలో ఉద్యమ జర్నలిస్టుల సంఘం ఏర్పాటు చేస్తున్నట్లు, నూతన ఉత్తేజంతో యువ జర్నలిసులను కూడా కలుపుకొని పోయేందుకు కృషి చేస్తున్నట్లు టియూజెఎస్ కన్వీనర్ ఎం.ఎం.రహమాన్ తెలిపారు. ముఖ్యమంత్రి తమ విజ్ఞప్తికి స్పందించి లోగో ఆవిష్కరిస్తూ ఈ సంఘాన్ని అత్యున్నత ప్రాధాన్యతలో గుర్తించాలని, అక్కడికక్కడే సమాచార శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసినందుకు సీఎంకు రహమాన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమానికి సహకరించిన ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, సీఎంవో చీఫ్ పిఆర్‌ఓ అయోధ్యరెడ్డిలకు, సంఘం నేతలు ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు మునీర్, కందుకూరి రమేష్‌బాబు, యాటకర్ల మల్లేష్, పసునూరి రవీందర్, తాటికొండ రమేష్‌బాబు, సాధిక్, ఖాసిపేట నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరోజు నా ఆహారంలో మిల్లెట్స్ ఉండాల్సిందే..

● గవర్నర్ తమిళ్ సై సౌందర్ రాజన్

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 9(జనంసాక్షి) : శక్తినిచ్చే చిరుధాన్యాలకు ప్రాముఖ్యత పెరిగిందని జీవితంలో ప్రతిరోజు వీటిని వినియోగిస్తే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై సౌందర్ రాజన్ పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఐకార్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ కి 9 సంవత్సరాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేను ఉత్సాహంగా 24 గంటలు పని చేస్తున్నానంటే దానికి మిల్లెట్స్ కారణమని , తన కోసం రాజభవన్ కి వచ్చే అతిథులకు మిల్లెట్స్ విందు భోజనం గా అందిస్తానని ఆమె అన్నారు. ప్రధాని మంత్రి చిరుధాన్యాలపై దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించారని రేషన్ షాపుల్లో మిల్లెట్స్ ను అందిస్తే బాగుంటుందని నా అభిప్రాయం అని ఆమె వ్యక్తపరిచారు. ఇంటర్నేషనల్ యోగ గా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచానికి యోగా దినోత్సవం పరిచయం చేశాడని దీంతో ప్రపంచవ్యాప్తంగా యోగాన్ని అనుసరిస్తున్నారని ఇది మోడీ వల్లనే సాధ్యమైందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పీవీకి భారతరత్న గర్వకారణం

● అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : భారత మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణల పితామహుడు, తెలంగాణ ముద్దుబిడ్డ పాములపర్తి వెంకట నరసింహారావు (పివి నర్సింహారావు)కు భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్నను ప్రకటించడం పట్ల అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. పివి నరసింహారావుకు భారతరత్న అవార్డు దక్కడం యావత్ తెలంగాణ జాతికి గర్వకారణమని అన్నారు. ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ప్రధానమంత్రిగా ఏ పదవులు చేపట్టినా ఆ పదవులకు పివి నర్సింహారావు వన్నె తెచ్చారని మంత్రి కొనియాడారు. పివి నరసింహారావు ప్రధానిగా వుండగా అమలుచేసిన ఆర్థిక సంస్కరణలే నేడు దేశం ప్రపంచంలోనే ఉత్తమ ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలిచేందుకు హేతువుగా నిలిచాయని అన్నారు. రాజకీయ నాయకుడిగానే కాకుండా సాహితీవేత్తగా, బహుభాషా కోవిదుడిగా తన ప్రజ్ఞా పాటవాలు చాటిని మహనీయుడని పివి అని మంత్రి అన్నారు. పివి లాంటి అపర చాణక్యుడు మరొకరు లేరని కీర్తించారు. పివి ఆశయాల సాధనకు తెలంగాణ ప్రజాప్రభుత్వం అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నదని అన్నారు.

ఐవీఎఫ్ ఉచిత వైద్యశిబిరం విజయవంతం

● శిబిరాన్ని ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : అంతర్జాతీయ వైశ్యఫెడరేషన్ మేడ్చల్ జిల్లా వారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఉప్పల్, రామంతపూర్‌లోని నల్ల పోచమ్మ తల్లి గుడి దగ్గర ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఐవీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా, ట్రై కలర్ హాస్పిటల్ ట్రై కలర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన శిబిరం అనూహ్య స్పందనతో మద్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. ఇందులో చాలా మంది ఉచిత ఆరోగ్య పరీక్షలు , వైద్యసేవలు వినియోగించుకున్నారు. షుగర్, బి.పి., థైరాయిడ్ వ్యాధులకు ఉచితముగా పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణ వైద్యబృందంతో నిర్వహించారు. ఈ శిబిరంలో ఆరోగ్య సలహాలు సూచనలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. తదనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో షుగర్, బి.పి.థైరాయిడ్ వంటి జబ్బులు సర్వసాధారణమయ్యాయని, ప్రతీరోజు శారీరకశ్రమ,వ్యాయామం,నడక చేస్తూ ఆరోగ్య, ఆహార నియమాలను పాటిస్తూ జీవనశైలిలో మార్పు చేసుకోవడం వలన ఆనందమయ జీవనం కొనసాగించాలని అన్నారు. ఈ రోజుల్లో ఖరీదైన వైద్యపరీక్షలు, వైద్యసేవలు ఉచితంగా అందజేసిన ట్రై కలర్ హాస్పిటల్ వారిని, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా వారిని లబ్ధిదారులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభు పాండయ్య గుప్త, మేడ్చల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రమేష్ గుప్తా అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్, ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ బోనగిరి శ్రీనివాసులు గుప్త,అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ యూత్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేష్ గుప్తా, ట్రెజరర్ బోనగిరి శ్రవన్ గుప్త, ఉప ట్రెసరర్ పూరే నగేష్ గుప్త, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా సభ్యులు, నాయకులు,వైద్య సిబ్బంది ,ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పీవీకి భారత రత్న రావడంలో కెసిఆర్ కృషి గొప్పది

● ప్రధాని మోడీకి ధన్యవాదాలు

● ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : మాజీ ప్రధానమంత్రి దివంగత పీవీ నరసింహారావుకి దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న దక్కడం చాలా సంతోషంగా ఉందని ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం తెలిపారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషాకోవిదుడు, ఆర్థిక సంస్కరణల సృష్టికర్త అన్నింటికీ మించి తెలంగాణ బిడ్డ , ఇది తెలంగాణా ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు అనిల్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో నాడు పీవీకి భారత రత్న ఇవ్వాలని మొదటిసారిగా డిమాండ్ చెయ్యడమే కాకుండా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన ఘనత కెసిఆర్ దేనని గుర్తు చేశారు. తమ డిమాండ్ ను గౌరవించి భారత రత్న ప్రకటించినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోడీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ స్వరాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో వివిధ కార్యక్రమాల ద్వారా పీవీకి ఘనమైన నివాళిని అర్పించింది బీ.ఆర్.యస్ పార్టీ అని, వారి శతజయంతి వేడుకలని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడమే కాకుండా హైదరాబాద్ లో వారి విగ్రహ ఏర్పాటు ఘనత కూడా కెసిఆర్ గారిదేనని, పార్టీలకతీతంగా తెలంగాణ మట్టి మనుషులని గౌరవించిన గొప్పతనం కెసిఆర్‌దని, ఈ సందర్భంగా పీవీకి భారత రత్న రావడంలో కెసిఆర్ కృషిని అభినందిస్తునట్టు అనిల్ తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ పివి గారికి చేసిన అవమానాన్ని ఇప్పటికీ దేశం మర్చిపోలేదని ముఖ్యంగా తెలంగాణ ప్రజలు ఎప్పటికీ వీరిని క్షమించరని, నేటి భారత రత్న పురస్కారం వారి నీచ రాజకీయాలకు చెంప పెట్టు లాంటిదని అనిల్ తెలిపారు.

డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్, పీవి నరసింహరావులకు భారతరత్న పట్ల హర్షం

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్, పీవి నరసింహరావులకు భారతరత్న పట్ల మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భారత హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్, మాజీ ప్రధాని పీవీ నరసింహారావులకు భారతరత్న హర్షణీయమన్నారు. ఆయన బతికుండగానే ఈ అవార్డు అందించాల్సిందన్నారు. అప్పుడు ఆయనతో పాటు వ్యవసాయరంగ నిపుణులు, అభిమానులు అందరూ సంతోషించేవారని, ఇప్పటికైనా ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ ఆహార అవార్డ్ (వరల్డ్ ఫుడ్ ప్రైజ్) పొందిన తొలి భారతీయుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్, డాక్టర్ నార్మన్ బోర్లాగ్ (సుప్రసిద్ధ అంతర్జాతీయ వ్యవసాయ శాస్త్రవేత్త)తో కలిసి స్వామినాథన్ చేసిన పరిశోధనల మూలంగానే దక్షిణ అమెరికా దేశాలలో, ఆఫ్రికాలో, ఆసియా ఖండంలో భిన్న పంటలను అధిక ఉత్పత్తులతో ప్రధానంగా వరి, గోధుమ కోటాను కోట్ల మంది పండించి ప్రపంచ ఆహార అవసరాలను తీరుస్తుండడం వారి పరిశోధనల ఫలితమేనన్నారు. తెలంగాణ వ్యవసాయం గురించి వారిని స్వయంగా కలిసి మాట్లాడడం గొప్ప అనుభవం, అనుభూతి తెలంగాణ వ్యవసాయాన్ని వారు కీర్తించడం మా జీవితానికి ధన్యం అనిపించిందన్నారు. అలాంటి శాస్త్రవేత్తను ప్రపంచం మళ్లీ చూస్తుందని భావించలేం .. వారికి భారతరత్న ఇవ్వాలని గతంలోనే డిమాండ్ చేశామన్నారు. ఇప్పటికైనా డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్, బహుభాషా కోవిదుడు పీవి గారికి భారతరత్న అవార్డులు ప్రకటించడం సంతోషమన్నారు. డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్, బహుభాషా కోవిదుడు పీవి నరసింహరావు గార్లకు భారతరత్న అవార్డులు ప్రకటించడం పట్ల ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

పీవీకి భారతరత్న పట్ల మహేష్ బిగాల హర్షం

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : తెలుగు జాతి గర్వించదగ్గ భారత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు భారత అత్యున్నత పురస్కారం భారతరత్న ఇచ్చినందుకు సంతోషం పీవీ జయంత్యుత్సవాల కమిటీ సభ్యుడు, మహేష్ బిగాల ఆనందం వ్యక్తం చేసారు. ఆయన మాట్లాడుతూ కెసిఆర్ తలపెట్టిన పీవీ జయంతి శతాబ్ది ఉత్సవాలను ఏడాది పొడవునా నిర్వహించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు శత జయంతి వేడుకలు 28 జూన్, 2021న విజయవంతంగా పూర్తి చేసామని, కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. పీవీకి భారతరత్నను సాధించే దిశగా ఏకంగా ఆన్‌లైన్‌లో ఓ పెద్ద ఉద్యమాన్నే మొదలు పెట్టిన విషయం గుర్తు చేసారు. ప్రపంచం అంతటా వున్నా ఎన్నారైల హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారత రత్న ఇవ్వడానికి కృషి చేసిన మోడీకి ఎన్నారైల తరపున ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ మహిళలు ఆర్థిక సాధికారత

● సామాజిక భద్రతతో ఎదిగి ముందుకు సాగాలి...

● మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్క పిలుపు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు, యువతులు, ఆడబిడ్డలంతా ఆర్థిక సాధికారత... తద్వారా సామాజిక భద్రతను అందిపుచ్చుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్క అన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధి చంద్ర రాజేశ్వరరావు(సిఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి శుక్రవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సిఆర్ ఫౌండేషన్ కు రాష్ట్ర సిపిఐ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ అధ్యక్షత వహించగా వివిధ కోర్సులను పూర్తి చేసిన మహిళలు, యువతులకు మంత్రి సీతక్క, సిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కే నారాయణ, ఫౌండేషన్ డైరెక్టర్ కృష్ణకుమారి తదితరులు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆకాశంలో సౌభాగమైన మహిళ ప్రస్తుతం అన్ని రంగాలలో రాణిస్తుందని, సామాజిక బాధ్యత, భద్రతను కూడా అందుకొని ముందుకు సాగినప్పుడే సమాజ మనుగడ సిద్ధిస్తుందని అన్నారు. నాటి మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, భగత్ సింగ్ తదితరులు దేశం కోసం, భవిష్యత్ తరాలకోసం తమ మాన, ధన, ప్రాణాలను తృణప్రాయంగా భావించి చరిత్రలో నిలిచిపోయారని... తెలంగాణ ప్రాంతం విషయానికి వస్తే చంద్ర రాజేశ్వరరావు, ఆరుట్ల రమాదేవి తదితరులు తెలంగాణ సాయుధ పోరాటాన్ని కొనసాగించి దొరలు, భూస్వాముల అహంకారాన్ని అదిమిపెట్టి ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై తమ జీవితాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. ఆనాటి నేతలు, వారి కోవకు చెందిన నేటితరం నాయకులు సిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, రాష్ట్ర సిపిఐ నేత డాక్టర్ కె. నారాయణ ఫౌండేషన్కు అధ్యక్షులుగా ఉండడం ఎంతో శుభ సూచకమని, ఆయన ఆధ్వర్యంలో సి ఆర్ ఫౌండేషన్ మరింత గొప్పగా వికసించడంతోపాటు మహిళల రంగానికి ఎంతో స్ఫూర్తిదాయకంగా, అంతకుమించి ఆయన అనుభవ సారాన్ని ఉపయోగించుకొని రాష్ట్ర మహిళలు ఉన్న సస్థానాలకు చేరుకోవడానికి అవకాశం లభించినట్టేనని మంత్రి సీతక్క పునరుద్ఘాటించారు. సిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు, యువతుల కోసం స్వామి రామానంద తీర్థ ట్రస్ట్, కోటివీటి ఇండియా లిమిటెడ్ అనేక కార్యక్రమాలను, శిక్షణ తరగతులను నిర్వహిస్తుండడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. ఇప్పటికే సిఆర్ ఫౌండేషన్ నేతృత్వంలో దాదాపు 12 వేల మంది యువతులు, మహిళలు పలు శిక్షణా తరగతులను అందుకొని బయట వివిధ రంగాలలో స్థిరపడడం జరిగిందని, అలాంటి వారంతా తమలాంటి మరికొంతమంది మహిళలు, యువతులకు చేయూతల అందిస్తే బాగుంటుందని మంత్రి ఆశాభవం వ్యక్తం చేశారు. తాను కూడా ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చిన బిడ్డనేనని... అందుకే తనలాంటి మహిళలు, యువతులు సిఆర్ ఫౌండేషన్ లో వివిధ రంగాలలో శిక్షణ తీసుకోవడానికి ప్రభుత్వపరంగా అన్ని రంగాలుగా సహాయ సహకారాలను అందిస్తానని తెలియజేసుకుంటూ తనవంతుగా లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటిస్తున్నానని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, కోటివీటి ఇండియా లిమిటెడ్ చైర్మన్ విజయ్, శిక్షణలో ఉత్తీర్ణత సాధించిన మహిళలు, యువతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో/మహాదేవపూర్, (జనంసాక్షి): మారుమూల గ్రామంలో పశువుల కాపరిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవిస్తున్న ఓ నిరుపేద కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. భార్య గర్భసంచి ఆపరేషన్ కోసం భూపాలపల్లి జిల్లా కేంద్రానికి తీసుకువచ్చిన పిట్టల సారయ్య అనే వ్యక్తి ప్రమాదవశాత్తు లారీ యాక్సిడెంట్లో చనిపోవడంతో ఆ నిరుపేద కుటుంబం కన్నీటి సంద్రంలో మునిగిపోయింది. అత్యంత విషాదకర ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కన్నెపల్లికి చెందిన పిట్టల సారయ్య(42), రజిత దంపతులకు కుమారుడు, కూతురు సంతానం ఉన్నారు. గ్రామంలో పశువుల కాపరిగా పనిచేస్తూ సారయ్య కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా భార్య రజితకు తరచు కడుపునొప్పి వస్తుండడంతో భార్యభర్తలిద్దరు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సురక్ష హాస్పిటల్ కు శుక్రవారం సాయంత్రం వచ్చారు. ఈ క్రమంలో భార్యకు ఆపరేషన్ నిమిత్తం ఆస్పత్రిలో అడ్మిట్ చేయించిన సారయ్య, పని నిమిత్తం రోడ్డుపైకి రావడంతో అప్పటికే స్పీడ్ గా వస్తున్న లారీ ఢీ కొట్టి, సారయ్య పైనుండి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో సారయ్య దేహం చెల్లాచెదురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో బోరున విలపించసాగారు. హాస్పిటల్ కు వచ్చిన కొద్ది సేపట్లోనే ఈ విషాదకర సంఘటన చోటు చేసుకోవడం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. పశువుల కాపరిగా పనిచేస్తూ హాస్పటల్ అవసర నిమిత్తం వచ్చిన సారయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సారయ్యను ఢీకొన్న లారీ ఆపకుండా పరారీ కావడంతో, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105